సంపుటము XVI
నెం. 3

30 ఆగస్టు, 1991
శుక్రవారం,
(శక సం. 1913,
భాద్రం - 8).

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు.

## అధికార నివేదిక

## విషయ సూచిక

పేజి నెం.


| | | |
|---|---|---|
| 1. | ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. .. | 321 |
| 2. | స్వల్పవ్యవధి ప్రశ్న – వాగ్రూప సమాధానములు. .. | 353 |
| 3. | నక్షత్రపు గుర్తులేని ప్రశ్నలు – వ్రాతపూర్వక సమాధానములు. .. | 361 |
| 4. | సభా కార్యక్రమము. .. | 375 |
| 5. | రూలు – 304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: | |
| | – సింగరేణి బొగ్గుగనుల కంపెనీలో నిధుల అపహారణ గూర్చి | 387 |


(తరువాయి 3వ కవరులో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రించబడినది.
1991

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## <u>ప్రధానాధికారులు</u>

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | శ్రీ ఏ. ధర్మారావు |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ ఆర్. రాజగోపాలరెడ్డి |
| | : | శ్రీ డి. నరసయ్య |
| | : | శ్రీమతి కె. ప్రతిభా భారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ డి. చినమల్లయ్య |
| కార్యదర్శి | : | శ్రీ ఏ. వి. జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ పి. సత్యనారాయణ శాస్త్రి |
| | : | శ్రీమతి ఎస్. జి. సుమిత్రాబాయి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ ఏ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం. వి. ఎస్. జయలక్ష్మి |
| | : | శ్రీ టి. వి. రామారావు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ కె. శౌరిరెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| | : | శ్రీ ఏ. డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి. శ్రీనివాసులు |
| | : | శ్రీ టి. ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఏ. వెంకటరావు |
| | : | శ్రీ ఎస్. సైలాని |
| | : | శ్రీ వై. వెంకటేశ్వరరావు |
| చీఫ్ రిపోర్టరు | | శ్రీ ఎమ్. హెచ్. కేశవరావు |

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(ఐదవ సమావేశము: తొమ్మిదవ రోజు)

---

శుక్రవారము, 30 ఆగస్టు, 1991

---

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(ఉప సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### ప్రయివేటు పాఠశాలలలో అర్హతలులేని ఉపాధ్యాయులు

81-

*3681-శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్):- సెకండరి విద్యాశాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ప్రయివేటు పాఠశాలలలో అనేకమంది అర్హతలులేని వ్యక్తులను నెలకు మూడు వందల రూపాయల జీతం మీద నియామకం చెయ్యడం, విద్యార్థుల నుండి భారీ మొత్తాలను ఫీజుగా వసూలు చేయడం జరుగుతున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అది అనుమతింప దగినదా;

(ఇ) అర్హతలుగల ఉపాధ్యాయులను నియమించ వలసిందిగా ప్రయివేటు యాజ మాన్యాలను పట్టుబట్టి ఒప్పించడానికై తీసుకొనదలచిన చర్య ఏమి?

ప్రాథమిక, సెకండరి విద్యశాఖల మంత్రి (శ్రీ పి.వి. రంగారావు):-

(అ) గుర్తింపు పొందిన ప్రైవేటు పాఠశాలలు నెలకు రూ. 300/- వేతనంపై అర్హతలేని వ్యక్తులను నియమించి, పెద్ద మొత్తంలో ఫీజు వసూలు చేస్తున్నారనే విషయానికి సంబంధించి శాఖకు ఎట్టి ఫిర్యాదులు అందలేదు.

(ఆ) అది అనుమతించదగినది కాదు.

(ఇ) 20.12.1988 తేది విద్యాశాఖ ఎం.ఎస్.నెం. 524 జి.ఓ.లో జారీ అయిన ప్రస్తుత నియమావళి ప్రకారం గుర్తింపుపొందిన ప్రైవేటు పాఠశాలలలో అర్హతకలిగిన ఉపాధ్యాయులను మాత్రమే నియమించాలి. పై నియమావళిని ఉల్లంఘించినట్లయితే, గుర్తింపు మొదలగువాటిని ఉపసంహరించడానికి చర్య తీసుకోవడం జరుగుతుంది.

---

*An asterisk before the name indicates confirmation by the Member.



J. NO. 180- 1

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నకిరేకల్):— అధ్యక్షా, అనేక ప్రైవేటు పాఠశాలలలో నెలకు 500, 400 రూ.ల చొప్పున వేతనాలు ఇచ్చి అన్‌క్వాలిఫైడ్ టీచర్స్‌ను నియమించడం సాధారణంగా జరుగుతున్నది. అలాంటి పాఠశాలలకు రికగ్నిషన్‌ను ఉపసంహరిస్తామని మీరు చెప్పారు. అసలు మీ అనుమతి లేకుండానే నడుపుతున్న పాఠశాలలు అనేకం ఉన్నాయి, అలాంటి వాటిపై చర్య తీసుకొనే అధికారం ఉందా? మీరు అసలు ఎన్ని పాఠశాలలకు రికగ్నిషన్ ఇచ్చారు. 'అన్‌క్వాలిఫైడ్ టీచర్స్‌ను నియమించిన ఎన్ని పాఠశాలలను మీరు డిరికగ్నైజ్ చేశారు? లేదా ఏమైనా చర్యలు తీసుకొన్నారా? మీరు చర్య తీసుకొన్న పాఠశాలలు ఎన్ని?

శ్రీ పి.వి. రంగారావు:— అధ్యక్షా, ఇలాంటి కంప్లెయింట్స్ ఏమైనా వచ్చాయా అని మేము ప్రతి డి.ఇ.ఓ.ను ఎంక్వయిరి చేశాము. ఒక్క చిత్తూరు డి.ఇ.ఓ. మాత్రం పద్మావతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విషయంలో ఒక కంప్లెయింట్ వచ్చిందని, ఇటీజ్ బీయింగ్ ఎంక్వయిర్డ్ ఇంటు అని తెలియజేశారు తప్ప మిగతా డి.ఇ.ఓ.లు ఎవరి వద్దనుంచి కంప్లెయింట్స్ వచ్చినట్లు మాకు సమాచారం ఇవ్వలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— డి.ఇ.ఓ.లు రిపోర్ట్సు పంపలేదన్న ఒక్క కారణం సరిపోదు. జిల్లాలలో కూడా ఎక్కడపడితే అక్కడ వేలాది సంఖ్యలో ఇలాంటి పాఠశాలలు ఉన్నాయి, కాబట్టి విజిలెన్స్‌వారిని పంపించి విచారించండి.

శ్రీ యం. రఘుమారెడ్డి (నల్గొండ):— అధ్యక్షా, రాష్ట్రంలో ప్రైవేటు స్కూల్స్ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని మంత్రిగారికి తెలుసు. వాటిలో అన్‌క్వాలిఫైడ్ టీచర్స్ ఉన్నారు, జీతం కూడా చాలా తక్కువ. కాబట్టి ఆ స్కూల్స్‌కు క్వాలిఫైడ్ టీచర్స్‌ను పంపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందా? అసలు ఎంతమంది అన్‌క్వాలిఫైడ్ టీచర్స్ పనిచేస్తున్నారు, వారికి ఏ రేటు చొప్పున జీతాలు చెల్లిస్తున్నారు? ప్రతి జిల్లాలోనూ డి.ఇ.ఓ.లు, ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. వారిద్వారా మొత్తం ఎంక్వయిరి చేయించి సమగ్రమైన నివేదికను సభముందు పెడతారా? నివేదికను సభముందు ఎప్పుడు పెడతారు?

శ్రీ పి.వి. రంగారావు:— చర్య తీసుకొనేందుకు ప్రభుత్వ శాఖలలో మంత్రాంగం ఉంది, కాని కంప్లెయింట్ లేకపోతే చర్య తీసుకోలేరు, కాబట్టి గౌరవసభ్యులు మా దృష్టికి తెస్తే చర్య తీసుకొంటాం.

శ్రీ యం. రఘుమారెడ్డి:— మేము మీ దృష్టికి తేవడం కాదు. రాష్ట్రంలో అనేక ప్రైవేటు పాఠశాలలు, కాలేజీలు ఇట్లానే ఉన్నాయని మీకు తెలుసు. అధికారులకు ఈ విషయం తెలుసు, ఎందుకంటే రికగ్నిషన్ ఇచ్చేది వారే, అక్కడ డి.ఇ.ఓ. తదితర అధికారులు వుంటారు. అందువల్ల ఇలాంటివి ఎన్ని ఉన్నాయో విచారించి న్యాయం చేయాలని కోరుతున్నాను. అట్లాకాక ఎవరో కంప్లెయింట్ ఇస్తే విచారణ చేస్తామనడం చూస్తే ప్రభుత్వానికి పట్టినట్లు వుందో పట్టనట్లు ఉందో నాకు అర్థం కావడంలేదు.

శ్రీ పి.వి. రంగారావు:— అధ్యక్షా, మీకు ఒక ఉదాహరణ చెపుతాను, దయచేసి అపార్థం చేసుకోవద్దు. అన్నిచోట్లా పోలీసు స్టేషన్లు ఉన్నాయి, కంప్లెయింట్ లాడ్జి

చెస్తేనే పోలీసులు చర్య తీసుకొంటారు. అందువల్ల నా అభ్యర్థన ఏమిటంటే తక్కువ జీతం చెల్లిస్తున్న ఇనిస్టిట్యూషన్స్ గురించి వారు మా దృష్టికి తేగలిగితే 324 నెంబరు జీ.ఓ. ప్రకారం చర్య తీసుకొనెందుకు ప్రభుత్వానికి అధికారాలు ఉన్నాయి. అందువల్ల కంప్లెయింటు ఇవ్వండి, కంప్లెయింటు లెకుండా మెము ఎంక్వయిరీకి వెళ్ళడం సంబుగా వుండదు.

Sri M. Raghuma Reddy:- Sir, I put the specific question regarding the services of the Teachers.

శ్రీ పి.వి. రంగారావు:- సుమోమోటోగా మెము ఒక స్కూలుకు వెళ్ళామనుకొంటే అక్కడ గత్యంతరంలెని పరిస్థితులలో ఉద్యోగం చెస్తున్న ఉపాధ్యాయునికి నీకు ఎంత జీతం ఇస్తున్నారని ప్రశ్నిస్తే నిజం చెపితే ఉన్న ఉద్యోగం ఎక్కడ పోతుందోనని అంతా బాగానె ఉందని చెపితె మెము చెయగలిగింది ఏమిటి? ప్రభుత్వానికి డిరికగ్నైజ్ చెసే అధికారాలు వున్నాయి, ప్రాసిక్యూట్ చేసె అధికారాలు వున్నాయి. కాని కంప్లెయింట్ లెకుండా ఏమి చెయడానికి వీలుకాదు, ఈ విషయాన్ని గమనించాలని కోరుతున్నాను.

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- ప్రైవెటు పాఠశాలలు రెండు రకాలు, ప్రభుత్వ అనుమతి పొంది గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు అడ్మిట్ అయినవి ఒక రకం, రెండో ~~రకం~~ గ్రాంట్-ఇన్-ఎయిడ్ లెకుండా వట్టి రికగ్నిషన్ మాత్రం పొందినవి. ఈ గ్రాంట్-ఇన్-ఎయిడ్ లెని ప్రైవెటు పాఠశాలలలో అన్-క్వాలిఫైడ్ టీచర్సును నియమించి కావలసినంత డబ్బు గుంజుతున్నారన్నది నగ్నసత్యం. ప్రతి జిల్లాలోనూ, గ్రామాలలో కూడా ఇలాంటి పాఠశాలలు వెలిశాయి. మంత్రిగారు అసలు కంప్లెయింట్స్ రాలెదంటున్నారు. నెనె రెండు, మూడు పాఠశాలలపై కంప్లెయింట్ ఇచ్చాను. రికగ్నిషన్ పొంది గ్రాంట్-ఇన్-ఎయిడ్‌కు అడ్మిట్ కాకుండా వున్న పాఠశాలలు రాష్ట్రంలో ఎన్ని ఉన్నాయి? జీతాల సంగతి అటుంచి వారు అన్‌క్వాలిఫైడ్ టీచర్సును అపాయింట్ చెస్తున్న సంగతి అందరికీ తెలిసిందె.

శ్రీ పి.వి. రంగారావు.- అధ్యక్షా, రాష్ట్రంలో ఎయిడెడ్ ప్రాథమిక పాఠశాలలు 2,024, అన్-ఎయిడెడ్ పాఠశాలలు 1,169 ఉన్నాయి. మొత్తం 3,193 పాఠశాలలు వున్నాయి. ఇక అప్పర్ ప్రైమరీ పాఠశాలలు ఎయిడ్ పొందినవి 466, అన్-ఎయిడెడ్ 636 ఉన్నాయి, మొత్తం 1,102 పాఠశాలలు ఉన్నాయి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి (నర్సాపూర్):- అధ్యక్షా, దీనిని అరికట్టేందుకు ప్రభుత్వం ఆలోచించాలి. జిల్లా స్థాయిలో సెలక్షన్ కమిటి ఉంది. రికగ్నిషన్ పొందిన పాఠశాలల్లో సెలక్షన్ కమిటి ఎంపికచెసిన అభ్యర్థులనె నియమించాలన్న నిబంధనపెడితె దీనిని అరికట్టవచ్చు. కాబట్టి ఈ విషయంలో స్పష్టమైన ఆదెశాలు ఇస్తారా?

శ్రీ పి.వి. రంగారావు - మెనెజిమెంట్ వారితో, అధికారులతో సలహాలు తీసుకుని, 8.40 ప్రతిపక్షాలలో కూడా సలహాలు తీసుకుని చర్యలు తీసుకుంటాము. ఉ

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– కమిటీ ఉన్నదండి....

శ్రీ ఎన్.టి. రామారావు (హిందూపూర్):– ఇదివరకు తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు డిస్ట్రిక్టు సెలెక్షన్ కమిటీస్ ఉన్నాయి. డిస్ట్రిక్టు కలెక్టరు, జిల్లా పరిషత్తు ఛైర్మన్‌గారు, డి.ఇ.ఓ.గారు కలిసి క్వాలిఫైడ్ పర్సన్స్‌ను తీసుకోవడం జరుగుతుంది. ముగ్గురితో కూడిన కమిటీని ప్రతి జిల్లావారిగా వేయడం జరిగింది. అదే విధంగా కాలేజీ కమీషన్ వేశాము. నిష్పక్షపాతంగా అందరికి న్యాయపరమైన ఎన్నిక జరగాలంటే అది బాగుంటుంది. అది మంత్రిగారు, ఎందుకు తీసేశారు? దానివల్ల గొడవలు వచ్చాయి. అసలు ఆ కమిటీని చూడమనండి. ఆయా జిల్లాను చూస్తున్న అధికారిని వేసి వికేంద్రీకరణ చేసి పటిష్టవంతమైన విధానాన్ని అమలు చేయాలిగాని, ఉన్నదాన్ని విధ్వంశం చేయడం ఇది న్యాయం కాదు. ఎందుకు చేయరు? చెస్తారా లేదా? ప్రతి చిన్న విషయంలో హైదరాబాదుకు రావాలంటే, లెజిస్లేటివ్ అసెంబ్లీలో మాట్లాడాలంటే బాగుండదు. ఏ జిల్లాకు ఆ జిల్లాలో కమిటీలు ఉన్నాయి. వాటికి ఎందుకు అధికారాలు ఇవ్వలేదు? ఇదివరకు ఉండే నియమాన్ని ఎందుకు పాటించరని అడుగుతున్నాను.

శ్రీ పి.వి. రంగారావు:– అధ్యక్షా, అవి ప్రైవేట్ స్కూల్స్‌కోసం కాదు. వాటి మేనేజ్ మెంటు ఉంటుంది. అది మీకు తెలియనిది కాదు. గవర్నింగు బాడిలో....

శ్రీ ఎన్.టి. రామారావు:– దాన్ని వర్తింప చేయవచ్చును కదా. భవిష్యత్తులో ఇప్పటికైనా తగిన శిక్షణ పొందిన వారిని సెలెక్షన్ కమిటీ ద్వారా ఎన్నిక చెయాలి. తమరు ఒక నిర్ణయాన్ని తీసుకోండి సరిపోతుంది. ఇప్పటికైనా సరే ఆ నిర్ణయం తిసుకుంటారా? ఇప్పుడు జరుగుతున్న అవకతవక విధానాన్ని గుర్తించండని అంటున్నాను.

శ్రీ పి.వి. రంగారావు:– ప్రతి స్కూలుకు గవర్నింగు బాడి ఉంటుంది. అది మీకు తెలియనిది కాదు. డి.ఇ.ఓ. పర్యవేక్షణలో ఉంటుంది. కాని, ఆ ప్రైవేటు మేనేజ్ మెంట్‌లో ప్రభుత్వం జోక్యం చెసుకోవడానికి ఉందా, లెదా చూడాలి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– మంత్రిగారు అవగాహన చెసుకున్నట్లు లెదు....

శ్రీ పి.వి. రంగారావు:– నాకు అవగాహన ఉందో లెదో.... 20 సంవత్సరాల క్రితం సిండికెట్ మెంబరుగా ఉన్నాను. కనుక అసెంబ్లి కొత్తకాదు. విద్యావ్యవస్థ కొత్త ఏమికాదు అని విఠల్‌రెడ్డిగారికి మనవి చెస్తున్నాను. దయచెసి, నా అభ్యంతరం ఏమిటంటే, యీ రోజు నిజంగా మా దృష్టికి కొన్ని వస్తున్నాయి. కాని, కంప్లయింటు ఇచ్చె పరిస్థితి లెదు. ఎవరికి వారు ఇవ్వకుండా పారిపోతున్నారు. ఈ విద్యావ్యవస్థలో దాదాపు 20 సంవత్స రాలుగా మౌళిక మార్పు చేసె ఆలోచన ఉన్నది. విద్యా విధానంలో గాని, ప్రైవెటు స్కూల్సు ప్రారంభించడంలోగాని, వాటి మెనెజ్‌మెంటు విషయంలోగాని మీ సలహాలు మాకు అవసరం. అనుభవజ్ఞులైన వారి సలహాలు మాకు అవసరం. వీటిని ఎట్లా అపుచేయాలి? విద్యను ఒక సమస్యల పుట్టగా తయారు చెయకుండా ఒక ఉపాధ్యాయుడు సమస్యల సమూహంగా కాకుండా వీటిని ఎలా పరిష్కరించడానికి అవకాశం ఉంటుందో ఒక సురక్షితమైన సమాజాన్ని ఎలా స్థాపించడానికి అవకాశం ఉంటుంది. శాంతియుత సమాజాన్ని విద్యకు

యిచ్చే అవకాశం ఎలా ఉంటుందో ప్రయత్నం చేస్తున్నాము. అందుకు మీ సలహాలు అవసరం ఉన్నది. ఇది ప్రశ్నకు సమాధానం కాకపోయినా మీకు....

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– దయచేసి మీరు గమనించాలని కోరుతున్నాను. ప్రైవేటు స్కూల్సును రికగ్నయిజ్ చేస్తాము కదా? స్కూలు ప్రారంభించినప్పుడు నిబంధనావళిని పెట్టి, సెలెక్టు కమిటీ క్యాండిడేట్సును తీసుకుంటేనే మీకు అనుమతి అని అంటే, సెలెక్షన్ కమిటీ సెలెక్టుచేసిన క్యాండిడేట్సును తీసుకుంటారు. అప్పుడు రు. 300 కాకుండా మొత్తం ఎలవెన్సులు వీరికి కూడా వర్తింపచేస్తారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– అన్–ఎయిడెడ్ రికగ్నయిజ్ స్కూల్సుకు సెలెక్షన్ కమిటీ సెలెక్షన్ చేసే ప్యానల్ ఉందా? రద్దు చేశారా? లేకుంటే ఇంట్రడ్యూస్ చేస్తారా?

శ్రీ పి.వి. రంగారావు:– అన్–ఎయిడెడ్ పాఠశాలలకు రికగ్నిషన్ మాత్రమే మేము ఇచ్చాము. ఒకవేళ అన్–క్వాలిఫైడ్ పర్సన్సు ఉంటే మేము ఏక్షన్ తీసుకోవడానికి పరిమితమైన అధికారాలు ఉన్నాయి. రాజ్యాంగపరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నది. ఇది అంత సులభమైన సమస్య కాదు. చాలా జటిలమైనది.

శ్రీ డి. రాజగోపాల్ (ఆచంట):– ఇప్పటికైనా సరే, జిల్లాలవైజీగా అన్–క్వాలిఫైడ్ టీచర్సు అనేకమంది అనేక పాఠశాలలలో పని చేస్తున్నారు. వారికి సంబంధించి జిల్లాల నుంచి రిపోర్టు తెప్పిస్తారా? ఎన్ని రోజుల్లో తెప్పిస్తారు? రెండవది – మీరు ఇప్పటికి అయినాసరే, యే పాఠశాలలో అయితే అన–క్వాలిఫైడ్ టీచర్సు ఉన్నారో – మౌలిక మార్పు చేస్తామన్నారు – అందుకు ఆల్‌పార్టీ మీటింగులో వేయండి? దాన్ని ఏవిధంగా సరిచేయాలి అనే దానిపై ఆల్‌పార్టీ మీటింగులో లీడర్సు మాట్లాడతారు. దానికి అభ్యంతరం ఏమిటి? ఎప్పుడు వేస్తారు?

శ్రీ పి.వి. రంగారావు:– అర్హతలు సరిగా లేకుండా పనిచేస్తున్న ఉపాధ్యాయుల పాఠశాలలు మీ దృష్టిలో ఉంటే మాకు తెలుపండి...

(ఇంటరప్షన్)

శ్రీ డి. రాజగోపాల్:– మా ఆందోళన ఏమిటంటే, ఇప్పటికి అయినాసరే, మంత్రి వర్యులకు చిత్తశుద్ధి ఉంటే, మీరు ఆర్డర్ వేయండి? ఆ జిల్లా అధికారులకు ఆర్డర్ వేయండి? రిపోర్టు తెప్పించండి? ఆల్ పార్టీ మీటింగు వేయండి అభ్యంతరం ఏమిటి?

శ్రీ పి.వి. రంగారావు:– నేను చెప్పినట్లు వివిధ ప్రైవేట్ పాఠశాలలలో నాన్‌క్వాలిఫైడ్ టీచర్సు ఉన్నారో, ఆ వివరాలు సేకరించి తప్పకుండా అవసరమైతే సభకు సమర్పించ వలసిందిగా మా అధికారులను ఆదేశిస్తాను.

Mr. Deputy Speaker:– Question No. 5064 is postponed at the request of Sri N. Ganapathi Rao, Sri B. Arogyam, Sri V. Jayapal and Sri D. Narasiah.

## పశ్చిమ గోదావరి జిల్లా ఎస్.సి. ఆర్థిక సహకార సంఘంలో దుర్వినియోగం

83–

*5064–సర్వశ్రీ ఎస్. గణపతిరావు (నగరం), బి. ఆరోగ్యం (ఘనాపూర్), వి. జయపాల్ (పర్కాల్), డి. నరసయ్య (అసిఫాబాద్):– సాంఘిక సంక్షేమ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) పశు సంవర్ధక శాఖ అదనపు సంచాలకుడు డా. ఆర్. పాండురంగారావు పశ్చిమ గోదావరి జిల్లా ఎస్.సి. ఆర్థిక సహకార సంఘం కార్యనిర్వాహక సంచాలకుడుగా పనిచేస్తున్నప్పుడు రూ: 25 లక్షల మొత్తాన్ని దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఎ.సి.బి. నిఘా అమలు విభాగాలు ఆ విషయంలో ఏదైనా విచారణ జరిపినవా;

(ఇ) అయినచో, ఆ విషయంలో తీసుకున్న చర్య ఏమి?

సాంఘిక సంక్షేమ శాఖమంత్రి (శ్రీమతి ఎం. లక్ష్మిదేవి):–

(అ) లేదండి.

(ఆ) నిఘాశాఖ, కొబ్బరి మొక్కల కొనుగోలులో జరిగిన అవకతవకలపై విచారణ నిర్వహించింది. సంబంధిత ఉద్యోగులపై క్రమశిక్షణ చర్య ప్రారంభించవలసిందని నిఘాశాఖ డైరెక్టరు జనరలు సిఫారసు చేస్తూ ప్రభుత్వానికి నివేదికను సమర్పించారు. ఇకమీదట సంస్థ కొనుగోలు చేసే కొబ్బరి విత్తనాలకు రేట్లు, ప్రమాణాలను నిర్ణయించడానికి నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయాలని కూడా ఆయన సిఫారసు చేశారు.

(ఇ) ఇదివరలో జిల్లా షెడ్యూలు కులాల సర్వీసు సహకార సంఘం లిమిటెడుకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా ఉన్న డా. ఆర్. పాండురంగారావుతో పాటు ముగ్గురు అధికారులు పై సంఘానికి డిప్యూటేషన మీద ఉన్నారు. వీరందరూ ఆహార, వ్యవసాయ శాఖకు చెందినవారు అవకతవకలలో వీరి ముగ్గురికి ప్రమేయం ఉన్నట్లు నివేదించిన దృష్ట్యా ఆహార, వ్యవసాయ శాఖ వీరిపై రెగ్యులర్ శాఖీయ విచారణకు ఉత్తరువు చేసింది. ప్రభుత్వం ఆ విచారణ నివేదికను జాగ్రత్తగా పరిశీలించింది. పైన పేర్కొన్న విషయంలో ప్రస్తుతం పశుసంవర్ధనశాఖలో అదనపు డైరెక్టరుగా పనిచేస్తున్న డా. ఆర్. పాండురంగారావుకు కార్యవిధానపరమైన పొరపాట్లు చేసినందుకు గాను సంచిత ప్రభావం లేకుండా ఒక వార్షిక గ్రేడు ఇంక్రిమెంటును నిలుపుదల చేస్తూ ప్రభుత్వం ఆదేశించింది.

13.8.1990 తేది సాంఘిక సంక్షేమ (ఎస్.సి.పి.2) శాఖ ఎం.ఎస్.నెం 103 జి.ఓ.లో నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేయడమయింది.

50 శ్రీ వి. జయపాల్:– అధ్యక్షా, పశ్చిమ గోదావరి జిల్లా షెడ్యూలు కులాల ఆర్థిక సహకార సంఘంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుగా పనిచేసిన పాండురంగారావు ఏమైనా అవకతవకలు చేశారా అని అంటే 'లేదు' అన్నారు. విచారణ సంఘం ఎందుకు వేశారో

అర్థం కాలేదు. రిపోర్టు ఎప్పుడు ఇచ్చారు? దీనిలో వాస్తవాలేమిటి? పాండురంగారావు మాత్రమే కాక ఇంకా ఇద్దరు అధికారులున్నారు. వారిపై తీసుకున్న చర్య ఏమిటి? ఒక ఇంక్రిమెంట్ కట్ చేశామన్నారు. వారు చేసిన నేరం యొక్క తీవ్రతను చెప్పాలి. ఎంత మొత్తం దుర్వినియోగం చేశారు?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– విజిలెన్స్ ఆఫీసరుకు ఒక కంప్లయింట్ రావడంతో ఆయన ఏలూరు, దెందులూరు, ఆకివీడు, పాలకొల్లు, భీమవరం ప్రాంతాలలో పర్యటన చేసి, అక్కడ నుంచి కావలసిన సమాచారం తెచ్చారు. ఈ విషయంలో మిస్‌ఎప్రాప్రియేషన్ ఏమీ తేలలేదు. కేవలం రెగ్యులర్ ప్రొసీజరను ఫాలో కాలేదని మిషతో పనిష్‌మెంట్ ఇచ్చారు.

శ్రీ బి. జనార్ధన (పెనుగొండ):– మంత్రిగారు 'ఎ' ప్రశ్నకు సమాధానం లేదు అన్నారు. లేనప్పుడు ఇంక్రిమెంట్ ఎందుకు కట్ చేశారు? రు. 25 లక్షల ఫ్రాడ్ జరిగింది ఎ.సి.బి. ఎంక్వయిరీ వేస్తారా? ఎంక్వయిరీ తరువాత ఇంక్రిమెంట్ కట్ చేశారు. తప్పు చెయ్యకపోతే డిపార్ట్‌మెంటల్ యాక్షన తీసుకోవచ్చు. ఇంక్రిమెంట్ కట్ చెయ్యడమేమిటి? క్లియర్‌గా ఆన్సర్ కావాలి. రు. 25 లక్షలు తిరిగి వారి నుండి కలెక్టు చేస్తారా? మిస్‌యూజ్ చెయ్యకపోతే ఇంక్రిమెంట్ తిరిగి ఇస్తారా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– అధ్యక్షా, ఆన్సర్‌లోనే చెప్పాను. సమాధానంలో 'బి' ప్రశ్నలో ఎందుకు చర్య తీసుకున్నాము అనేది చెప్పాము. నిఘా శాఖ కొబ్బరి మొక్కలు కొనుగోలు విషయంలో విచారణ చేసినట్లు, సంబంధిత ఉద్యోగులపై క్రమశిక్షణా చర్య తీసుకోవాలని నిఘా శాఖ డైరెక్టరు జనరల్ ప్రభుత్వానికి చెప్పారు. రు. 25 లక్షలు సోషల్ వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంట్ ఎస్.సి. ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి సోషల్ ఫారెస్ట్రీ, ట్రీ పట్టా స్కీములకు కేటాయించారు. దీనిలో ప్రొసీజర్ ఫాలో కాలేదని, టెండర్స్ కాల్‌ఫర్ చెయలేదని, దానిపైన ఎంక్వయిరీ జరిగింది. దుర్వినియోగం అయినట్లు తెలలేదు. నిఘా శాఖ ఎంక్వయిరీ చేసింది. ఆ తరువాత అగ్రికల్చర్ శాఖవారు కూడా ఎంక్వయిరీ చేశారు. ఇద్దరు అధికారులు ఇచ్చిన రిపోర్టు ప్రకారం కేవలం ప్రొసీజర్ ఫాలో కాలేదని, టెండర్స్ కాల్‌ఫర్ చేయలేదని తేలింది. ఆ విషయం దృష్టికి వచ్చిన తరువాత ఇంక్రిమెంట్ కట్ చెయ్యడం జరిగింది.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– మంత్రిగారు చాలా విచిత్రమైన సమాధానం చెప్పారు. కేవలం ప్రొసీజర్ ఫాలో కాలేదనే పేరుతో మాత్రమే ఒక ఇంక్రిమెంట్ ఆపా మన్నారు. ఇది యదార్థం కాదు. రు. 25 లక్షలు కొబ్బరి మొక్కలను టెండర్స్ వేసి కొనాలంటే, మొక్క ఒకటి రు. 6 నుంచి రు. 7 వరకూ చేసే దానిని రెండు రెట్లు అదనంగా ఖరీదుచేసి – ఆ విధంగా సుమారు రు. 10 నుంచి రు. 15 లక్షల వరకూ ఫ్రాడ్ చేయడం జరిగింది ఇది రిపోర్టు. పరిశీలించాలి. సమాధాన పత్రంలో 'బి' ప్రశ్నకు సమాధానం చూడండి. చాలా స్పష్టంగా ఉంది. ఈ పాండురంగారావును డైరెక్టరుగా అదనపు ఛార్జి ఇచ్చి నియమించారు. అంటే ఎంత అవినీతికి పాల్పడితే అంత ఉన్నత స్థాయికి పోవడానికి అవకాశం ఇస్తుందా ఈ ప్రభుత్వం? ఆ రిపోర్టును తమ సమక్షంలో ప్రతిపక్షాలకు చూపుతారా? ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉందా అని తమద్వారా అడుగు తున్నాను. ఉన్నత స్థాయిలో ఇలా గందరగోళం జరిగితే, ఈ ప్రభుత్వ విధానంలో ఈ

విధంగా అవినీతికి పాల్పడే అధికారులను సమర్థిస్తే, ఇంక ఏ రకంగా ఉంటుంది? దీనిని ఎ.సి.బి.కి అప్పగించాలి. నిఘా శాఖ రిపోర్టును తమ ముందు ఉంచాలి. ప్రతిపక్షాలకు చూపాలి. మంత్రిగారు ఈ రకమైన సమాధానం చెప్పడం సరికాదు. క్రమశిక్షణా చర్య అంటె ఇంక్రిమెంట్ ఆపడమా? ఇది సరైనది కాదు. ఇంకా అదనపు డైరెక్టరుగా బాధ్యతలు ఇచ్చారు. ఇది సరైనది కాదు.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:— అధ్యక్షా, వారికి తెలుసు. మా ప్రభుత్వం ఎప్పుడూ కూడా చిత్తశుద్ధితో ఉంది. అవినీతి నిర్మూలన చెయ్యడానికి — నేను చెప్పినట్లుగా విజిలెన్స్ ఆఫీసర్ ఎంక్వయిరి చేసిన తరువాత, కేవలం డిసిప్లినరి యాక్షన్ తీసుకోవాలని, కొబ్బరి మొక్కల ప్రమాణాలను నిర్ణయించడానికి నిపుణుల కమిటి వేయాలని, ఫర్దర్‌గా ఇటువంటివి జరగకుండా చేయాలని ఎంక్వయిరీ రిపోర్టులో ఇస్తే, తిరిగి అగ్రికల్చర్ డిపార్టుమెంటుకి పంపగా, డైరెక్టర్, ఎగ్రికల్చర్ ఎంక్వయిరి చేస్తే, అందులో మిస్‌ఎప్రాప్రియేషన్ లేదని, ప్రొసీజర్ ఫాలో కాలేదని, టెండర్స్ కాల్‌ఫర్ చేయలేదని కనుక ఇది కూడా ప్రొసీజరల్ ఇర్రెగ్యులారిటీ అనే ఉద్దేశంతో మా ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించింది. ఇది జరిగింది 1987—88లో కాని మా ప్రభుత్వం వెంటనే చర్య తీసుకుంది. ఇంక్రిమెంట్ కట్ చేసింది.

శ్రీ డి. చినమల్లయ్య (ఇందుర్తి):— గౌరవసభ్యులు చెప్పినట్లు ఆ రిపోర్టును మీ ముందు ఉంచుతారా అంటె సమాధానం లేదు. ఎ.సి.బి.కి ఇస్తారా అంటె చెప్పలేదు. టెండర్స్ కాల్‌ఫర్ చెయ్యకుండా చేశారు. కొబ్బరి మొక్కలు ఏ ధరకు కొన్నారు? ఆనాడు బజారులో ఏ ధర ఉంది? వివరాలు సభలో పెడతారా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:— టెండర్స్ కాల్‌ఫర్ చెయ్యకుండా కేవలం కొటేషన్స్ మాత్రం కాల్‌ఫర్ చేశారు. కలెక్టరు, ఎం.ఆర్.ఓ.లు, ఎం.డి.ఓ.లు, డి.డి.ఓ.లు, ఇంజనీరింగ్ డిపార్టుమెంట్ వారు రెండు, మూడు సార్లు కలెక్టర్ సమక్షంలో కూర్చొని చర్చించి, ఎట్లా చెయాలి, రైతులకు ఎటువంటి చెట్లు ఇవ్వాలి అనే కార్యక్రమాన్ని చర్చించడం జరిగింది.

శ్రీ డి. చినమల్లయ్య:— ఆనాడు కొబ్బరి మొక్కల ధర ఎంత ఉంది? వీరు ఖరీదు చేసింది ఎంతకు అనేది మీరయినా తెలుసుకునే ప్రయత్నం చేస్తారా? రిపోర్టు సభలో ఉంచుతారా? ఎ.సి.బి.కి ఇస్తారా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:— ఇది జరిగింది 1987—88లో. అప్పుడు ఎంక్వయిరి చేసి, రిపోర్టు ఇచ్చారు. నేను వివరాలు చెప్పాను. ఒక్కొక్క మొక్కకు రు. 20 ధర ఉంది. అగ్రికల్చర్ డిపార్టుమెంట్ ద్వారా వేసిన ఎంక్వయిరి ఆఫీసర్ కూడా చాలా గ్రామాలు చూశారు. ఏ గ్రామంలో కూడా ఒక్కొక్క మొక్క ధర రు.14, రు.15 ఉంది. ఒకటిన్నర సంవత్సరం వయసుగల మొక్కలు కావాలని రైతులు అడిగితే, రు.14, రు.15 ఉన్న ధరను దృష్టిలో పెట్టుకొనడం జరిగింది. అంతేకాక అక్కడ నుంచి ట్రాన్స్‌పోర్టు, ప్యాకేజి ధరలను దృష్టిలో పెట్టుకుని, ఈ విధంగా చెయ్యడం జరిగింది. ఇది 1987—88లో జరిగింది. ఎంక్వయిరి ఆఫీసర్ ఎంక్వయిరి చేసి, ప్రొసీజరల్ మెథడ్ ఫాలో కాలేదని, టెండర్స్ కాల్‌ఫర్ చేసి ఉంటె తక్కువ ధరకు మొక్కలు దొరికేవని అన్నారు. రు. 17.96కి

ప్రయివేట్ ఫార్మ్స్ ముందుకు వచ్చాయి. వారిద్వారా కొన్నాము.

శ్రీ డి. చినమల్లయ్య:- సభ ముందు రిపోర్టు పెట్టమనండి ఎ.సి బి.కి ఇస్తా

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- కలెక్టరు రిపోర్టు ఏమిటి? మా ముందు పెట్టా

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:- విజిలెన్సు ఆఫీసర్ ఎంక్వయిరీ రిపోర్టు [illegible] ముఖ్యమంత్రిగారు దీనిప్పైన సస్పెండ్ చెయ్యమన్నారు కాని కలెక్టరు రిపోర్టు వాల బాగా వచ్చింది. అందువలన మళ్ళీ సి.ఎం. చెప్పారు ఇందులో ఏమీ మిస్‌ఎప్రాప్రియేషన్ లేదు. కనుక డిసిప్లినరి యాక్షన్ తీసుకోవాలని ఆదేశించారు. 1987-88లో ఇది జరిగింది. అగ్రికల్చర్ డిపార్టుమెంట్‌కు తిరిగి రిఫర్ చేశాము. ఈ శాఖకు సంబంధించిన [illegible] కనుక వారు కూడా ఎంక్వయిరి చేసిన తరువాత మిసఎప్రాప్రియేషన్ తేలలేదు. టెండర్స్ కాల్‌ఫర్ చెయ్యలేదని, చేసి ఉంటే తక్కువ ధరకు దొరికే అవకాశం ఉందని కనుక ప [illegible] ఫాలో కాలేదని చెప్పి, ఇంత గొప్ప పనిష్‌మెంట్ ఇచ్చాము. ఇది చాలా గొప్ప విషయం

(ఇంటరప్షన్స్)

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- అధ్యక్షా, మంత్రిగారు అసలు విషయం కప్పిపెడుతున్నారు. ఇది నా జిల్లాకు సంబంధించిన విషయం. మేము అప్పుడు శాసన సభ్యులం. దీనిప్పైన చర్చ కూడా జిల్లా ప్రజాపరిషత్ సమావేశాలలో జరిగింది. నాకు గుర్తు నర్సరి నా ఇంటి ప్రక్కనే ఉంది. మొక్క రు. 5 నుంచి రు.30 వరకూ [illegible] వాస్తవమే. రు.14 చొప్పున మొక్కలు కొనుగోలు చేశారని నాకు గుర్తు. [illegible] ఆందోళ కూడా చేశాము. టెండర్స్ ద్వారా కొనుగోలు చెయ్యకుండా, ప్రయివేట న[illegible] నుంచి నెగోషియేషన్స్ మీద తీసుకున్నారు. ఒక సంవత్సరం వయసుగల మొక్కలు కాదు. అగ్రికల్చర్ శాఖలో ఉండి, ఎస్.సి. కార్పొరేషనలో డెప్యుటేషన్ మీద కొనసాగుతున్న వ్యక్తి జాయింట్ డైరెక్టరుగా పని చేశారు. ఆ వ్యక్తే, జిల్లాలో ఎస్.సి. కార్పొరేషనకు [illegible], ఇది జరిగిన సందర్భంగా, కలెక్టరు దర్యాప్తు చేసి, చర్చించి, నివేదిక పంపన [illegible] వాస్తవమా? స్థానికంగా చర్చ జరిగిన మాట వాస్తవమా కాదా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి.- నేను మనవి చేసినది వాస్తవమే అధ్యక్షా క[illegible] రిపోర్టు ఉంది. తమకు సమర్పిస్తున్నాను. గత ప్రభుత్వంలో 1987-88లో జరిగింద[illegible] కూడా మరొకసారి మనవి చేస్తున్నాను. ఆ రిపోర్టు కూడా మీకు ఇస్తాను

శ్రీ డి. చినమల్లయ్య:- అధ్యక్షా, మీ ముందు పెట్టమనండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి (కార్వాన్):- 'కంచే చేను మేసినట్లు'గా ఉం[illegible] ప్రభుత్వంలో సస్పెండ్ అయిన వ్యక్తికి ఈ ప్రభుత్వం ఇంక్రిమెంట్ కట్ చేస్తే ఎట్లా అవినీతిపరులను రక్షించడమా? ఆనాడు చెట్టు రు.4 లేదా రు.5 ఉంటే [illegible] కొన్నారు; అని అంటున్నారు. నాసి రకమైన చెట్టుకొంటే అవి పెరిగే అవకాశం లేదు ఎస్ సి. ఫైనాన్స్ కార్పొరేషన్ బలహీన వర్గాలను ఆదుకోవాలి. అట్లాకాక [illegible]

అన్యాయం జరుగుతోంది. ఎంక్వయిరి వేసి, చర్య తీసుకోవాలంటే, ఆనాడు అధికారంలో గల వ్యక్తులు, ఈరోజు ప్రతిపక్షంలో ఉండి కూడా రక్షించే ప్రయత్నం చేస్తున్నారు. ఆ రిపోర్టును మీ ముందు పెట్టమనండి. ప్రతిపక్షాల వారిని కూడా పిలిచి చూపండి.

10 శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– అధ్యక్షా, ఇంటెలిజెన్స్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్ రెండు సార్లు విచారణ చేసిన తరువాత ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశం మేరకు సస్పెన్షన్ చేయడం జరిగింది. నిజం తెలిసిన తరువాత డిసిప్లినరి యాక్షన్ మాత్రం తీసుకోమని చెప్పడం జరిగింది. తరువాత ఆఫీసర్‌ను పంపించి ఎంక్వయిరి చేశారు. గ్రామ, గ్రామానికి వెళ్ళి ప్లాంటు దేనికి సూటబుల్‌గా వుంటుంది, రేటు ఎంత, ఏమిటని విచారించాలి గదా. దానికి సమయం పడుతుంది. ఆ రిపోర్టు వచ్చిన తరువాత దాని ఆధారంగా పనిష్‌మెంట్ ఇచ్చాము. ఇంక్రిమెంట్ కట్ చేశాము. ఎక్కడయినా ఒక రూపాయి మిస్ ఎప్రొప్రియేషన్ వుంటే చెప్పమనండి.

శ్రీ ఎన్. గణపతిరావు:– ఇది చాలా ముఖ్యమైన విషయం. షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన డబ్బును సోషల్ వెల్ఫేర్ పరిమితితో ఈ ఆర్థిక సంస్థ కార్యక్రమంతో ఏ రకంగా పెద్దలంతా తినివేస్తున్నారనే దానిలో ఇది ఒక భాగం. దీనిని చాలా జాగ్రత్తగా పరిశీలన చేయాలి. మంత్రిగారు ఇచ్చిన సమాధానం ప్రజలకు సంతృప్తిని కలిగించింది. ప్రతిపక్షంలో కూర్చున్న ప్రస్తుత సభా నాయకులు కూడా ఇంతకు ముందు దీనిపైన వివరణ ఇచ్చి ఈ ఆఫీసర్‌ను వెంటనే తొలగించాలని కూడా చెప్పడం జరిగింది. అది అమలు జరపకుండా ఇప్పుడు మరొక జి.ఓ. తీసి ఇంక్రిమెంట్ నిలిపివేయమని చెప్పడం అంటే సోషల్ వెల్ఫేర్‌కు సంబంధించిన డబ్బును ఇంకా తినేయమని అందులో మాకు కూడా భాగం యివ్వమనే సామెతగా వున్నది. అందుచేత ఈ ఆఫీసర్‌ను వెంటనే డిస్‌మిస్ చేయాలి. అప్పటి వరకు ఈ సమస్య పరిష్కారం కాదు. ఈ రకంగా తిన్న వ్యక్తులు చాలామంది వున్నారు. ఇవాళ ఆర్థిక సంస్థలో కోఆపరేటివ్ సంస్థల మేనేజిమెంట్ ఏ రకంగా తింటున్నారనేది చెప్పడానికి చాలా ఉదాహరణలు వున్నాయి. నేను ఒక విషయం మనవిచేస్తాను. నేను కోనసీమ వాడిని. 5 రూపాయల లగాయితు 10 రూపాయల వరకు వున్న కొబ్బరి మొక్కలు రు.20, రు.30లు రేటు వేసి ఆ డబ్బును కాజేసే ఆఫీసరు ఇతను ఒక్కడే కాదు. చాలా మంది వున్నారు. ఈ రకంగా కోఆపరేటివ్ సంస్థ డబ్బును క్రింది నుంచి పైవరకు తింటున్నారు. అందుచేత వారు చాలా జాగ్రత్తగా గమనించాలి. ఇవాళ తూర్పు గోదావరి జిల్లాలో వున్న కోఆపరేటివ్ సంస్థ మేనేజిమెంట్‌కు సంబంధించిన వ్యక్తులు ఎవరూ లేరు. దానిని సంవత్సరం నుంచీ ఎందుకు ఖాళీగా పెట్టారు? ఈ వ్యవస్థకు సంబంధించిన వారు సీనియారిటీ క్రైసెస్ ఉపక్రమిస్తుందనే అభిప్రాయంతో చేశారు. అందుచేత ఇంతకు ముందు ప్రస్తుత ప్రతిపక్షంలో వున్న మాజీ ముఖ్యమంత్రిగారు చేసిన సస్పెన్షన్‌ను డిస్‌మిస్‌గా మార్చాలని కోరుతున్నాను.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– అధ్యక్షా, సి.సి.ఎ. రూల్స్ ప్రకారం ఆయన పైన మిస్ అప్రొప్రియేషన్ లేదు కాబట్టి ఇంక్రిమెంట్ కట్ చేయడం జరిగింది. ఇందులో గణపతిరావు అనుకున్నంత అవినీతి చర్య ఏమీ జరగలేదు. షెడ్యూల్డ్ కులాలకు కేటాయించిన

ప్రైకం అంతా కూడా వారికే అందింది. కాని రేటు రు. 10–00 ల... ఇది ఏ కాలం నాటిదో. రు. 17.96 పైసలుగా నిర్ణయం చేశారు. దాని ప్రకారం డిస్ట్రిబ్యూషన్ కూడా అయింది. 792 కుటుంబాలకు పంచి పెట్టడం జరిగింది.

శ్రీ ఎన్. గణపతిరావు:– ఇది ఈ రకంగా సాగుతూ పోతే న్యాయంగా వుండదు. ఏ రకంగాను దీనిని క్షమించడానికి వీలులేదు. ఒక జి.ఓ. ను ఇష్యూ చేసి సస్పెండ్ చేశామని చెప్పినంత మాత్రాన ప్రజలు వూరుకోరు. ఈ సంస్థ పేరు చెప్పి కోట్లాది రూపాయలు తింటున్నారు. ఇది హరిజనులకు ఉపయోగపడకపోగా తినే ఆఫీసర్లకు మాత్రం ఉపయోగ పడుతున్నది. క్రింది నుంచి పై వరకు వాటాలు వున్నాయనేది నేను రుజువు చేస్తాను. ఇలాంటి పరిస్థితి వున్నది. ఈ కమిటీలు కళ్ళనీరు తుడవడానికే తప్ప మరెందుకు కాదని ఇవాళ పార్లమెంట్‌లో బూటాసింగ్ చెప్పారు. అందుచేత సి.బి.సి.ఐ.డి.తో ఎంక్వయిరీ చేయించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. వెంకట హరరామజోగయ్య (పాలకొల్లు):– అధ్యక్షా, గణపతిరావు చెప్పిన విషయంలో మాత్రం చాలా నిజం వున్నది. ఇది రు. 25 లక్షల విలువ చేసే కొబ్బరి చెట్లుమీద ఆ సంస్థ ఎందుకు ఖర్చు పెట్టింది? నాకు కొబ్బరి తోటలు వున్నాయి. మేము కొబ్బరి చెట్లలో బ్రతికే వాళ్ళము. ఈ రు. 17.50ల ధర ఎన్ని సంవత్సరాల వయస్సు వున్న కొబ్బరి మొక్కలకు నిర్ణయించారు? ఎన్ని సంవత్సరాల వయస్సు వున్న కొబ్బరి మొక్క అయినా సరే ఆ ప్రాంతంలో ఆ రేటు లేదు. మరి టెండర్లు కాల్‌ఫర్ చేయకుండా కేవలం మామూలు కొటేషన్స్ మీద మాత్రమే ఖరీదు చేశాము అనడంలోనే దానియొక్క ఫ్రాడ్ క్లియర్‌గా అగుపడుతున్నది. కొబ్బరి మొక్క 10 రూపాయలకు దొరికే అవకాశం వుంటుంది. అసలు ఖరీదు చేయడంలో కూడా జిల్లా కలెక్టర్‌గారి పాత్ర వున్నదా? ఆ జిల్లా కలెక్టర్ ఎవరు? ఈ స్క్రాప్‌లో వారికి కూడా ఏమయినా సంబంధం వున్నదా? అలాంటి పరిస్థితులలో జిల్లా కలెక్టర్‌గారు సంబంధం లేకుండా 20 లక్షల రూపాయల విలువగల ఆ కొబ్బరి చెట్లను కొన్నారు అంటున్నారు. నిజంగా జిల్లా కలెక్టర్‌గారికి తెలియకుండానే ఇవి కొనడం జరిగిందా? అలాంటప్పుడు ఆ జిల్లా కలెక్టర్‌గారి రిపోర్టును ఆధారంగా చేసుకుని ఏ విధంగా సస్పెన్షన్ చేసిన దానిని మరల రివోక్ చేశారు? ఎస్.సి. కార్పొరేషన్ ఛైర్మన్ కలెక్టర్ కాదా?

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– అధ్యక్షా, కలెక్టరే సొసైటీకి అధ్యక్షులు. కలెక్టర్ 1.8.87లోను 25.8.87లోను ఎం.పి.లు, ఎం.ఆర్.ఓ.లు, ఇంజనీరింగ్ ఆఫీసర్లు, జాయింట్ డైరెక్టర్లు, అగ్రికల్చర్ బి.డి.ఓ.లు, ప్రాజెక్టు ఆఫీసర్లు, ఇ.పి.ఎస్.సి. కార్పొరేషన్ ఇంత మంది ఆఫీసర్లతో 2, 3 సార్లు డిస్కస్ చేసి ఏ విధంగా చేయాలి, ఎలా చేయాలి, ఏవిధంగా ఖర్చు పెట్టాలని, పైసా, పైసా ఇందులో మిస్ అప్రోప్రియేషన్ గాకుండా అందరు సలహాలు ఇవ్వడం జరిగింది. విజిలెన్సు డిపార్ట్‌మెంట్ వారి నుండి వచ్చిన సమాచారం పైన ముఖ్యమంత్రిగారు సస్పెండ్ చేయమన్నారు. కలెక్టర్‌గారు యాక్చువల్ రిపోర్టు పంపించారు. ఇంత చెప్పినా కూడా ఇంకా మీరు అనుమానపడితే ఎలా? అందువలన నేను మనవిచేసేది ఏమిటంటే సస్పెండ్ వాళ్ళు చేస్తే మేము పనిష్‌మెంట్ ఇచ్చాము. ప్రొసీజర్ ఫాలో కాలేదని 25 లక్షల రూపాయలు అన్నది సోషల్ ఫారెస్ట్రీకును, శ్రీ పట్టా స్కీము రెండు కలిసి వున్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– వారు చెప్పిన విషయాలు స్ట్రెయిట్ ఫార్వర్డ్‌గా వున్నాయి. కానీ బోత్ సైడ్స్ అపోజిషన్ మెంబర్స్, రూలింగ్ మెంబర్స్ వారి, వారి అభిప్రాయాలు వ్యక్తం చేశారు. కాబట్టి ఆ ఫైల్.....

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– అందుకే కలెక్టర్ రిపోర్టు సభ ముందు పెడతాము. చూడండి. ఇక ముందు ఏమి చర్య తీసుకోవాలనే విషయం స్టడీ చేయాడానికి ముగ్గురు ఆఫీసర్స్ తోటి ఎక్స్‌పర్ట్ కమిటీ వేసారు. అందువలన రిపోర్టు తమ ముందు పెడతాము.

శ్రీ డి. చినమల్లయ్య:– మొత్తం ఫైల్ సభ ముందు పెట్టమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– గవర్నమెంట్ ఎంక్వయిరీ రిపోర్టుకు అంగీకరించింది.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి.– 1987–88 సంవత్సరంలో జరిగింది. మొత్తం కలెక్టర్ రిపోర్టు తమ సమక్షంలో వుంచుతామని చెప్పాము.

శ్రీ బి. వెంకటేశ్వరరావు.– సభ ముందు పెట్టమని తమరు రూలింగ్ ఇవ్వాలి.

శ్రీ ఎ. జగదీష్ (గుత్తి):– ఇంతకు ముందు సంవత్సరం ఇదే రు. 20లకు కొన్నారు. దాని పైన కూడా యాక్షన్ తీసుకోవాలి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– వాళ్లను కూడా వదిలిపెట్టమని మేము అనలేదు.

శ్రీమతి ఎం. లక్ష్మీదేవి:– రిపోర్టు ఇస్తామని చెప్పాము.

## విద్యుత్ కొరత

84–

*5022–సర్వశ్రీ కె విద్యాధరరావు, ఎం. రఘుమారెడ్డి, ఎన్. చంద్రబాబు నాయుడు (కుప్పం):– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి కొరత 7.8 శాతం వున్న విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ కొరతను అధిగమించడానికై తలపెట్టిన చర్యలెవ్వి?

ముఖ్యమంత్రి తరఫున న్యాయ శాఖామంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి).–

(అ) నవంబరు 1991 నుండి 1992 జూన్ వరకు విద్యుత్ కొరత సగటున 13.75 శాతం ఉన్నట్లు వర్షాకాలం ముందు వేసిన అంచనాలో వెల్లడయింది.

(ఆ) ఈ క్రింది చర్యలను తీసుకోవాలని ఉద్దేశించడమయింది.

(1) వీలైనంత మేరకు విద్యుచ్ఛక్తిని మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సాల నుండి తీసుకోవడం.

(2) భర్తీ కాని లోటును పరిశ్రమలపై తగిన విద్యుత్ కోతను విధించడం ద్వారా ఇతర క్రమబద్ధమైన చర్యలను పెట్టటం మూలంగా పూరించడమవుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- అధ్యక్షా, షార్టేజ్ 7 8 శాతం అనే ఆలోచనతో చెబితే కాదు. 13.75 షార్టేజ్ వుంటుందని అంచనా వేశాము అన్నారు. అయ్యా, శాతం వైడ్ కాదు. ఎన్ని మిలియన్ యూనిట్స్ షార్టేజ్ అవుతుందో దయచేసి చెప్పాలి. రెండవది ఇంటర్ స్టేట్ లైన్ కమిషన్ అయింది కాబట్టి వారు మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ ద్వారా తెచ్చుకోవాలని ఇంటర్ స్టేట్ నుంచి అని, ఒరిస్సా పేరు కూడా చెప్పారు. ఒరిస్సా నుంచి ఎలా ఇస్తామన్నారో నాకు అయితే అర్థం గావడం లేదు. వ్యవసాయ రంగంలోని పంపుసెట్లకు ఎంత పవర్ కట్ ఇప్పటి నుంచి వహిస్తున్నారు? కనీసం 18 గంటలు వ్యవసాయ రంగానికి ఇచ్చినది క్రాప్ అయిపోయే వరకు ఇస్తారా? మూడవది ఎన్.టి.పి.సి. నుంచి కూడా పవర్ జనరేట్ అవుతుంది కాబట్టి ఇది ఫేల్ అవకుండా కంటిన్యుయస్‌గా కోల్ సప్లయ్ వుండే దానికి ప్రభుత్వం ఏమయినా చర్యలు తీసుకొన్నదా?

Sri D.K. Samarasimha Reddy:- Sir, the Hon'ble M given some figures. అధ్యక్షా, క్వశ్చన్‌లో వారు ఇంత పర్సంటేజ్ అని స్పెసిఫిక్‌గా ఉ. అడిగారు. I thought it was my duty to correct it and say that it was not the correct percentage. As a matter of fact, it is more. I gave him the correct picture. If he wants me to give him....

(Interruptions)

If you want me to tell in units I can tell you. From July, 1991 to October 19th the requirement in million units is 8,112. Availability is also 8,112 million units. From November, 1991 to October, 1992 the requirement is 17,259 million units and whereas the availability is only 14,886 million units. The shortfall will be 2,373 million units. That comes to 13.75%. We have taken the total. The total requirement in million units is 25,371 and whereas the availability is 22,998 million units. Thereby, the shortfall comes to 2,373 million units and the percentage comes to 9.3%. So far, I gave him the figure of pre-monsoon as well as the post-monsoon and giving out the totality of the picture I have putforward it before this House. Now, he said about the

adjustments from other States. Sir, we have been making all the efforts to see that టోటల్ మీద తీసుకున్నప్పుడు We minimise the power cut to the maximum extent possible. We definitely minimise it. We have been working out and it varies from month to month and sometimes, there will be sudden break-down even from the Grid also and even that we have been trying to look after. We have been taking all the precautions to see that there shall be minimising of the power supply by way of break-down and supplying to the maximum extent to the agricultural community. It will be the paramount consideration before our Electricity Board. గౌరవసభ్యులతో మనవిచేస్తాను. కోల్‌సప్లై విషయంలో ప్రశ్న వేశారు. అది రైటే. లీన్ పిరియడ్ మరియు ఫ్లష్ పిరియడ్‌లో వున్న థర్మల్ యూనిట్స్‌లో తీసుకోవాలంటే కోల్ సప్లై బాగా ప్రాపర్‌గా ఉన్నప్పుడు థర్మల్ యూనిట్ పవర్ నుండి మనకు ప్రాపర్‌గా పవర్ వస్తుంది అని అందరికి తెలిసినదే. It is right because during the lean period when we have to take power from these thermal units అని గౌరవసభ్యులతో మనవి చేస్తాను. Now, special instructions have been issued to see that this coal supply is properly regulated so that the thermal units' work is not hampered and we have been taking the maximum care in this direction. In the event of any further information the Hon'ble member have and if they have anything they can very well pass it on to me so that all of us together we will see that power supply is regulated properly.

Sri K. Vidyadhara Rao:- Sir, the plant load factor which Andhra Pradesh is always proud of, has considerably fallen last year. Is the Government aware of the plant load factor of both the Kothagudem and Vijayawada Thermal Stations and also of Ramagundam which we are getting from the National Grid?

దీనిని క్రమబద్ధం చేయడానికి మాన్‌సూన్ సీజన్‌లో కోల్‌మిల్స్ ట్రాన్స్‌మిషన్ సప్లైకి కోల్ జనరేటర్... These units have to be serviced and the coal mills, transmission and supply of the coal to the generators have also to be serviced properly and the defects rectified. ఈనాడు కొత్తగూడెంలో కంటిన్యుయస్ బ్రేకడౌన ఉంది. దాని గురించి ఏమి చర్యలు తీసుకుంటున్నారు? Always there is continuous break-down in Kothaguden Thermal Station. ఇంటర్‌స్టేట్‌లో ఎగ్రిమెంట్ తీసుకున్నాము అన్నారు.

Have you signed any agreement with other States? మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒరిస్సా నుండి తీసుకున్నాము అన్నారు ఇది విచిత్రంగా వుంది. I heard of surplus of power in Maharastra and Madhya Pradesh. దయచేసి ఎగ్రిమెంట్ స్కైన్ చేశారా? అంటే అంతా జాగ్రత్త పడ్డామంటున్నారు. Have you signed any agreement on behalf of our State Government with Maharastra? Is there any agreement between Madhya Pradesh and the A.P.S.E.B. and between Orissa and the A.P.S.E.B. and to what extent?

ఆనాడు రోశయ్యగారు 1992 వరకు పవర్ కట్ ఉండదు. ఈ చీకటి రాజ్యం ఉండదు అని ఉపన్యాసం చెప్పారు. వారంత పాండిత్యం నాకు లేదనుకోండి. పోయిన సంవత్సరం పరిస్థితి ఏవిధంగా ఉందండీ, లో వోల్టేజి పవర్ కట్ మీద రైతాంగం ఎంతో యిబ్బంది పడ్డారు. నాకు తెలుసు. ఈనాడు 90-91లో పవర్ కట్ ఎక్కువ జరిగింది. గత ప్రభుత్వంలో చాలా యిబ్బంది అయింది. గత 7 సంవత్సరాల కాలంలో ఎక్కువ జరిగింది అన్నారు. మంత్రిగారి దగ్గర ఆ స్టాటిస్టిక్స్ ఉండవచ్చు. ఊరకే ఉపన్యాసం చెప్పవద్దని కోరుతున్నాను. సమాధానం స్పష్టంగా చెప్పమనండి. రోశయ్యగారి స్టేట్‌మెంట్‌లాగానే సమరసింహారెడ్డిగారు కూడా ప్రక్క ప్రక్కకు ఉన్నారు కాబట్టి ఒకరిగాలి ఒకరికి సోకిందా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవసభ్యులు రాష్ట్రాల విషయంలో ఎగ్రిమెంట్ అయిందా? లేదా, అంతే కాకుండా కొత్తగూడెం యూనిట్ విషయంలో కూడా ప్రశ్నించారు. I take it as a two-fold question. I can assure the Hon'ble Member that there is an agreement with the States which I mentioned before this House. According to that agreement alone, for the year 1985-'86 I will give him the figures also. From Madhya Pradesh we have purchased 139 million units. During 1986-'87 we have purchased from Madhya Pradesh about 199 million units. In 1987-'88 we have purchased 132 million units from Madhya Pradesh and 25 million units from Tamil Nadu. Totally, we have purchased 157 million units. In respect of 1988-'89 we have purchased 491 million units from Madhya Pradesh and 6 million units from Tamil Nadu. During 1989-'90 we have purchased 434 million units from Madhya Pradesh. for 1990-91 గౌరవసభ్యులు మధ్యప్రదేశ్‌తో ఎప్పుడు తీసుకున్నారు అని అడిగారు కాబట్టి వివరాలు యిస్తున్నాను. Though the agreement is there with the three States we got power from Madhya Pradesh to the extent of 68 million units and from Maharastra to the extent of 135 million units. In addition to this, even the amount-wise I have got the figure with me because I anticipated this question from this Hon'ble Member.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అమౌంట్ అడగలేదు. క్వాంటిటీ అడిగారు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- క్వాంటిటీ తమద్వారా మనవిచేశాను.

Sri K. Vidyadhara Rao:- Sir, the inter-State line previously was not direct. Now, we have got direct line from Maharastra. How much you are anticipating? దానిని మీరు ఎంత షార్టేజ్ అన్నారు? That is why, I am stressing this question. Unless and until you give the programme now itself, the farmers cannot plan their crops. పోయినసారి కూడా ఈ విధంగా పవర్ కట్ పెట్టడంవల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోయింది. రోశయ్యగారు పవర్ కట్ ఉండదని స్టేట్‌మెంట్ యిచ్చారు. 13 గంటలు కూడా పవర్ సరిగా యివ్వడంలేదు. లో వోల్టేజ్ వలన బ్రేక్‌డౌన్ వచ్చింది. 2000 మిలియన్ యూనిట్స్ కన్నా తక్కువ అంటున్నారు కాబట్టి What is the extent you are anticipating from this direct line-power from inter-State link - so that atleast you can give the assured 18 hours' power supply to the farmers? I would like the Hon'ble Minister to give a categorical assurance in this regard to this House.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I can give a definite assurance to the Hon'ble Member that according to the terms of the agreement that we have signed with the other Electricity Boards, we will definitely maintain the regulated supply of power as assured to the agricultural community to the minimum of what it has been said at every stage.

(Interruptions)

Now, I am coming to it. అధ్యక్షా, యిప్పుడు 18 గంటలు అగ్రికల్చర్‌కి యివ్వాలనే నిర్ణయానికి ప్రభుత్వం కట్టుబడి వుంటుంది. అదే పద్ధతిలో యివ్వడానికి, అగ్రికల్చర్ సెక్టార్‌కు టాప్ ప్రయారిటీ యిచ్చి, అవసరమయితే ఇండస్ట్రియల్ సెక్టారుకు కట్ చేస్తేనా సరే హై టెన్షన్ ఏదైతే వున్నదో, దాని విషయంలో మాక్సిమమ్ ఇంపోజ్ చేయడానికి, అగ్రికల్చర్‌కు టాప్ ప్రయారిటీ యివ్వడం జరుగుతుంది. 18 గంటలు తప్పకుండా మెయిన్‌టెయిన్ చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. రఘుమారెడ్డి (నల్గొండ):- అధ్యక్షా, 18 గంటలు యిస్తామని చెప్పారు. వర్షాకాలంలో 18 గంటలు యివ్వలేదు. అది మంత్రిగారి దృష్టికి వచ్చిందో రాలేదో నాకు తెలియదు. 13 గంటలు యిస్తున్నారు. 18 గంటలు యిస్తే రైతులంతా వారికి థ్యాంక్స్ చెబుతారు. నా ప్రశ్న ఏమిటంటే, రామగుండం ఎన్.టి.పి.సి. యూనిట్ వుంది. అలాగే మద్రాస్‌లో నైవేలి కల్పకం ఉంది. తమిళనాడులో టోటల్ జనరేషన్

కేవలం 27 పర్సంట్ మాత్రమే యిచ్చింది అప్పుడు ఎక్సెస్ పవర్ వుంది కాబట్టి 27 పర్సంట్ యిచ్చారు. ఇప్పుడు ఉన్న పరిస్థితిలో పవర్ ఛార్జి చాలా ఎక్కువగా వుంది కాబట్టి 50 పర్సంట్ తేవడానికి ఈ ప్రభుత్వం ఏమి ప్రయత్నం చేస్తున్నది? ప్రభుత్వం ఈ విషయంలో అప్రోచ్ అయిందా? దానినుండి వచ్చిన సమాధానం ఏమిటి? ఈ వివరాలు చెప్పాలని కోరుతున్నాను.

రెండవ ప్రశ్న. మనకు గ్యాస్ చాలా వుంది. గ్యాస్ బేస్డ్‌గా ఎంతో చేయవలసి వుంది. 9.30
విజ్జేశ్వరములో ఒకటి చేశాము. ఈ గ్యాస్‌కు ఎంత ఎలొకేషను చేశారు? కాకినాడ దానికి ఉ.
సాంక్షన్ వచ్చింది, మిగతా వాటికి వచ్చిందా? కాకినాడ గ్యాస్ బేస్డ్ విజ్జేశ్వరం 100 అయిపోయింది. మిగతా దానికి సంబంధించి కాకినాడకు వచ్చిందా? వస్తే దాని కెపాసిటీ ఎంత? దానికి బడ్జెటు ఎలొకేషను ఎంత? ఎప్పటిలోగా పూర్తి చేస్తారు? ఆ వివరాలు చెప్పండి.

Sri D.K. Samarasimha Reddy:- This problem is a complex problem as the Hon. Member has put it rightly. యిప్పుడు యితర రాష్ట్రాలతో వున్న ఎడ్జస్ట్‌మెంటుల ద్వారా వారితో వున్న అగ్రిమెంట్స్ ద్వారా ప్రాపర్ సప్లయి తీసుకొని ఎంతవరకు యిస్తారు. 18 గంటలు ఖచ్చితంగా మెంటిన్ చేస్తారా అని ఏదైతే అడిగారో దానికి నేను మొదటే మనవి చేశాను. వీక్ సీజను, లీన సీజన్ అని రెండు వస్తాయి, గౌరవ సభ్యులకు తెలుసు. ఈ 18 గంటల విషయంలో ఏదైతే మనవి చేశానో, it varies sometimes. ఒక్కొక్కసారి లోకల్ బ్రేకడౌన్స వస్తాయి, ఒక్కొక్కసారి ట్రాన్స్‌మిషన్ ప్రాబ్లమ్స వస్తాయి. కాని ఒక విషయం మాత్రము ఫ్రం జనవరి టు మే వరకు ఏదైతే వుంటుందో we will try to maintain 18 hours. But I can assure that at any rate 13 hours will never be reduced. అని కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. We will try to maintain 18 hours as has been assured earlier. కాని జనవరి నుండి మే [illegible] మధ్యన వచ్చే ప్రాబ్లమ్స గౌరవ సభ్యులందరికి తెలుసు ఇప్పుడు [illegible] why this stipulation? అంటే I have to adjust with other things. ఈ రోజు వున్నటువంటి పరిస్థితులలో మొట్టమొదట నేను సమాధానం యిచ్చినట్లుగా there will be some short falls and we have to make some necessary adjustments. [illegible] అడ్జస్ట్‌మెంటుల ద్వారా [illegible] దానిని మినిమైజ్ చేస్తూ ఎడ్జస్ట్‌మెంటు చేస్తామని చెప్పాను, ఇక వారు కాకినాడ దగ్గర వున్న ఎన్.టి.పి.సి. దాని గురించి అడిగారు We have got so many other items for the new schemes proposed. There are Hydro and thermal new schemes. Exact plan allocation details are not here. ఆ బడ్జెటు ఫిగర్సు నా వద్ద లేవు. కాని ఒక విషయం చెప్పగలను థర్మల్ విషయములో, హైడల్ విషయములో న్యూ స్కీమ్సు విషయం గురించి గౌరవ సభ్యులు ప్రశ్న వేశారు. కాబట్టి వారికి చెబుతాను. ముద్దనూరులో, it is already under erection. 9[illegible]-94కు 420 మె.వా. వచ్చే విధంగా ముద్దనూరు దానికి ప్రపోజ్ చేయడం జరిగింది విజయవాడ స్టేజి-2 1994-95కు 210, 1995-96కు 210 వచ్చే పద్ధతిలో [illegible]

ప్రాజెక్ట్ చేయడం జరిగింది విజ్జేశ్వరం గ్యాస్ బేస్డ్ ఏదైతే వుందో దానికి 1991–92లో 33 మె.వా. వచ్చే విధంగా ప్రపోజ్ చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను This is about thermal units. When we come to Hydro Units, పెన్నా అహోబిలం క్రింద 91–92లో 20 మె.వా. వచ్చేవిధంగా ప్రపోజ్ చేయడం జరిగింది. నాగార్జున సాగర్ లెఫ్ట్ కెనాల్ క్రింద 60 మె.వా. వచ్చేవిధంగా ప్రపోజ్ చేయడం జరిగింది. అప్పర్ సీలేరులో 92–93లో 120 మె.వా. వచ్చే విధంగా ప్రపోజ్ చేయడం జరిగింది. శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ క్రింద 95–96లో 110 మె.వా., 96–97లో 330 మె.వా., 97–98కు 550 మె.వా., బలిమెల క్రింద 93–94లో 60 మె.వా. వచ్చే విధంగా These are proposals in the Plan period under allocation. We have a systematic programme. I am sure with the co-operation extended by all of you and as well as the other measures we have taken, the future will not be as gloomy as earlier.

శ్రీ యం. రఘుమారెడ్డి:– ఎన్.టి.పి.సి. కోటా గురించి నేను ఖచ్చితంగా అడిగాను. న్యైవేలి, కల్పాకంలో వారికి 50 పర్సెంటు వుంది, మనకు 27 పర్సెంటు వుంది. దాని వివరాలు ఏమిటి; మన ప్రయత్నం ఏమిటి అని అడుగుతున్నాను.

Sri D.K. Samarasimha Reddy:– Right at this moment, I do not have the particulars. I will send the particulars to the Hon. Member by way of a letter.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:– అధ్యక్షా, మంత్రిగారు, 2393 మిలియన యూనిట్స్ యీ సంవత్సరం షార్టేజ్ అన్నారు. 400 కె.వి. లైను చంద్రాపూర్ నుండి రావడం జరిగింది. అది వచ్చినా కూడ లాస్ట్ యియర్ ఎంత షార్టేజ్ వుంది? లాస్ట్ యియర్ షార్టేజ్ ప్రకారము మీరు ఎంత పవర్ కట్ చేశారు? దాని ప్రకారం ఎంత పవర్ షార్టేజ్ వస్తుందనేది తెలియజేయాలి. రెండవది, యిప్పుడు పర్ఫార్మెన్స్ బాగా వుందని చెబుతున్నారు. మరి 18 గంటలు ఎస్యూరెన్సు ఎందుకు యివ్వలేక పోతున్నారు? అనేది క్లియర్‌గా చెప్పాలి. అంతేగాకుండా, యీ రోజు యిండస్ట్రీస్ మీద కట్ లేదు. వాటి మీద వున్నపవర్ కట్‌ను లిఫ్ట్ చేశారు. వ్యవసాయానికి కూడ 24 గంటలు మీరు ఎందుకు యివ్వలేకపోతున్నారు? మీకు యిచ్చే వుద్దేశము వుందా? మూడవ ప్రశ్న. బడ్జెటులో యీ సంవత్సరము 24 పర్సెంట్ పెట్టారు. పోయిన సంవత్సరము 28 పర్సెంటు పెట్టారు. 4 పర్సెంటు మీరు ఇప్పుడు పెట్టిన బడ్జెటులోనే తగ్గిపోతే మరి పవర్ కంజప్షన్ ప్రతి సంవత్సరము 12 పర్సెంటు పెరుగుతున్నది. అట్లా అది 12 పర్సెంటు పెరుగుతూ వుంటే మరి బడ్జెటు ఎలొకేషన్సులో 4 పర్సెంటు తక్కువ పెడితే ఏ విధంగా మ్యాచ్ చేయబోతున్నారు – దానికి ఏమైనా ప్లాన్స్ వుందా? అదే విధంగా కోల్ సప్లయి విషయం. సింగరేణి కాలరీస్‌లో కోల్ సప్లయి కన్సిడరబుల్‌గా పడిపోయింది. లాస్ట్ యియర్ థర్మల్ యూనిట్ విజయవాడలో ఒక సంవత్సరం పని చేయలేదు. It is because of shortage of coal. అది వాస్తవమా? దాన్ని గురించి ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు మెన్షన్ చేసిన సప్లిమెంటరీలో మూడు అంశాలు కన్పిస్తున్నవి. ప్రెజంట్ సప్లయి విషయం - 18 గంటల ప్రోగ్రామ్ విషయములో ఎంతవరకు మేంటేన్ అవుతున్నదనేది. యాక్చువల్‌గా ప్రెజంట్ సప్లయి 19 గంటలు యివ్వడం జరుగుతున్నది; అగ్రికల్చరిస్టులకు - That is the record I have. Minimum is 18 hours. 19 గంటలు యివ్వడం జరుగుతున్నది. అందుకే మనవి చేశాను - మినిమం 18 గంటలు అన్నాను. It cannot be anything above. జనవరి టు మే పెద్దగా చెప్పాను ఆ పిరియడ్‌లో. I have already told that we will try to maintain 18 hours and we will definitely give 13 hours.

Sri K. Vidyadhara Rao:- Let him not articulate. Through the Press, the whole of State of Andhra Pradesh is watching. We have very specifically asked. There is power shortage anticipated in 2300 million units. There is additional line and direct line from Maharashtra. How much additional power you are anticipating? We have given 18 hours i.e. when the T.D.P. Government was there. You have stopped it totally. There was an assurance from the Chief Minister that within 2 months every thing will be set right. They were not given. This year you are not assuring and still you say only 13 hours. This is not the way to give a categorical assurance. You give a categorical assurance so that the farmers can plan up their programmes. దయచేసి మీ తెలివితేటల వల్ల మీ ధ్వంద్వ అర్థం వల్ల రైతులను నాశనం చేయకండి. ఇది రాజకీయం కాదు. కేటగారికల్‌గా స్టేట్‌మెంట్ యివ్వండి

Sri D.K. Samarasimha Reddy:- Sir, is there any ambiguity in my answer? I have categorically stated that we will definitely give 18 hours. As a matter of fact we have given 19 hours. What we are giving in between the months of January and May, what we say is that we will try to give 18 hours but I can assure that 13 hours..... అని చెప్పాను.

Sri K. Vidyadhara Rao:- Sir, you have to come to our rescue. You know very well what the Minister is saying.

Sri D.K. Samarasimha Reddy:- sir, they wanted an assurance అంటే I gave an assurance to give 13 hours during that period. And we will try to give 18 hours during that 9 40 ~~period~~. That is also there. Sir, they wanted an assurance ఈ from me...... I have given.

(Interruptions)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, 18 గంటలు ఇవ్వడం లేదు.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I have already answered the question. Mr. Chandrababu Naidu asked about N.T.P.C. share. ఎన్.టి.పి.సి. కాకినాడ ప్లాంటు నుంచి మన షేరు ఎంత అని అడిగారు.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, మంత్రిగారు నా ప్రశ్న ఫాలో కాలేదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- వారు అడిగారని చెబుతున్నాను. అది 27.4 పర్సంటు రామగుండం ఫిగర్ నా దగ్గర లేదు. I will find out and inform him the figure.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- అధ్యక్షా, నేను అడిగింది వారు చెప్పలేదు. నేను 3 క్వశ్చన్స్ అడిగాను. 1. లాస్ట్ ఇయర్ ఈ టైములో ఎంత పవర్ సప్లయి ఉంది, ఇప్పుడు ఎంత సప్లయి ఉంది? లాస్ట్ యియర్ ఎంత పవర్ కట్ ఉంది, ఇప్పుడు ఎంత పవర్ కట్ ఉంది అని అడుగుతున్నాను. ఆయన 18 అవర్స్ అంటున్నారు. ఇక్కడ చాలా మంది శాసనసభ్యులం ఉన్నాము. ఏ నియోజక వర్గంలో ఆ విధంగా ఇస్తున్నారో చెప్పండి. మా నియోజక వర్గంలో ఎక్కడా లేదు. 2. సింగరేణి కాలరీస్‌లో స్ట్రయికు వల్ల కాని ఇనెఫిషియన్సీ వల్ల కాని కోల్ రావడం లేదు. దానివల్ల విజయవాడ థర్మల్ స్టేషనులో ప్రొడక్షను పడిపోయిన మాట వాస్తవమేనా? 3. వీళ్ళు లాస్ట్ ఇయర్ బడ్జెట్‌లో 28 శాతం పెడితే, ఇప్పుడు 24 శాతం పెట్టారు. అదేవిధంగా డిమాండు 12 శాతం పెరుగుతున్నది. మీరు దానిని ఏవిధంగా మ్యాచ్ చేయబోతారు?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఇప్పుడు 18 అవర్స్ విషయం గురించి చెప్పారు. They are harping on that. I will give year-wise figures for their perusal. 1988-89 నుంచి ఫిగర్స్ ఇస్తాను. 1988-89 నవంబరు మాసంలో 14 అవర్స్ పవర్ సప్లయి ఉంది. 1988-89లో 20 అవర్స్ పవర్ సప్లయి చేశాము 1990-91లో 19 అవర్స్ పవర్ సప్లయి జరిగింది. 1988-89 డిశంబరులో 16 అవర్స్ నుంచి 18 అవర్స్ పవర్ సప్లయి ఇచ్చారు. 1989-90లో 20 అవర్స్ ఇచ్చాము. 1990-91కి వచ్చేప్పటికి some problems, local problems have come and it came to 13 hours. 13 అవర్స్ అని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. I am giving further figures, Sir. 1988-89 జనవరిలో 17 గంటలు పవర్ సప్లయి ఉండేది. 1989-90లో 20 అవర్స్ సప్లయి ఉందని మనవి చేస్తున్నాను. 1990-91కి వచ్చేప్పటికి 13 అవర్సుకు తగ్గిందని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. జనవరి నుంచి నేను చెప్పిన పిరియడులో ఫిబ్రవరిలో 14 అవర్స్ ఇచ్చారు. 1989-90లో 13 అవర్స్ maintain చేయబడింది. I am not hiding anything మార్చిలో అది 14 అవర్సుకు వచ్చింది. మరల 1988-89, 1989-90, 1990-91లలో 13 అవర్స్ మెయిన్‌టెయిన్ అయిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. అదే సంవత్సరంలో ఏప్రిల్ 1988-89లో 13 అవర్స్, 1989-90లో 15 అవర్స్, 1990-91లో

13 అవర్సు పవర్ సప్లయి ఉంది. జూన్‌కు వచ్చేప్పటికి 1988-89లో 10 గంటలు మాత్రమే ఉంది. 1989-90లో 13 గంటలు, 1990-91లో 13 అవర్సు అని కూడా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. I am giving the computor figures.

(ఇంటరప్షన్సు)

శ్రీ ఎమ్.బి. చౌహాన్ (దేవరకొండ):- అధ్యక్షా, మంత్రిగారి వాక్చాతుర్యంతో ధారాళంగా బ్రహ్మాండమైన స్పీచ్ ఇచ్చివేసారు. మంత్రిగారు అనేకమైన స్పీచ్‌లు ఇచ్చారు, అవి నేను అడగను. నా నియోజక వర్గంలో 5 సబ్‌స్టేషన్సు ఉన్నాయి. మంత్రిగారు 18 గంటలు కాదు 19 గంటలు అని అన్నారు. నేను ఒకటి అడుగుతున్నాను. వారు 18 గంటలు కాదు కదా, 19 గంటలు కాదు కదా, కనీసం 9 గంటలు ఇచ్చినా నేను అడిగే వాడిని కాను. ఈనాడు రైతులందరు వరినాట్లు వేసుకునే రోజులలో 2, 3 గంటలు మాత్రమే వస్తున్నది రోజుకు పవర్ కట్ 19, 20 గంటలు అయింది. వారి మాటలలో కొత లేదు కాని అక్కడ నా నియోజక వర్గంలో రైతాంగం అంతా పవర్ కట్‌కు గురిఅయి వరినాట్లు వేసుకోలేకుండా అఘోరిస్తున్నారు. మంత్రిగారు 18 గంటలు అంటున్నారు. ఇది ఎందుకు జరిగింది? వాస్తవాలను ఇట్లాగ కప్పిపుచ్చి చెప్పడం మంచిది కాదు. మంత్రిగారి వాక్చాతుర్యానికి మేము తట్టుకోలేము కాని మీరు 18 గంటలు కాదు కదా, 13 గంటలు ఇప్పించండి చాలు

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- శ్రీ చౌహాన్‌గారు ఎంత ఆవేదన ఉందో చెప్పారు. వారి ఆవేదనతో నేను కూడా పాలు పంచుకొంటున్నాను నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తినే. అక్కడ ఆయనకు పర్టిక్యులర్‌గా ఉన్నటువంటి సబ్‌స్టేషన్సులో పవర్ రావడం లేదంటే అక్కడ ప్రాబ్లం ఏమైనా ఎరైజ్ అయిందేమో నాకు తెలియదు. I will try to find out and I will give instructions and see that the problems are solved there.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు (మెట్‌పల్లి):- అధ్యక్షా, శ్రీ డి కె సమరసింహారెడ్డిగారు మంచి లాయరు. వీరు చేసినటువంటి ఆర్గ్యుమెంట్సు అన్నీ చాలా బ్రహ్మాండంగా రేపు పేపర్లలో వస్తాయి. He is arguing the case of the Board and he is arguing the case just like in the Court. ఏగీ తప్పిపోకుండా అన్నీ చెప్పారు. ఇప్పుడు రైతులు ఇంకా మోసపోతారు. 13.75 షార్టేజీ అని అన్నారు. ఇటువంటి షార్టేజెస్ గత 7 సంవత్సరాల నుంచి చూస్తున్నాం. ఎలక్ట్రిసిటీ బోర్డువారు చాకచక్యంగా మంత్రిగారితో రిపోర్టు చెప్పించడం జరిగింది ఇది తెల్లవారితో రైతాంగం పేపర్లలో చూసి చాలా సంతోషిస్తారు. ఇప్పుడు ట్రాన్స్‌మిషన్ లైన్స్ ఏవైతే ఉన్నాయో - మధ్యప్రదేశ్‌నుంచి మిగిలిన ప్రాంతాలనుంచి ట్రాన్స్‌మిషన్ లైన్సులేవు. మధ్యప్రదేస్‌నుంచి వచ్చేటటువంటి ఎలక్ట్రిసిటీ కేవలం సాయంకాలం, రాత్రి ఆ పీక్ అవర్స్‌లో ఒక గంట మాత్రమే వస్తుంది అసలు అది తీసుకోవడమే దుర్భలం అవుతుంది. అసలు ఈ విద్యుచ్ఛక్తి కోతను అధిగమించడానికి మీరు తీసుకున్న చర్యలేమిటి? ఆ కాలంలో శ్రీ రోశయ్యగారు అన్నారు ఇప్పుడు అమావాస్య చీకటి ఉంది దీనిని పూర్ణిమ వెన్నెల చేసామని అన్నారు నాను ఇప్పుడు ఈ పోరు ఫోలియో నుంచి వెరమన్కు ...యారు

అప్పుడు రేషియో, "the ratio between the Thermal and Hydro was not maintained" అని అన్నారు. Still, that is not being maintained. ఏద్వైతే మీరు 13·75 అని అన్నారో అది హైదరాబాదులోని విద్యుత్‌సౌధలో ఎయిర్ కండిషన్డు గదిలో కూర్చున్న అధికారులు చెప్పిన రిపోర్టు. హైదరాబాద్‌లో 24 గంటలు ఉన్నా అది జిల్లాలవారీ పోతే 12 గంటలు కట్ అవుతుంది. మండలాలకు పోతే 6 గంటలు అవుతుంది, గ్రామాలకు పోతే జీరో అవుతుంది. ఈనాడు గ్రామాలలో షార్టేజి ఉంది. ఇదే ప్రశ్న శ్రీ చౌహాన్‌గారు అడిగారు. అడిగితే అక్కడ ఏమైనా తప్పు ఉందేమోనని అన్నారు. తప్పు కాదు. ఇది రాష్ట్ర వ్యాపితంగా రైతులకు చేరేసరికి కరంటు పోతుంది. ప్రతి నియోజక వర్గంలో అది జరుగుతున్నది. ఎందుకంటే కంజంప్షన్ ఆఫ్ మోర్ వోల్టేజి ఉంది. విద్యుత్ సౌధలోని ఫిగర్సుకు, యాక్చువల్ ఫిగర్సుకు తారతమ్యం చాలా ఉంది. దానికి అంతూపొంతూ లేదు. ఇవన్నీ సమన్వయం చేయడానికి మీరు ఏమైనా ఒక మీటింగు వెంటనే పెట్టండి: మీరు ఇచ్చే ఫిగర్సు ప్రకారం రైతులకు కరంటు పోదు. నా జిల్లాకు పోతే రైతులు స్పష్టంగా అడుగుతున్నారు. ఒకేసారి ఎడిషనల్ కంజంప్షను ఇచ్చివేసారు, కనెక్షన్సు ఇచ్చివేసారు, మోటరు కనెక్షన్సు ఇచ్చివేసారు. చెన్నారెడ్డిగారు ఉన్నప్పుడు స్పష్టంగా చెప్పారు. లేగల్నైజు ఏవిధంగా చేద్దామని. అవన్నీ వారు కౌంటు చేయడం లేదు. కౌంటు చేయకుండా కేవలం షార్టేజి అని అంటున్నారు. కరంటు మోటర్లకు ఎప్పుడు కరంటు వస్తుందోనని రైతులందరు, యువకులందరు పంట పొలాల దగ్గర పడు కొంటున్నారు. రాత్రి కరంటు వస్తే అందరు ఒకేసారి కరంటు ఆన్‌చేయడం వల్ల మోటర్లు
50 ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. వారు శాసనసభ్యులను ప్రశ్నిస్తున్నారు. సమరసింహా రెడ్డిగారినే చెప్పమనండి. గ్రామాలలో రైతులంతా కరెంటు గురించి పొలాలలో మోటర్ల దగ్గరనే ఉంటున్నారు. వారు అడుగుతున్నారు – మమ్మల్ని యింటిలో మా పెళ్లాలతో కాపురం చేయమంటారా? లేక మోటర్ల దగ్గరనే కాపురం చేయమంటారా? అని ప్రశ్నిస్తున్నారు. మంత్రిగారు యిక్కడ యిచ్చిన ఫిగర్సు విద్యుత్‌సౌధలో కూర్చుని అధికారులు యిచ్చిన ఫిగర్సునే చెబుతున్నారు. దీనిమీద వెంటనే ప్రతిపక్ష నాయకులతో మీటింగు ఏర్పాటు చేయండి. అక్కడ అన్ని విషయాలు చర్చించుకోవడానికి వీలు ఉంటుంది. కాబట్టి వెంటనే ఆల్ పార్టీస్‌తో ఒక సమావేశాన్ని మంత్రిగారు ఏర్పాటు చేస్తారా?

శ్రీ డి·కె సమరసింహారెడ్డి:– విద్యాసాగరరావుగారు మాట్లాడేటప్పుడు కంక్లూజన్ చాలా చక్కగా చేస్తారు. అపోజిషను నాయకులతో సమావేశము ఏర్పాటు చేయమని వారు చక్కని సూచన చేశారు. ఒక మీటింగు కన్వీన్ చేయడానికి ఎటువంటి యిబ్బంది లేదు. All of us are definitely interested in proper regulation of power supply to the agricultural community. There is no dispute about it. We need not trouble ourselves over that issue. అందులో ఎట్లాంటి యిబ్బంది లేదు. నేను చెప్పినటువంటి ఫిగర్సు ఏక్యువల్‌గా రికార్డ్సు ప్రకారం చెప్పడం జరిగింది. యింకా కావాలంటే రిల్లైబుల్‌గా – ప్రిస్సైజుగా కావాలంటే – It willbe only available after monsoon ends in the month of November. యింకా ప్రిస్సైజుగా కావాలంటే – థర్మల్, హైడల్‌కు ఉన్న వ్యత్యాసాన్ని రెగ్యులేట్ చేయడానికి సంబంధించిన విషయం కూడా మనవి చేసాను····

It requires regulatory methods. The assurance that I gave is about 13 hours and 18 hours still holds good and it will be maintained. మధ్యప్రదేశ్ కరెంటు ఇష్యూ గురించి - హెచ్.బి.టి సిస్టము గురించి It is commissioned between Madhya Pradesh and Andhra Pradesh and we expect continuous power supply of one million units per day subject to availability of surplus in Madhya Pradesh. కోల్ సప్లయి గురించి అడిగారు. ఆల్ రెడి రైల్వేస్ ద్వారా జరుగుతున్నది, రోడ్డు ద్వారా కూడా ట్రాన్సుపోర్టు జరగాలని ఉత్తర్వులు యివ్వడం జరిగింది. We hope that it will be regulated and thermal units will function properly and power supply will ease.

శ్రీ కె. విద్యాధరరావు:- ప్రతిపక్ష నాయకులతో సమావేశము ఏర్పాటు చేస్తామని మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషము, ధన్యవాదాలు. అక్కడ సమావేశము అయిన తరువాత దీని మీద యిక్కడ అర్ధ గంట చర్చకు ఎలౌ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - ఘరోగా డిస్కస్ చేయవచ్చు. డిమాండ్సు మీద మాట్లాడ వచ్చు. ఏ కారణముచేతనైనా సమాచారం రాకపోతే చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు:- అక్కడ మీటింగు ఏదైతే జరిగిందో They will be bound by it. Farmers will have some assurance.

Mr. Deputy Speaker:- commitment to the House will be a commitment to the people of Andhra Pradesh. He will announce the commitment.

Sri D.K. Samarasimha Reddy:- Already we discussed in this House. Again I said I will hold a meeting with all of you. దీనికి సంబంధించి నోట్సు ఒక రోజు ముందుగా అక్కడ సమావేశానికి ముందుగా సప్లయి చేయిస్తాను. అన్ని డిస్కస్ చేయవచ్చు పవరు డిమాండులో అన్ని విషయాలు కూలం కషంగా చర్చించవచ్చును.

Sri K. Vidyadhara Rao:- After giving a categorial assurance to the House....

Sri D.K. Samarasimha Reddy:- If it warrants I will make a statement before the House.

Mr. Deputy Speaker:- The question 85 (*3170-I) is postponed at the request of the Member.

## యాదగిరిగుట్ట దేవాలయంలో నిధుల దుర్వినియోగం

86-

*4704-సర్వశ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం), జి. యాదగిరిరెడ్డి (రామన్నపేట), ఎం.బి. చౌహాన్, వి. నారాయణరావు(మునుగోడు), డి. చినమల్లయ్య, సి. నర్సిరెడ్డి:- దేవాదాయ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం అధికారులు 3 కోట్ల రూపాయలను దుర్వినియోగం చేసిన విషయం వాస్తవమేనా;

(ఆ) ఈ విషయంపై ప్రభుత్వం విచారణకు ఆదేశించిందా;

(ఇ) శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ఉద్యోగుల నుండి 19.3.1991న దీనిని గూర్చి ప్రభుత్వానికి విజ్ఞప్తి ఏదైనా అందినదా?

(ఈ) అయినచో, అందుపై తీసికొన్న చర్య ఏమి?

Excise Minister, on behalf of the Minister for Endowments (Sri K. Bapi Raju):-

(a) No Sir. But Government have received a representation from Yadagiri Lakshmi Narasimha Swamy Devasthanam Employees Union levelling certain allegations against some of the officials of Devasthanam.

(b) Yes Sir.

(c) Yes Sir.

(d) The matter was referred to Director General, Vigilance & Enforcement for conducting an enquiry into the allegations levelled in the representation referred to above. In the enquiry conducted by the District Vigilance Officer certain irregularities have been noticed in execution of civil works as well as purchase of provisions and the articles required for Devasthanam without observing laid-down procedure. The report of the Vigilance Officer is under consideration of the Government.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఇది అవినీతికి సంబంధించినది. దేవుని పేరుతో సొమ్ము కాజేస్తున్నారు. ఎన్‌ఫోర్సుమెంటు అధికారులు విచారణ చేసినట్లుగా మంత్రిగారు చెప్పారు.

వారు విచారణ ఎప్పుడు చేపట్టారు? విచారణ రిపోర్టు ఎప్పుడు వచ్చింది? ఆ విచారణ రిపోర్టు సభ ముందు పెడతారా? దీనిపై పరిశీలన చేయవలసిన అవసరం లేదా? యిది దేవుని సొమ్ము. ఈ రిపోర్టు సభ ముందు పెట్టించండి. ఆ రిపోర్టు మీద ప్రభుత్వము ఏమి చర్యలు తీసుకుంటున్నది?

శ్రీ కె. బాపిరాజు:– విచిత్రము ఏమిటంటే దేవాదాయ శాఖ పోర్టుఫోలియో కాక పోయినా విఠల్‌రెడ్డిగారు దేవునియందు నమ్మకము లేకపోయినా – వారు అడుగుతున్నారు – నేను సమాధానం చెప్పవలసి వస్తుంది. వారు రిపోర్టు యివ్వడం జరిగింది. వారు చక్కటి రిపోర్టు యిచ్చారు. అందుకు వారు అభినందనీయులు. డిపార్టుమెంటు ఎంతో శ్రమ పడినారు. 315 పేజీలు డిటెయిల్డ్ రిపోర్టు యిచ్చినారు. ఎంతో జాగ్రత్తగా. రిపోర్టు తయారు చేసినారు. అందుకు వారిని గౌరవించదలచిన పరిస్థితి ఉంది. సభ్యులు సభ ముందు పెట్టాలని అడుగుతున్నారు. వారు, నేను 14 సంవత్సరాల నుంచి కలిసి ఉన్నాము. ఆయన మధ్యలో ఒకసారి లేరు. వారు చాలా చక్కటి రిపోర్టు యిచ్చారు. వారు చాలా అభినందనీయులు. ప్రోపరు యాక్షను తీసుకుంటాము. స్పెసిఫిక్‌గా ఎడ్మినిస్ట్రేటివ్ లోపాలు చెబుతూ కొంతమందిని ఎ.సి.బి.కి రిపరు చేయమని సజెషను యిచ్చారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయి. గవర్నమెంటు కన్సిడరు చేస్తుంది! యాక్షను తీసుకుంటారు. గవర్నమెంటుకు ఆపర్చ్యునిటీ యివ్వండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– డైరెక్టరు జనరలు, ఎన్‌ఫోర్సుమెంటు నుంచి ఎప్పుడు రిపోర్టు వచ్చింది? ఎప్పుడు కన్సిడరు చేస్తున్నారు. అవినీతికి సంబంధించిన విషయాల మీద వెంటనే చర్యలు తీసుకోవలసి ఉంటుంది. పరిశీలన చేసి ఎప్పటిలోగా చర్యలు తీసుకుంటారో మంత్రిగారు డేట్ చెబితే బాగుంటుంది.

(చాలా మంది ప్రతిపక్ష సభ్యులు ఉపప్రశ్నలు వేయడానికి లేచారు)

శ్రీ కె బాపిరాజు:– అధ్యక్షా, వారు అందరూ ఎంతో శ్రద్ధతో అడగాలను కుంటున్నారు. అడగనివ్వండి. మీరు పర్మిట్ చేస్తే సమాధానం చెప్పడానికి నాకేమీ అభ్యంతరం లేదు.

Mr. Deputy Speaker:- The matter is referred to the Vigilance Department. They made a thorough enquiry and gave a detailed report.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:– అవినీతికి సంబంధించినటువంటిది. సొమ్ము కాజేశారు అధికారులు. కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– ఎందుకంత ఆవేదన పడతారు. ఎందుకంత టెన్షను పెంచు కుంటారు......

శ్రీ జి. యాదగిరిరెడ్డి:- యాదగిరి గుట్ట దేవస్థానం అధికారుల నుంచి ఎండో మెంట్సు కమీషనరు దాకా - కుంభకోణం జరిగింది. కొన్ని కోట్ల రూపాయల వ్యవహారం......

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ రోజు నాన్-అఫీషియల్ డే. మెంబర్సు బిజినెస్ డే. ఈ విధముగా ప్రశ్నలతోనే సరిపెట్టుకుంటే మీకు సమయం తగ్గుతుంది. కాబట్టి మీరు ఆలోచించుకోండి. పర్మిషను యివ్వమంటే యిస్తాను.

శ్రీ కె. బాపిరాజు:- యాదగిరి రెడ్డిగారికి టెన్షను ఎక్కువ అయినది. Don't worry.

(Interruptions)

Mr. Deputy Speaker:- (Looking at Sri Yadagiri Reddy) You are a senior Member. Why do you disturb the House unnecessarily.

శ్రీ కె. బాపిరాజు:- మినిష్టరుగారి దృష్టికి కొంతమంది ఎంప్లాయీస్ తీసుకుని వచ్చారు 19.3.91వ తేదీన వారు మంత్రిగారి దృష్టికి తీసుకుని రావడం జరిగింది. మినిష్టరుగారు వెంటనే 20.3.91వ తేదీన ఇమిడియేట్‌గా డైరక్టరు జనరలు, ఎన్‌ఫోర్సు-మెంట్‌కు రిఫరు చేయడం జరిగింది. తరువాత 15.7.91వ తేదీన వారు జి.ఏ.డి. రిపోర్టు యివ్వడం జరిగింది. జి.ఎ.డి. వారు పరిశీలన చేసిన తరువాత 31.7.1991వ తేదీన ఎండోమెంట్సు డిపార్టుమెంటుకు అందచేయడం జరిగింది. ఎండోమెంట్స్ డిపార్టు మెంటు కమీషనరును ఆడిట్ రిపోర్టు సేకరించమని అడగడం జరిగింది. వారు 17.9.91వ తేదీన రిపోర్టు యివ్వడం జరిగింది. 1973 సంవత్సరము నుంచి ఆడిట్ రిపోర్టు నిర్వహించవలసి వచ్చింది. అక్కడ ఆయన జె.ఇ. నుంచి ఇ.ఇ. వరకు అక్కడనే ఉంటున్నారు. Now he is under transfer. బదిలీ చేశాము అయినా ఆయన ఆ దేవస్థానం వదలలేదట. అక్కడ నుండి వెంటనే వేములవాడకు వేసిన దానికి - We will see that orders are implemented. తప్పనిసరిగా అక్కడనుండి అతన్ని బదిలీచేస్తాము. అధికారులు కూడా చెప్పారు. జి. కిషన్ అనే ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఏ.ఇ. నుండి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వరకు అక్కడే వున్నట్లుగా ఆయన్ను బదిలీ చేయమని కొందరు సూచనలు చేశారు. డిపార్టుమెంటు ద్వారా ఇంకా కొన్ని పేర్లున్నాయి. We will take sincere action about it.

శ్రీ జి. యాదగిరిరెడ్డి:- చాలా తీవ్రమైన సమస్యలు అక్కడున్నాయి. ఆడిట్‌లో రు.4,34,00,852.20లు కాజేసినట్లుగా తేలింది. ఈ జి.కిషన్ అనే అతనికి ప్రమోషన్ ఇచ్చి అక్కడే వుంచారు. సింహాచలం బదిలీ చేస్తే, మరల ఇక్కడకు వచ్చారు. వేముల వాడకు బదిలీ చేస్తే, గుట్టకు చార్జి ఇచ్చారు. ఇది వాస్తవమేనా? ఆయనకు మూడు అంగీలున్నాయి. ఒకటి కమీషనర్ దగ్గరకు పోయినప్పుడు ఒక రకం అంగీ వేసుకొంటాడు. రెండవది సీనియర్ మినిష్టర్ల దగ్గరకు, నాయకుల వద్దకు వెళ్లినప్పుడు ఖద్దరు

వేస్తాడు. టి.డి.పి. నాయకుల వద్దకు వెళ్ళినప్పుడు, పచ్చ షర్ట్ వేస్తాడు. ఆయనకు కోట్ల రూపాయలు ఆస్తులున్నాయి. జీ. కిషన్, వి. మోహన్‌రావు, వి. నరసింహారావు, పి.ఏ శేషాచారి ఈ నలుగురు కలిసి చేశారు. ఎండోమెంటు వారు ద్వైవ భక్తులు ఇచ్చిన డొనేషన్స్‌తో బిల్డింగ్స్ కడితే 3 బిల్డింగులను లక్ష 50 వేలకు, 3 లక్షలకు అమ్ముతున్నాడు. దానికి సంబంధించిన రికార్డులున్నాయి. వెండిమకర తోరణము ఒక భక్తుడు దానం చేస్తే, అది యాదగిరి అనే ఆయన దొంగతనము చేశాడు. పోలీసు నుండి రికార్డ్సు తీసివేశాడు. అక్కడ కొంత మంది భక్తులు దేవునికి వెండిపొన్న చెట్టును ఇస్తే, దాని ఆకులు మేకలు మేసి పోయాయి. వట్టి మొండెము మాత్రం వుంది. హైదరాబాదులో ఒక ముస్లిం ద్వైవభక్తుడు అతనికి ఉత్సాహము కలిగినప్పుడల్లా 10 గ్రాముల బంగారాన్ని దేవునికి అర్పిస్తాడు. మొన్న పది గ్రాములు తీసుకొని పోతే, ఆడిట్‌లో ఆ బంగారము లేదు. అక్కడ దేవాలయంలో వున్న ఫర్నిచరు, పట్టుబట్టలు లేవు. అక్కడ వుండే ఆడిట్ ఆఫీసరు ఆడిట్‌లో డెయిరీ వ్రాస్తే, ఆ రహస్య డెయిరీని ఈ నలుగురు దాన్ని గుంజుకుంటే, దాని కారణంగా అతను చనిపోయిన విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? ఆ రహస్య డెయిరీలో వీరి కుంభకోణము అంతా వుంది. స్టాకు రిజిష్టరు-మరొక ముఖ్యమైన ఫయిల్ వుంది ఎన్‌ఫోర్స్‌మెంట్ వారు పోతే, ఈ రెండు రికార్డులను ఎవరికీ దొరకనీయలేదు. దాన్ని దాచిపెట్టారు. ఇది మీ దృష్టికి వచ్చిందా? మొన్న జూలై 13వ తేదీన సిమెంటును అమ్ముకొన్నారు. ఆగస్టు 14న నూనె అమ్ముకున్నారు. 3 రోజుల క్రితమే గర్భ గుడిలో వున్న ఫ్యాన్ దొంగతనము జరిగింది. వారి దుష్ట చర్యలకు సహించలేక అనేక మంది భక్తులు ఏప్రిల్ 14న ధరణా చేశారు. ఎగ్జిక్యూటివ్ ఇంజినీరును బదిలీ చేయమని అన్నారు. ఇది దేవాదాయ మినిష్టరుగారి దృష్టికి వచ్చిందా? మొదట అతన్ని బదిలీచేస్తారా? లేకపోతే హౌస్ కమిటీని వేస్తారా? అదీ లేకపోతే సి.బి.సి.ఐ.డి. చేత ఎంక్వయిరీ చేయిస్తారా?

శ్రీ ఎం. ఓంకార్ (నరసంపేట):- గౌరవసభ్యులు చెప్పినట్లుగా, ఈ సమస్య చాలా తీవ్రమైన చర్యగా దృష్టిలో వుంచుకొన్నప్పుడు ఇదివరకే మీ దగ్గర ఎన్‌ఫోర్స్‌మెంట్ దాని ఆధారంగా వారి రిపోర్టు వుంది. వారం రోజులలో దాని ఆధారంగా యాక్షన్ తీసుకొని హౌస్‌లో ప్రకటిస్తారా? అది ప్రకటించిన తరువాత, సంతృప్తి చెందకపోతే, ఆ తరువాత చర్యలు ఎమిటో చూడవచ్చు.

శ్రీ కె. బాపిరాజు:- యాదగిరిరెడ్డి గారు చెప్పినట్లుగా ఆయనకు మూడు చొక్కాలున్నాయని అన్నారు. అవి నాకు తెలియవు. కానీ, సమయానుకూలంగా ఆ మూడు చొక్కాలను మారుస్తూ వుంటాడు, చాలా సమర్థుడు అని అన్నారు. ఇపుడు ఆ విషయం నా దృష్టికి వచ్చింది కాబట్టి, ఆయన ఖద్దరు చొక్కా వేసుకొని మా దగ్గరకు వచ్చినా, ఆయన్ను వదిలేది లేదు. బంగారు నగలమీద, మేము కాన్‌సెంట్రేట్ చేస్తాము. వెండి నగల గురించి కొన్ని వివరాలు చెప్పారు. వెండి, రాగి పాత్రలు ఎన్ని వున్నాయో వాటిని జాగ్రత్తగా కాపాడు కొంటాము.

ఓంకార్‌గారు పెద్దలు, అనుభవజ్ఞులు ఏమన్నారంటే సమస్యలు చాలా సీరియస్‌గా వున్నాయి. చక్కటి రిపోర్టు వచ్చింది. తరువాత ఏమి చేయాలో ప్రభుత్వానిదే వుంది తగిన

యాక్షన్ తీసుకొని, వారం రోజులలో చెబితే బాగుంటుందని అన్నారు. ఈ అసెంబ్లీ క్లోజ్ అయ్యేలోపల యాక్షన్ తీసుకొని సభకు తెలియజేస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్.వి. క్రిష్ణయ్య (సిరిసిల్ల):- యాదగిరి గుట్ట దేవాలయాన్ని పూర్తిచేసిన ఒక అధికారిని వేములవాడ దేవాలయాన్ని పూర్తి చేయమని అక్కడ కూడా దేవాలయాన్ని కూల్చమనియా అక్కడికి పంపారు? కోట్ల రూపాయలు ఆ ఆఫీసరు కాజేశాడు. ఇటువంటి వారిని వెంటనే డిస్మిస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- ఫయినల్ రిపోర్టు వస్తే, ఆయన చెప్పినట్లుగా చర్యలు తీసుకోవచ్చు. ప్రస్తుతం, క్రిష్ణయ్యగారి మీద నమ్మకముతో అక్కడికి వేశాము; జాగ్రత్తగా చూసుకుంటారని.

Mr. Deputy Speaker:- Question Nos. 87 and 88 are postponed at the request of the Members.

## MURDER OF PRIEST OF JAIN TEMPLE, SECUNDERABAD

89-

*3573-Q-Sarvasri Baddam Bal Reddy, Ch. Vidyasagar Rao and V. Jaipal:- Will the Minister for Home be pleased to state:

(a) whether Ramlal Sharma, Priest, Jain Temple, Paan Bazar, Secunderabad along with the temple servant were murdered on the morning of Saturday the 24th November, 1990; and

(b) if so, whether any investigation has been conducted and cases booked against the guilty?

Minister for Home (Sri M.V. Mysoora Reddy):-

(a) Yes Sir.

(b) A case in Cr.No. 308/90 u/s 302 I.P.C. was registered at Mahankali Police Station and the case is under investigation by the Detective Department, Hyderabad.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఒకటి మాత్రం మంత్రిగారు ఒప్పుకున్నారు. కానీ హత్య నవంబరులో జరిగితే ఇంతవరకు హంతకులను పట్టుకోలేదు. ఇప్పుడే యాదగిరి గుట్ట విషయం మనం విన్నాము. స్టేట్ ఏ రకంగా వుందో తెలిసిపోయింది. అయితే ఇక్కడ

జైన్ మందిరములో ఒక పూజారి, వాచ్‌మెన్‌ను హత్య చేసినటువంటి హంతకులు దొరకక 10.10
పోవడానికి కారణం ఏమిటి? ఆ హంతకులు ఎవరు అనేది, వారి ఆమూకీ ఏమైనా తెలిసిందా? ఉ. కాని ప్రజలలో, ఈ జంటనగరాలలో ఒక అపోహ ఉంది. ఇది మతకలహాల వల్ల జరిగిన హత్యా, లేకపోతే రాడికల్స్ వచ్చి ఇక్కడ ఈ దేవాలయములో ఉన్నటువంటి పూజారిని, వాచ్‌మెన్‌ని చంపారా? ఈ విషయములో ఏమైనా వివరాలు సభా దృష్టికి తెస్తారా అని మీ ద్వారా అడుగుతున్నాను.

డాక్టర్ ఎమ్. మైసూరారెడ్డి.– ఈ హత్యలలో కమ్యునల్ ఏంగిల్‌లో ఏమైనా ఉందా అని పూర్తిగా ఇన్‌వెస్టిగేషన్ చేయడం జరిగింది. మరి ఇది కమ్యునల్‌గా అని ఎటువంటి ఆధారాలు కాని, హత్యోదంతాలు కాని దొరకలేదు మరి ఇది కేవలం మర్డర్ ఫర్ గెయిన్ అని కూడా ఆలోచించడం జరిగింది. ఇంతకు మునుపు నల్లగొండ జిల్లాలోని కొలనుపాక లోని జెయిన్ టెంపుల్‌లో ఇదే మాదిరిగా ఒక ఉదంతము జరిగింది. కాబట్టి దానిని బేస్ చేసుకొని మహారాష్ట్రకు కూడా ఆల్‌రెడీ పోయి ఇన్‌వెస్టిగేషన్ చేయడం జరిగింది. ఆ గేంగ్ కోసం మహారాష్ట్ర పోలీసులు కూడా తీవ్రంగా గాలిస్తున్నారు. ఒక కేసులో బెయిల్ వచ్చి బెయిల్ నుంచి జంప్‌అయి వెళ్ళిపోయారు. వారి కోసం తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టడం జరిగింది.

శ్రీ బి. బాల్‌రెడ్డి – హైదరాబాదు సిటీలో మతకలహాలలో 250 మందిని హత్య చేయడం జరిగింది. అయితే అమాయకులపైన కేసులు పెడుతున్నారు. హత్యచేసిన వారు మనకు తెలియదు. కాని ఇక్కడ జెయిన్ మందిరములో హత్య చేసిన వారు మతకలహాలుగా కాదని స్పష్టముగా చెపుతున్నారు. కాని ఇక్కడ హత్య చేయని వారిమీద 'టాడా' పెట్టడం, నగరం నుంచి బహిష్కరించడం అనేది పోలీస్ కమీషనర్ అమాయకులపైన చర్య తీసు కుంటున్నారు ఈ హంతకులను ఎందుకు పట్టలేక పోతున్నారు? అసలు హంతకులను తెలుసుకోవడం లేదు. ఎందుకు మరి తప్పుదారి తీసుకున్నారు? ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు. ఒక డి.ఎస్.పి. సత్తెయ్యను ఒకవ్యక్తి చంపితే మత కలహాలకు సంబంధించినది కాదు, మతిభ్రమణం వల్ల చంపాడని తప్పుడుదోవ పట్టిన ప్రభుత్వం ఇప్పుడు మత కలహాలకు దారితీసినా తప్పుడుదోవ పట్టించడానికి ఎందుకు ప్రయత్నం చేస్తోంది. ఈ క్వశ్చన్ వేసింది అందు గురించే వీరు ఏమి సమాధానం చెపుతారో అని. డి.ఎస్.పి. సత్తెయ్యను హత్యచేసినా హంతకుడు మతిభ్రమణతో చంపాడని చెప్పిన ముఖ్యమంత్రి ఆనాడు, ఈవేళ హోమ్ మంత్రిగారు దీనిని సమర్థిస్తున్నారు అంటే ఇది ఎంతవరకు నమ్మాలి అని అడుగుతున్నాను. పాత పట్టణములో అమాయకులపైన 'టాడా' పెడుతున్నారు, నగరం నుంచి బహిష్కరిస్తున్నారు. తప్పుడు కేసులలో వందలాది మందిని ఇరికించడం జరుగుతోంది మరి అలాంటి వారిని పట్టుకుంటూ ఉంటే ఈ హంతకులను ఎందుకు పట్టుకోలేదు? వారిపేర్లు చెప్పాలి, అసలు వారు ఎవరు అనేది పేర్లు చెప్పండి

డాక్టర్ ఎమ్ వి. మైసూరారెడ్డి – ఈ హత్యలు అన్ని దృక్కోణాల నుంచి ఇన్‌వెస్టి గేషన్ చేయడం జరిగింది. ఈ హత్య జరిగిన స్థలములో లభ్యమైన గొడ్డళ్ళు, గన్నీ బేగ్స్ అన్నింటిని ఎట్టి ఇది మర్డర్ ఫర్ గెయిన్ అని కమ్యునల్‌గా అనేది లేదని ధృవీక

ంచడం జరిగింది. తరువాత అక్కడ ఎవరు, దేనికోసం జరిగింది అనే దానికి ఉన్న ఒక్క ఐటనెస్ గ్రీవియస్ ఇంజనీర్‌తో హాస్పిటల్‌లో ఉన్నారు అతను రికవర్ అయినాడు. అతను పూజారి కుమారుడు దినేష్, 18 సంవత్సరాల వయస్సు కలవాడు. దెబ్బల నుంచి, గాయాల నుంచి రికవర్ అవడం జరిగింది. అతనిని విచారిస్తే కేవలం పైసా, పైసా అని అక్కడికి వచ్చిన వారు అన్నారని అంటున్నాడు. కాబట్టి ఇది కేవలం మర్డర్ ఫర్ గెయిన్ అని చెప్పి ఈ హత్యలో ఏమైనా ఆ గేంగ్ పాత్ర ఉందేమో అని చెప్పి తీవ్రంగా గాలిస్తున్నారు. ఇందులో బద్దం బాల్‌రెడ్డిగారు ఎటువంటి అనుమాన పడవలసిన అవసరం లేదు. పోలీసులు తీవ్రంగా ఈ హత్య ఉదంతములో ఎవరెవర్తైతే ఉన్నారో వారికోసం గాలింపు చర్యలు తీసుకుంటున్నారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- అధ్యక్షా, జరుగుతున్నది ఏమిటంటేపాత పట్టణములో హిందూ ముస్లిముల కొట్లాటలు......

(ఇంటరప్షన్స్)

Mr. Deputy Speaker:- Nothing to be elicited further.

(Interruptions)

శ్రీ బి. బాల్‌రెడ్డి:- కొత్త పట్టణములో మందిరములో ఒక పూజారిని, ఒక వాచ్ మెన్‌ను చంపేసారు అంటే ఈ మతకలహాలు సృష్టించినది హైదరాబాదు సిటీలో ***

Mr. Deputy Speaker:- I will expunge.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఇది ఎవరు చేశారని నేను అడుగుతున్నాను. వారిని ఎందుకు దాచి పెడుతున్నారు? వారి పేర్లు చెప్పండి. ఎందుకు దాచుకుంటున్నారు.

డాక్టర్ ఎమ్.వి. మైసూరారెడ్డి:- ఇందులో మతానికి సంబంధించిన హత్య అని చెప్పి ఎలాంటి క్లించింగ్ ఎవిడెన్స్ కూడా పోలీసులకు లభ్యం కాలేదు.

గ్రోత్ సెంటర్లు

90-

*1697-(బి)+సర్వశ్రీ కె. రామచంద్రరాజు (ఉండి), సిహెచ్. రామచంద్రరావు (తాళ్లరేవు), డి. శివరామరాజు, పి. కనక సుందరరావు (తాడేపల్లిగూడెం), వై. కృష్ణ మూర్తి (పార్వతీపురం), టి. జయప్రకాష్ (తెర్లాం), ఎన్. చంద్రబాబునాయుడు, జి. నాగిరెడ్డి (ధర్మవరం):- భారీపరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విష యములు తెలిపెదరా:

Expunged as ordered by the Chair.

(అ) రాష్ట్రంలో పరిశ్రమలను ప్రారంభించడానికి సబ్సిడీని అందజేయుటకు బదులు 'గ్రోత్ సెంటర్ల'ను నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందా:

(ఆ) 'గ్రోత్ సెంటర్ల'ను ఎన్ని జిల్లాలలో నెలకొల్పవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది, వీటిని ఏఏ జిల్లాలలో నెలకొల్పుతారు?

భారీ పరిశ్రమల శాఖామంత్రి (శ్రీ పి. రామచంద్రారెడ్డి):-

(అ) కేంద్ర ప్రభుత్వం కేంద్ర సబ్సిడీ పథకాన్ని 30.9.1988 నుండి ఉపసంహరించుకొని 'గ్రోత్ సెంటర్ల'ను ఏర్పాటు చేయాలని ఉద్దేశించి నిర్ణయించింది.

(ఆ) 8 జిల్లాలలో 'గ్రోత్ సెంటర్ల'ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు 4 జిల్లాలను ఎంపిక చేసింది. అవి ఈ క్రింది విధంగా ఉన్నాయి:-

1. బొబ్బిలి - విజయనగరం
2. ఒంగోలు - ప్రకాశం
3. హిందూపురం - అనంతపురం
4. వెంస్సూరు - ఖమ్మం

శ్రీ కె. రామచంద్రరాజు:- రాష్ట్ర ప్రభుత్వం 8 జిల్లాలను రికమెండ్ చేస్తే, కేంద్ర ప్రభుత్వం 4 జిల్లాలు ఇచ్చినదని చెప్పారు. మిగతా నాలుగు జిల్లాలు ఏవి? కేంద్ర ప్రభుత్వం గ్రోత్ సెంటర్స్‌కి ఇంతవరకు ఎంత కేటాయించింది? దానికి మేచింగ్ గ్రాంట్‌గా రాష్ట్ర ప్రభుత్వం ఎంత కేటాయించింది? మరి గ్రోత్ సెంటర్స్‌లో పరిశ్రమలు పెట్టడానికి ఇంతవరకు కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం ఎంతమందికి లైసెన్స్ ఇచ్చారు? గ్రోత్ సెంటర్స్‌లో పెట్టేటటువంటి ఈ పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఎంత పెర్సంట్ ఇస్తుంది? 1988లో గ్రోత్ సెంటర్స్ పెట్టడం కోసం సబ్సిడీ ఉపసంహరించారని చెప్పారు. అప్పటి నుంచి ఇప్పటివరకు గ్రోత్ సెంటర్స్ ఇంకా పూర్తి కాలేదు. ఇంతవరకు పెట్టిన పరిశ్రమలకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్నదా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఈ 4 జిల్లాలు, ఏవయితే అంగీకరించారో అవి నేను చెప్పాను. మిగిలిపోయినవి-రాజమండ్రి, తిరుపతి, కర్నూలు, నిజామాబాదు. ఈ జిల్లాలకి వారు ఇంకా శాంక్షన్ చేయలేదు. శాంక్షన్ చేసినవి ఇదివరకే చెప్పాను. గ్రోత్ సెంటర్స్‌కి సంబంధించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా రు. 2 కోట్లు రిలీజ్ చేసింది. స్టేట్ గవర్నమెంట్ కూడా ఈ సంవత్సరం రు 2 కోట్లు ఎలాట్ చేసింది ఈ ప్రాజక్టు రిపోర్టు తయారు చేసి ఢిల్లీకి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి పంపబడ్డది. సెంట్రల్ గవర్నమెంటు దీనిని అంగీకరించిన తరువాత కార్యక్రమం చేపడతారు. ఓల్డ్ సిస్టమ్ ఏదయితే సబ్సిడీ స్కీము ఉన్నదో అది ఇకముందు ఉండబోదు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలు ఇచ్చి, ఇంకా వారికి అవసరం ఉండే వ్యవహారాలు ఏమేమి ఉంటాయో వాటిని అన్నిటిని కన్వీనియంట్‌గా ఇచ్చే

ప్రయత్నం చేస్తారని–ఈ గ్రోత్ సెంటర్స్ ద్వారా, ఓల్డ్ సిస్టమ్, కేష్ ఏదయితే సబ్సిడీ ఇచ్చేస్తారో వి 15 లక్షల వరకు అది ఇస్తారని నేను అనుకోను. దీనిలో ఊహించబడ లేదు. సెంట్రల్ గవర్నమెంటు శాంక్షన్ చేయగానే ఈ 4 ప్రదేశాలలో ఇండస్ట్రీస్ స్టార్టు అవుతాయి అప్పుడు లైసెన్స్, ఇటువంటి వ్యవహారాలు చూడబడతాయి. స్కీమ్ టోటల్‌గా శాంక్షన్ కానిదే ఇది ప్రారంభించే వీలు లేదు కనుక సెంట్రల్ గవర్నమెంట్ సబ్సిడీ ఇచ్చే ప్రశ్న ఉత్పన్నము కాదు

శ్రీ కె రామచంద్రరాజు – గతములో మన రాష్ట్రానికి ప్రతి సంవత్సరం కూడా రు. 10 కోట్లు, రు 15 కోట్లు సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఇచ్చింది. అయితే 1988 నుంచి కోత వేశారు. ఇప్పుడు 1988లో ప్రారంభించిన గ్రోత్ సెంటర్స్‌కి ఇప్పటికి రు 2 కోట్లు శాంక్షన్ చేశారు అన్నారు అంటే మన రాష్ట్రములో పరిశ్రమలకు ఎంత అన్యాయం జరుగుతోందో చూడండి అందుచేత గతములో ఇచ్చినటువంటి సబ్సిడీ ఇప్పటి వరకు గ్రోత్ సెంటర్స్ పెట్టలేదు కాబట్టి సబ్సిడీ ఇవ్వమని కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరిందా?

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– ఇది రు. 25 కోట్లు, రు 30 కోట్ల స్కీము. దీనిలో కేంద్ర ప్రభుత్వం రు 10 కోట్లు ఈక్విటీ ఇస్తారు. స్టేట్ గవర్నమెంట్ రు 5 కోట్లు ఈక్విటీ ఇస్తారు. ఆల్ ఇండియా ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్స్ రు 4 కోట్లు ఇస్తారు, నేషనలైజ్డ్ బ్యాంక్స్ రు. 1 కోటి ఇస్తాయి, మార్కెట్ బారోయింగ్స్ రు 10 కోట్లు ఈ విధంగా రు. 30 కోట్లు స్కీము ఇది సెంట్రల్ సబ్సిడీ ఒక 10, 15 సంవత్సరాలు అది ఆచరణలో ఉండేది. దానికి బదులు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మీద డబ్బు ఖర్చు పెట్టి సరసమైన ధరలపై భూమి ఇవ్వడం గాని, తక్కువ రేటుపై వారి అవసరాలకు ఎలక్ట్రిసిటీ గాని, వాటర్ గాని, ఇటువంటివి ఇవ్వబడతాయి. గ్రోత్ సెంటర్స్ ఉద్దేశం ఏమిటంటే వెనుకబడ్డ ప్రాంతాలలో ఒకటే కేంద్రముగా ఏర్పాటుచేసి ఇండస్ట్రీస్ వల్ల పొల్యూషన్ బాధ అక్కడ నివసించే వారికి లేకుండా తప్పించడానికి ఈ సిస్టమ్ ఇంట్రొడ్యూస్ చేయబడ్డది. దీనికి ఇంకా రూపకల్పనలు, డిటెయిల్స్ ఇంకా తెలియవు. ప్రాజక్టు రిపోర్టు మాత్రము మన అవసరాలను బట్టి గవర్నమెంట్ ఆఫ్ ఇండియాచే పంపబడ్డది గవర్నమెంట్ ఆఫ్ ఇండియాచే 4 ప్రాజక్టులు క్లియర్ కాగానే అక్కడ ఇండస్ట్రీస్ స్థాపించి ఇంకో రూపకంగా పరోక్షంగా వీరికి సహాయం ఇస్తారు కేష్ రూపకంగా సబ్సిడీ ఇచ్చేది మాత్రము 20ఇంమలో వీలులేదని నా అభిప్రాయం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిటెయిల్డ్ ప్రాజెక్టు ఏమైనా చేస్తే తప్ప కంప్లీట్ ప్రాజెక్టు దృక్పథం కనిపించడం లేదు, పొల్యూషన్ ఎఫెక్టు కాని ప్రదేశాలలో ఇండస్ట్రియల్ గ్రోత్ సెంటర్స్‌ను ఏర్పాటుచేసి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రూపకంగా సహాయం చేయాలన్నదే కనపడుతోంది కనుక డబ్బు ఇస్తారని చెప్పే వీలులేదు

శ్రీ సిహెచ్ రామచంద్రరావు – గ్రామీణ ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకై ప్రోత్సహించాలన్న ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఒక పాలసీ డెసిషన్ తీసుకొని గ్రోత్ సెంటర్స్‌ను ఏర్పాటు వేయాలని నిర్ణయించింది. అందుకు విజయనగరం, ప్రకాశం, అనంతపురం, ఖమ్మం జిల్లాలను ఎంపికచేశారని చెప్పారు. అయితే గ్రోత్ సెంటర్స్

ఏర్పాటుకు మీరు చెప్పిన ప్రాంతాలలో ల్యాండ్ ఎక్విజిషన్ చేశారా? ఇదివరకు చేయకపోతే ల్యాండ్ ఎక్విజిషన్ కొరకు ఇప్పుడు ప్రయత్నిస్తున్నారా? కేంద్ర, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని మన రాష్ట్రం కోల్పోతోంది. ప్రతి జిల్లాలో గ్రోత్ సెంటర్స్ ఏర్పాటుచేస్తే మనకు జిల్లాకు 30 కోట్ల చొప్పున వస్తుంది. రాష్ట్రంలో 23 జిల్లాలు ఉన్నాయి, అంటే మనం 200 కోట్లు నష్టపోతున్నాం. అందుకు ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంది? ల్యాండ్ ఎక్విజిషన్ కొరకు సెంటర్స్‌ను ఐడెంటిఫై చేశారా? ఏరకంగా చేశారనీ తెలపాలని అడుగుతున్నాను.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- ఇప్పుడే చెపితే బోగస్ సేల్‌డీడ్స్ చాలా తయారవుతాయి. సెంట్రల్ గవర్నమెంట్ ఆ స్కీమును సంపూర్ణంగా అంగీకరించనివ్వండి. స్టేట్ గవర్నమెంట్ కూడా ప్రిలిమినరీ ఎక్స్‌పెండిచర్ కొరకు 2 కోట్లు బడ్జెట్‌లో కేటాయించింది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే ప్రతి సెంటర్‌కు 50 లక్షల రూ.ల చొప్పున రెండు కోట్లు ఇవ్వబడింది. డబ్బు కొరతలేదు. ప్రామ్ప్టుగా ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ద్వారా భూమిని సేకరించడం, షెడ్స్ మొదలైనవి ఏర్పాటుచేయడం జరుగుతుంది. ఎవరైనా ముందుకు వస్తే తప్పకుండా వారిని ప్రోత్సహించడం జరుగుతుంది. ఇలాంటి కేంద్రాలను స్థాపించడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనక్కుపోదు, చాలా శ్రద్ధతో పని చేస్తుందని హామీ ఇస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- యు జి.సి. స్కేల్స్‌కు సంబంధించిన షార్ట్ నోటీస్ క్వశ్చన్ నెం. 72ను పోస్ట్‌పోన్ చేస్తున్నాను, ఎప్పుడు పోస్టు చేయడం జరుగుతుందో డేట్స్ చూసి చెపుతాను.

## స్వల్పవ్యవధి ప్రశ్న - వాగ్రూప సమాధానములు

### వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం శాసనం

90-ఎ

5441-(జి)-సర్వశ్రీ పి. రామయ్య (నిడుమోలు), బి వెంకటేశ్వరరావు, ఎన్. రాఘవరెడ్డి, కె. రాములు (ఇబ్రహీంపట్నం), కె. బోజ్జి (భద్రాచలం) - కార్మిక ఉపాధికల్పన, గృహనిర్మాణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలోని వ్యవసాయ కార్మికుల సంక్షేమం కోసం సమగ్ర శాసనాన్ని వేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఆ) అయినచో, అందుకు సంబంధించిన వివరాలేవి?

కార్మిక శాఖామంత్రి (శ్రీ పి జనార్ధన్‌రెడ్డి) :-

(అ) మరియు (ఆ) పరిశీలనలో ఉంది.

శ్రీ పి. రామయ్య.– ఏమి పరిశీలనలో ఉంది? అందులో ఏమి అంశాలు ఉన్నాయి? ఎప్పుడు ఆ పరిశీలనకు అంతమో చెబితేకదా పరిపుష్టంగా ఉండేది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– ఇది లెజిస్లేషన్‌కు సంబంధించింది. ఆ విషయాన్ని పరిశీలించడానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను 30-3-91న అపాయింట్ చేయడం జరిగింది. ఇంతకుముందు ముఖ్యమంత్రిగారు కూడా ఓట్-ఆన్-ఎకౌంట్ బడ్జెట్ సందర్భంలో చెప్పారు. ఎగ్రికల్చర్ లేబర్‌కు ఒక సపరేట్ సెటప్ ఏర్పాటు చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకొంటే బాగుంటుందో స్టడీ చేయడానికి ఆ అధికారి వేరే రాష్ట్రాలకు కూడా వెళ్లిరావడం జరిగింది. ఇక ఈ సంవత్సరం బడ్జెట్‌లో గర్భిణీ స్త్రీలకొరకై 10 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగింది. గర్భిణీ స్త్రీలకు 900 రూ.ల వరకు ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– మీరు సంక్షేమ కార్యక్రమాల గురించి చెపుతున్నారు. సంతోషం. అయితే కనీస వేతనాల చట్టాన్ని అమలుచేసేట్టు చూడడానికి మీ దగ్గర యంత్రాంగం వుందా? ఆ యంత్రాంగం ఏమి చేస్తున్నది? ఎక్కడ పని చేస్తున్నది?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– యంత్రాంగం ఉంది, అది ఎఫెక్టివ్‌గా పనిచేస్తున్నది, గ్రామాలలో పని చేస్తున్నారు. ఇక లెజిస్లేషన్ తెచ్చే విషయంలో ముందు ఇతర రాష్ట్రాలకు వెళ్లి పరిశీలింపడం జరుగుతున్నది. వారు పరిశీలించి లెజిస్లేషన్ తయారుచేసిన తరువాత నేను తెలియజేస్తాను

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాం, ఆయన కొన్ని రాష్ట్రాలకు వెళ్ళి పరిశీలనచేసి వస్తారని మంత్రిగారు చెప్పారు. ఒక సమగ్రమైన చట్టం తెండి అని మేము ఈ శాసనసభలో పదేపదే చెపుతున్నాం. ఇంతకుముందు మేము ఒక బిల్లును సభముందు పెట్టాం, దానిని చూసి చేయవచ్చు కదా? ఆ పని చేయలేదు. మీరు నియమించిన స్పెషల్ ఆఫీసరు అన్ని రాష్ట్రాలు తిరిగి పరిశీలనచేసి వచ్చేసరికి మీ టర్మ్ అయిపోతుంది, మళ్లీ కొత్తవాళ్లు వస్తారు, మళ్లీ కొత్త పాట మొదలవుతుంది. ఇది కోటి మంది వ్యవసాయ కార్మికుల సమస్య, అట్టడుగున ఉన్నవారి సమస్య, అందులో అత్యధిక భాగం హరిజనులు. వారికి కాకుండా మనం చేసేది ఎవరికో అర్థంకావడంలేదు. ఇప్పటికైనా కనీస వేతనాలు వారికి ఇచ్చేట్టు ప్రభుత్వం చూడాలి. ఈరోజు కనీస వేతనాల చట్టం అమలు జరిగేట్టు చూడడానికి మిషనరీ లేదు. ఇక గర్భిణీ స్త్రీలకు ఇచ్చేందుకు 2 1/2 కోట్లు కేటాయించామన్నారు. కేవలం మూడు మాసాలు కొంత డబ్బు ఇచ్చినందున వారిసమస్య పరిష్కారం కాదు. వారికి ప్రతిదీ సమస్యగానే ఉంది, తాను కష్టంచేసి అందరికీ పెట్టి, తనకు మాత్రం ఏమీలేని పరిస్థితి. కాబట్టి ఇప్పటికైనా ఇదివరకు మేము ప్రవేశ పెట్టిన బిల్లును పరిశీలనచేసి ఎప్పటిలోగా మీరు ఆ బిల్లును పెడతారో ఖచ్చితంగా ఒక టైం చెప్పండి. మీరు ఏదో వృద్ధాప్య పెన్షను కూడా ఇస్తున్నామంటున్నారు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– పెద్దలు రాఘవరెడ్డిగారు వృద్ధాప్య పెన్షన్ గురించి చెప్పారు. అందుకు ప్రభుత్వం 77 కోట్ల రూపాయలు ప్రొవైడ్ చేయడం జరిగింది. వారికి నెలకు 30 రూపాయల చొప్పున ఇవ్వడం జరుగుతోంది. ఇకపోతే వ్యవసాయ కార్మికుల

గురించి ఇంతకుముందు ఒక నాన్-అఫీషియల్ బిల్ పెట్టామని చెప్పారు. ఇంతకుముందు ప్రభుత్వం ఏంచేసిందో కాని జనార్ధన్‌రెడ్డిగారి ప్రభుత్వం వచ్చాక వారికి ఉపయోగపడే విధంగా చట్టం తెచ్చేందుకు, పరిశీలన చేసేందుకు ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాం. కాక గర్భిణీ స్త్రీలకు సహాయం చేయడానికి, ఓల్డేజ్ పెన్షన్ ఇవ్వడానికి ... యించడం జరిగింది ఈ కార్యక్రమాలు తీసుకొంటున్నాం. ... తొందరలోనే మేము బిల్లును తెస్తామని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- స్పెషల్ ఆఫీసర్ రిపోర్టు ఎంత కాలంలో వస్తుంది?

శ్రీ పి జనార్ధనరెడ్డి - తొందరలోనే వస్తుంది, ఎందుకంటే ఇది చాలా ముఖ్యమైన విషయం.

శ్రీ పి. రామయ్య:- స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామంటున్నారు ... వ్యవసాయ కార్మికుల స్థితిగతులను పరిశీలించడానికా లేక గర్భిణీ స్త్రీలకు ... డానికా? దేనిని గురించి పరిశీలిస్తారు? మేము మార్చి నెలలో ఒక ... జరిపి దానికి ముఖ్యమంత్రిగారిని ఆహ్వానించి వారిని కోరితే, నాడు చెప్పింది ... వ్యవసాయ కార్మికుల కోసం సెక్రటేరియట్‌లో సపరేట్ డిపార్ట్‌మెంట్‌ను క్రియేట్ చేస్తామన్నారు ఎందుకంటే ఈనాడు షుమారు కోటి మంది వ్యవసాయ కార్మికులు ... వారికి సంబంధించిన సమస్యలు వివిధ డిపార్ట్‌మెంట్లలో వుంటే పరిష్కారం కావు కాబట్టి సపరేట్‌గా ఒక డిపార్ట్‌మెంట్‌ను ఏర్పాటు చేస్తామన్నారు ఈ విషయంలో ... చర్య తీసుకొందో చెప్పలేదు వ్యవసాయ కార్మికుల కోసం సపరేట్ కమిషన్ ... సెక్రటేరియట్‌లో సపరేట్ డిపార్ట్‌మెంట్‌గాని వుండాలి దీని విషయం చెపుతారా

శ్రీ పి జనార్ధనరెడ్డి:- దీని విషయంలో ఒక ఐ.ఎ.ఎస్ అధికారిని వేయడం జరిగింది గర్భిణీ స్త్రీలు కాకుండా మొత్తం వ్యవసాయ కార్మికుల గురించి వారు స్టడీ చేస్తున్నారు వారు ముఖ్యమంత్రిగారికి రిప్రజెంటేషన్ చేశారు. ఆ ఆలోచన ... అతి తొందరలో చేస్తాము.

శ్రీ పి రామయ్య.- స్పెషల్ ఆఫీసర్ అంటే ఏమిటి, ఆయనను ఏపని ...

శ్రీ పి జనార్ధనరెడ్డి:- ఎగ్రికల్చరు లేబర్ గురించి ఒక స్పెషల్ ఆఫీసర్ ఉన్నారు - గౌరవసభ్యులకు తెలుసు .... హరినారాయణరావుగారు ...

శ్రీ ఎం ఓంకార్:- కార్మికుల సంక్షేమం గురించి మినిమమ్ వేజెస్ ... ఉన్నది. వీటన్నిటికి కలిపి ఒక కాంప్రెహెన్సివ్ ... వ్యవసాయ కార్మికుల ... తీసుకురావాలనేది ప్రశ్న వేసే విషయంలో వివిధ రాష్ట్రాలలో ఎలా ... తెలుసుకోవడానికి ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించారన్నారు ఆ నియామకం, అన్ని సమస్యలు ... కార్మికుల్లు వేతనాలతోసహా, అన్ని సంక్షేమ పథకాలతోసహా ఇవన్నీ పరిశీలించడానికే వేశారా? లేకపోతే, ఒకటి, రెండు పథకాలు - గర్భిణీ స్త్రీలు, వృద్ధాప్య పెన్షన్ కోసం ... కనీసం మీరు అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోగా ...

చేయకున్నా, ఫ్లోర్ లీడర్స్ ద్వారా ఆ ఆఫీసర్‌ను పిలిచి దానికి-ఏదైనా టైమ్ పెట్టాలి. మూడు, నాలుగు రోజులుఏదో ఒక టైమ్ బౌండు ఉండాలి. ఆ పని మీరు చేస్తారా?....

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– కొద్దిగ, ఆఫీసర్ స్టడీచేసిన తరువాత, తప్పకుండా పిలిచి మాట్లాడతాను. రిపోర్టు వచ్చిన తరువాత మాట్లాడతాను. డిస్ట్రిక్టుల రిపోర్టుల తెప్పిస్తున్నాము. ముఖ్యమంత్రి అర్థం చేసుకున్నారు; ఇది అంతా యీ గవర్నమెంటుకు ఎగ్రికల్చరు లేబరుకు, ఇండస్ట్రియల్ లేబరుకు సంబంధించిన వెల్‌ఫేర్ ఎక్టివిటీస్ చేయాలనే ఉద్దేశ్యం ఉన్నది. ప్రాక్టికల్‌గా పని చేస్తున్నది. తప్పకుండా వారితో మాట్లాడుతూ, ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడి చర్య తీసుకుంటాము.

శ్రీ ఎం. ఓంకార్:– అసెంబ్లీ సెషన్ అయ్యేలోపల ఫ్లోర్ లీడర్స్‌ను, ఆఫీసర్స్‌ను పిలిచి మాట్లాడండి. టైమ్ బౌండు ప్రోగ్రామ్ చేయండి. ఆ పని చేస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రిపోర్టు రావాలి....

శ్రీ ఎం. ఓంకార్:– మీ సమక్షంలో పిలవండి?... ఆ రిపోర్టు సాధకబాధకాలు ఇతర విషయాలు చర్చించవచ్చు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– రిపోర్టు వచ్చిన తరువాత, డిస్కస్ చేసిన తరువాత తప్పకుండా మాట్లాడతాము. వారి ఉద్దేశ్యం అదే, మా ఉద్దేశ్యం అదే.

శ్రీ ఎం. ఓంకార్:– సెలెక్టు కమిటీ వేయడం లేదు. స్టడీలో ఉంది. ఏమి చర్యలు తీసుకోవాలో తెలుస్తుంది. త్వరలో చట్టం రావడానికి వీలు అవుతుంది. ఈ అసెంబ్లీ సమావేశాలు ముగిసేలోపల ఫ్లోర్ లీడర్స్, ఆఫీసర్స్‌తో మంత్రిగారు స్పీకర్ సమక్షంలో ఏర్పాటు చేయండి. అన్ని సాధకబాధకాలు మాట్లాడవచ్చు. అభ్యంతరం ఏమిటి?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– ఆఫీసర్ వెళ్లాలి, రిపోర్టు తేవాలి, వేరే స్టేట్స్‌లో ఎట్లా ఉన్నది, అన్నీ చేసిన తరువాత చెప్పుతాము. ముఖ్యమంత్రిగారితో కలిసినప్పుడు వారు చెప్పారు. సెపరేట్ కమీషనరేట్ ఏర్పాటు చేస్తాము, కార్యక్రమాలు తీసుకుంటామని చెప్పారు మాకు శ్రద్ధ ఉన్నది. మాకు చేయాలని ఉన్నది. చేస్తాము కూడా.

శ్రీ పి. రామయ్య:– ఇతర రాష్ట్రాలలో ఉన్న చట్టాలను పరిశీలించడానికి వెళ్తున్నారా? కేరళలో ఒక చట్టం అమలులో ఉన్నది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– గుజరాత్‌లో కూడా ఉన్న దానిని.... అవన్నీ చూసి ఉన్నాము.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– వివిధ రాష్ట్రాలలో ఉన్న పరిస్థితులను, వ్యవసాయ కార్మికుల పరిస్థితులను తెలుసుకుని, అక్కడ ఉన్న చట్టాలను తెలుసుకుని ఇక్కడ సమగ్రమైన చట్టాన్ని రూపొందించడానికి మంత్రిగారు వాగ్దానం చేశారు. ఆ వాగ్దానం

ప్రకారం ఈ శాసనసభలో సమగ్రమైన చట్టాన్ని ప్రవేశపెట్టడానికి, రూల్సు తయారు చేయడానికి జాప్యం జరుగుతుంది కనుక ఇప్పుడు ఉన్న చట్టాలను ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో యంత్రాంగాన్ని నియమించి అమలు జరపడానికి పూనుకున్నదా? జిల్లాల వారిగా ఏవిధంగా మీరు కార్యక్రమాన్ని నిర్మిస్తున్నారు, వివరాలు తెలుపుతారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత ప్రజలకు ముఖ్యంగా వ్యవసాయ కార్మికులలో నమ్మకం కుదిరేలా యీ ప్రభుత్వం కృషిచేస్తున్నది. ఆ ఉద్దేశ్యంతో 10 కోట్ల రూపాయలు వారికి కేటాయించడం, గర్భిణీ స్త్రీలకు రు 900 చొప్పున ఇవ్వడం జరుగుతుంది. వారు చెప్పినట్లు, మినిమమ్ వేజెస్ ఇంప్లిమెంట్ చేస్తున్నారా అంటే – డిప్యూటీ కమీషనర్ ఆఫ్ లేబర్ వారిని పిలిపించి నేను క్లియర్‌గా మాట్లాడాను. సంబంధిత అధికారులకు చెప్పి, ఇన్‌స్పెక్షన్ చేయించి ఎఫెక్టివ్‌గా వ్యవసాయ కార్మికులకు మినిమమ్ వేజెస్ లభించేలా చూస్తున్నాము. ఎఫెక్టివ్‌గా పనిచేస్తున్నారు.

శ్రీ పి. నర్సింహారెడ్డి (జహీరాబాద్):– అధ్యక్షా, విఠల్‌రెడ్డిగారు అక్కడ వైపు ఉన్న సభ్యులు కనీసవేతనం గురించి చెప్పుతున్నారు, చాలా సంతోషం. దానితోపాటు మంత్రి గారికి ఒక సూచన ఏమిటంటే, కనీసవేతనంతోపాటు కనీస పీరియడ్‌ను కూడా అందులో పని చేయడానికి స్పెస్ చేయాలని ఉన్నది. సమగ్ర చట్టం చేసేటప్పుడు కనీసం 8 గంటలు లేదా 6 గంటలు పని చేస్తారా? మా ప్రాంతంలో కనీసవేతనం కంటె చాలా ఎక్కువగానే ఇస్తున్నాము. ఇవన్నీ పరిగణనలోకి తీసుకుని చాలా కన్‌స్ట్రక్టివ్‌గా ఎంఫాసిస్ చేసి పీరియడ్‌ను కూడా ఇండికేట్ చేయాలని మంత్రిగారికి సూచిస్తున్నాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– నర్సింహారెడ్డిగారు చెప్పినట్లు కనీసవేతనం కన్నా ఎక్కువ ఇస్తున్నారన్నారు. ఎక్కువ ఇవ్వాలి ఎందుకు ఇవ్వకూడదు?.... యివ్వాలనే ప్రభుత్వ ఉద్దేశ్యం.....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:– దీనిప్పైన మంత్రిగారిని ఇబ్బంది పెట్టాలని కాదు; మంత్రిగారు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, తెలుగుదేశం అధికారంలో ఉన్నప్పుడు సమగ్ర వేతనాల చట్టం రావాలి అన్నారు. కేవలం గర్భిణీ స్త్రీలే కాదు, మొత్తం వ్యవసాయ కార్మికులకు సంబంధించిన సమస్యలన్నింటికి సంబంధించి సమగ్ర వేతన చట్టాన్ని తేవాలి. స్వర్గీయ రాజీవ్‌గాంధి బ్రతికి ఉన్న సమయంలో దేశవ్యాప్తంగా సమగ్రవేతన చట్టాన్ని తేవాలన్నారు. వ్యవసాయం చాలా కీలకమైంది, గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ కార్మికుల జీవన పరిస్థితి అత్యంత నికృష్టంగా ఉంది. ఆనాడు వాగ్దానం చేశారు. ఈలోగా ప్రభుత్వాలు మారాయి. రాలేదు. ఈ శాసనసభలో జక్కా వెంకయ్యగారు ఒక బిల్లును 10 40
ప్రవేశపెడితే, అప్పుడు కాంగ్రెస్ సభ్యులతోసహా ఏకగ్రీవంగా బలపరిచారు. దానిని చట్టంఉ. చెయ్యడానికి ప్రభుత్వం పూనుకోవాలి. ఆనాడు ప్రతిపక్షంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ, అధికారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ వాగ్దానాలు చేసింది. కనీసవేతనాల చట్టం ఉంది లేదని కాదు అమలు జరుగుతున్న తీరు వేరే విషయం పని గంటలుకూడా నిర్ణయించబడి ఉన్నాయి. మెషినరీ ఉండాలి. అది వేరు. ఇప్పుడు అడిగేది ఆనాడు ప్రభుత్వాలు మారాయి కనుక చట్టం చెయ్యలేదు. చట్టం కావాలి. మంత్రిగారు సరిగ్గా అర్థం చేసుకోవాలని కోరుతున్నాను కేరళ, బెంగాల్ రాష్ట్రాలలో కూడా ఉన్నాయి వాటిని పరిశీలించి ఏకగ్రీవంగా

చట్టం వ్రాయ్యాలి· దానికే నోటీసు ఇచ్చి ప్రభుత్వం ముందు ఉంచారు· దీనిమీద సరిగ్గా పరిశీలించి, తప్పకుండా ఈ సంవత్సరం చట్టం చేయాలి·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– సెంట్రల్‌లో నేషనల్ అగ్రికల్చర్ లేబర్ మీద కమిషన్ వేశారు· కమిషన్ అధికారిగా హనుమంతరావును వేశారు· రిపోర్టు రాలేదు·

సిహెచ్· విద్యాసాగరరావు:– రిపోర్టు ప్రధానమంత్రిగారికి ఇచ్చారు·

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– సరే దానిని కూడా పరిశీలించిన తరువాత చేస్తాము· ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఏం మాట్లాడామో, వాటిని అమలుచేసే ప్రయత్నం చేస్తాము చట్టం గురించి వారు చెప్పారు·

శ్రీ టి· సీతారాం (ఆముదాలవలస):– రిపోర్టు వచ్చిందో లేదో కూడా తెలియని పరిస్థితి మంత్రిగారికి ఉంటే, చేస్తారనే విశ్వాసం మాకు ఎట్లా ఉంటుంది?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– తెప్పించుకుంటాను· ఆ రిపోర్టు చూసిన తరువాత తప్ప కుండా బిల్లు తేవాలని ఉంది కేరళ, బెంగాల్ రాష్ట్రాలలో చట్టాలున్నాయి·

శ్రీ సిహెచ్ రామచంద్రరావు (తాళ్లరేవు):– కార్మిక శాఖామంత్రిగారు వ్యవసాయ కూలీల సభలో ప్రసంగిస్తూ ఈ రాష్ట్రం కార్మికుల సంక్షేమంకోసం రు 750 కోట్లు ఒక బృహత్ ప్రణాళిక చేస్తామని ప్రకటించారు· కార్మిక సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేస్తామన్నారు వ్యవసాయ కార్మికుల కుటుంబాలకు, వారి పిల్లలకు ఎన్నో చేస్తామని, పిల్లల చదువుల ఖర్చును ప్రభుత్వమే భరిస్తుంది అన్నారు· ఈ మాటలు ఎక్కడున్నాయో కనిపించడం లేదు· ఐ ఎ·ఎస్· అధికారిని వేశామన్నారు· ఎవరిని వేశారు? ఏ ఏ రాష్ట్రాలు వెళ్లాడు· వివరాలు ఇస్తారా? ఏ రకంగా అమలు చేస్తారు?

శ్రీ పి· జనార్ధనరెడ్డి:– నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు 1987లో లేబర్ వెల్‌ఫేర్ చట్టం అని తెచ్చారు కార్మికుల నుంచి ప్రతి సంవత్సరమూ వారి జీతంలో రు· 2 డిడక్ట్ చేయాలి· రు· 5 యాజమాన్యం యివ్వాలి· నేను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, వారు కూడా ఉన్నారు ప్రభుత్వం తరఫునుండి ఏమిస్తారని ఆనాడు మేము అడిగితే, ఆనాటి ముఖ్యమంత్రిగారు కార్మికుల గురించి డబ్బు లేదు, ఇవ్వలేము అని అన్నారు· కానీ ముఖ్యమంత్రిగా జనార్ధనరెడ్డిగారు రాగానే, మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చెప్పింది, అమలు చెయ్యాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం తరఫున డబ్బులు ఇవ్వాలనే ఉద్దేశంతో రు 25 లక్షలు ఇచ్చాము· ఆ విధంగా కార్మికులు రు· 2, యాజమాన్యం రు 5, మాచింగ్ మనీగా రు· 2 ప్రభుత్వం ఇస్తుంది అప్పుడు రు· 50 లక్షలుంటే, ఈ రోజున రు 1 కోటి, 20 లక్షలు ఉంది వారు చట్టం తెచ్చారు కానీ ఇంప్లిమెంట్ చెయ్యలేక పోయారు కార్మికుల పిల్లలను కార్మికుల మాదిరిగానే ఉంచకుండా వాళ్లు కూడా డాక్టర్లు, ఇంజనీర్లు కావాలనే ఉద్దేశంలో స్కాలర్‌షిప్ ఏర్పాటు చేశాము·

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– ఈ సంవత్సరం సమగ్ర చట్టాన్ని తెస్తామన్నారు. తెస్తే ధన్యవాదాలు చెప్పాలి. గౌరవసభ్యులు రామయ్యగారూ, మేము కూడా గతంలో ప్రయివేటు బిల్లు రూపొందించాలని ప్రయత్నం చేశాము. ఈ రోజు ఒక బిల్లు ఉంది. వాస్తవంగా, కార్మికుల బాగోగులు, అవసరాలు చూడడానికి లేబర్ ఇన్స్‌పెక్టర్స్‌ను వేశారు. అయితే ఇప్పటికీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లేదు. కార్మికుల సంఖ్యకు అనుగుణంగా లేబర్ ఇన్స్‌పెక్టర్లు లేరు. మండల అధికారులకు ఎటువంటి పనీ లేదు కనుక వారికి పవర్స్ డెలిగేట్ చేస్తే, లేబర్ ఇన్స్‌పెక్టర్స్‌తోపాటు వీరు కూడా పనిచేసే అవకాశం ఉంటుంది.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– మా డిపార్ట్‌మెంట్ వారే గట్టిగా పని చేస్తున్నారు. వేరే వారు ఎందుకు?

శ్రీ జె. రాంమోహనరావు (కడియం):– రిక్షా కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమం గతంలో ఉండేది. ఆ కార్యక్రమం కొనసాగుతోందా? మోటార్ కార్మికులకు ప్రత్యేకమైన చట్టాన్ని అమలుచేసే విషయంలో జాప్యం జరుగుతోందని చెప్పారు. దాని గురించి చెప్పాలి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– వారు చెప్పింది గత ప్రభుత్వంలో ఉండేది. పచ్చ చొక్కాలు ఇచ్చారు. అవి రెండో రోజుకే చిరిగిపోయినాయి.

(ఇంటరప్షన్స్)

ఒకసారే ఇచ్చారు. రిక్షా కార్మికుల సంక్షేమం గురించి కొన్ని ఆలోచనలు ఉన్నాయి అవి పరిశీలనలో ఉన్నాయి.

శ్రీ టి. సీతారాం:– మేము పచ్చ చొక్కాలు ఇచ్చాము. 'విత్ ప్రౌడ్ యాటిట్యూడ్' మేము కూడా వేసుకున్నాము. కనీసం ట్రయ్ కలర్ చొక్కాలయినా వీరు ఇస్తారా? అసలు చొక్కాలు ఇచ్చే కార్యక్రమం ఉంచారా లేదా? సమాధానం సోషల్ వెల్‌ఫేర్ వారు చెప్పాలి. ఎవరయినా సరే చెప్పమనండి. పాలసీ కంటిన్యూ చేస్తారా, లేదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రెలవెంట్ కాదు.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:– అధ్యక్షా,, యూనిఫాం అనేది ఇస్తే, ఫాసిజం వైపుకు పోతుంది. రెజిమెంటేషన్‌గా తయారవుతుంది. మాకు ప్రజాస్వామ్యం మీద విశ్వాసం ఉంది మూడు రంగులకు వర్ణం పెడతాము కానీ వంటి మీద వేసుకుని, తిరగలేము.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:– వారి వెల్‌ఫేర్ గురించి ఆలోచన ఉంది. చేస్తాము.

శ్రీ టి. సీతారాం:– గత ప్రభుత్వంలో ఉంచే ఇప్పుడు ఆలోచిస్తున్నాము అంటున్నారు. అసలు ఆ పథకం ఉందా? తీసేసారా?

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- వారి టైములో ఒకసారి మాత్రం ఇచ్చారు. వారే కంటిన్యూ చెయ్యలేదు.

శ్రీ టి. సీతారాం:- ప్రభుత్వం విధాన నిర్ణయంగా చేశాము. ఇప్పుడు పునరాలోచన అంటే ఈ ప్రభుత్వంలో ఈ విధానం ఉందా, లేదా అన్నది చెప్పాలి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- పచ్చ చొక్కాలిచ్చే పద్ధతి అనికాదు. ఏ విధంగా వెల్‌ఫేర్ యాక్టివిటీస్ తీసుకోవాలి అన్నది చూస్తున్నాము. వ్యవసాయ కార్మికులకు సంబంధించి, గర్భిణీ స్త్రీల కోసం....

శ్రీ టి. సీతారాం:- అది మా ప్రభుత్వ విధానం.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- రిక్షా, ఆటో కార్మికుల గురించి వారి వారి యూనియన్స్‌ని పిలిచి మాట్లాడతాను.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇది సోషల్ వెల్‌ఫేర్‌కు సంబంధించినది.

శ్రీ టి. సీతారాం:- దయచేసి సోషల్ వెల్‌ఫేర్ మంత్రిగారు సభలో ఉంటే చెప్పించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది వేరే ప్రశ్న వేస్తే సమాధానం వస్తుంది.

శ్రీ టి. సీతారాం:- ఆనాడు మా ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి కొనసాగించింది. ఈ ప్రభుత్వం ఇవ్వాళ దానిని తిరిగి పునరాలోచన చేస్తాము అంటున్నారు. నిలుపుదల చేసారా? కంటిన్యూ చేస్తున్నారా? అసలు ఏదో ఒక కలర్ చొక్కా వేస్తారా? రామచంద్రారెడ్డిగారు అన్నదానిని కాంట్రాడిక్టు చేయడం లేదు కానీ ఏదో ఒకటి ఇస్తారా? అదీ లేకపోతే ఉన్న బట్టలు కూడా ఊడదీస్తారా?

Mr. Deputy Speaker:- That question is not before us. If you put another question he will give the answer. అది మా దగ్గర లేదు. డీవియేట్ అయ్యి ఒకదాని నుంచి ఇంకొక దానికి వెళ్ళడం వల్ల సమయం అంతా వృధా అవుతుంది.

శ్రీ కె. విద్యాధరరావు:- వాలంటరీగా మంత్రిగారుల్లొ ఒకరికి ఇద్దరు లేచి సమాధానం చెప్పారు. Now, it is the property of the House. We have an opportunity to get the answer. పెద్దలు రామచంద్రారెడ్డి గారు మూడు రంగుల చొక్కా వేసుకోమూ దణ్ణం పెడతామూ అని చెప్పారు. ఏ రంగు చొక్కా వేసుకోవాలో ఏదో ఒకటి సమాధానం చెప్పమనండి. When once they answer the question it becomes the property of the House. They have answered and therefore, it becomes the property of the House.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- చొక్కాలు ఇవ్వాలా లేక వేరే వెల్‌ఫేర్ యాక్టివిటీ చేయాలా అన్నది ఆలోచనలో ఉంది

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ - ప్రస్తుతం చొక్కాలు ఇవ్వడం లేదు. ఇటీజ్ క్లియర్. ఏ రంగు చొక్కాలూ ఇవ్వడం లేదు.

(అంతరాయం)

**PURCHASE OF RIGS**

81-

3207-Q- Sri N. CHANDRABABU NAIDU:- Will the Chief Minister be pleased to state:

(a) whether the Government have purchased Rigs during 1990; and

(b) if so, the number of rigs purchased together with their cost?

81-

3207-A- (a) No, Sir.

(b) Does not arise.

**MODERNISATION OF CANALS OF SRIRAMSAGAR PROJECT**

82-

3691-Q- Sri C. NARSI REDDY:- Will the Chief Minister be pleased to state:

(a) the stage at which the modernisation of canals of Sriramsagar Project stands at present; and

(b) length of the Canal that have been lined?

82-

3691-A- (a) The Modernisation of pilot distributary D. 54 is completed. Investigation is in progress for modernisation of other distributaries.

(b) The lining of [illegible] Main Canal [illegible] completed.

**STAY AGAINST CONSTRUCTION OF HOUSES FOR HARIJANS OF LATCHAN GUDIPUDI**

83-

472-Q- Sri G. VENKA[illegible] - Will the Minister for [illegible] Employment and Housing be pleased to state:

(a) whether the Government have issued stay orders against the construction of houses for Harijans of Latch[illegible] Gudipudi village in Guntur district;

(b) if so, the reasons therefor; and

(c) whether the stay orders are confirmed or vacated?

83-

472-A- (a) Yes, Sir.

(b) On a complaint received from the then MLA, Tadikonda, Guntur district stating that the beneficiaries covered by the latst order were already having houses built under hutting programme and that the local people are agitating about the irregularity, the stay orders were issued in February, 1987.

(c) The stay orders granted in Government Telegram No.234/N1/87, dated 7.2.87 of Soci-

Welfare (M) Department are not yet vacated, due to pendency of Writ Petition No. 5569/88 in the A.P. High Court.

## HARIJAN HOUSING COLONY IN PRAKASAM DISTRICT

84-

2448-Q- Sarvasri G. ACHUTA KUMAR, M. MAHEEDHAR REDDY, K.P. KONDA REDDY and J. RAGHAVA RAO:- Will the Minister for Labour, Employment and Housing be pleased to state:

(a) when the Harijan Housing Colony in Mundlamuru Village, Mundlamuru Mandal, Prakasam District was sanctioned;

(b) the number of houses completed therein;

(c) whether it is a fact that payments were made to some houses without completion;

(d) if so, the amount paid for them together with the reasons therefor; and

(e) the action taken against the persons responsible for the lapse?

84-

2448-A- (a) The Harijan Housing Colony in Mundlamuru Village Mundlamuru Mandal, Prakasam district was sanctioned in 1985-86 under Rural Permanent housing programme.

(b) Out of 66 houses sanctioned, 65 houses have been taken up for construction and are under progress at various stages. The remaining one house has not been started.

(c) Yes, Sir.

(d) Advance both in the shape of cash and kind were given to the colony for completion but the beneficiaries could not complete the colony. A sum of Rs. 3,85,360/- was paid to the beneficiaries as against the eligibility of Rs. 3,38,840/-.

(e) The District Collector, Prakasam has ordered to conduct enquiry into the misappropriation and mis-utilisation of funds noticed in the housing colony. The Dy. Executive Engineer (Housing), Kandukur was appointed as Enquiry Officer and the enquiry is under progress. On receipt of the Enquiry Report and findings of the Enquiry Officer, action will be initiated against the delinquent officials. In the meantime, the Assistant Engineer involved in the misappropriation has already been placed under suspension.

## FUNDS FOR PUCCA HOUSES IN MEDAK DISTRICT

85-

3582-Q- Sarvasri P.NAGESWARA RAO, C. VITTAL REDDY, G. YADAGIRI REDDY, K. BIKSHAM and A. VITTAL REDDY:- Will the Minister for Labour, Employment and Housing be pleased to state:

(a) whether it is a fact that the Government has to pay Rs. 3.06 crores of arrears for the pucca houses sanctioned previously to weaker sections,

Harijans and Girijans in Medak district;

(b) if so, the steps taken by the Government to release funds;

(c) whether it is a fact that 36,328 houses have been sanctioned in 1715 colonies from 1979-80 to 30.9.1990 in the district; out of which 30,111 houses were completed and the remaining are in progress;

(d) whether it is also a fact that the Zilla Abhivruddhi Sameeksha Mandali has unanimously passed a resolution in its meeting held on 23.10.1990 requesting the Government to release Rs. 3.06 crores of arrears immediately; and

(e) if so, steps taken to release the funds?

85-

3562-A-(a) No, Sir.

(b) Does not arise.

(c) Yes, Sir.

| | | |
|---|---|---|
| Houses sanctioned | .. | 36,328 |
| Houses completed | .. | 30,111 |
| Houses in progress which are at different stages. | .. | 6,217 |

(d) No, Sir.

(e) Does not arise.

**CONSTRUCTION OF HOUSES UNDER URBAN HOUSING SCHEME**

86-

3754-Q- Sri P. INDRA REDDY:- Will the Minister for Labour, Employment and Housing be pleased to state:

the number of houses constructed under the Urban Housing Scheme from 1984-85 to 1989-90 and the number of houses sanctioned during 1989-90?

86-

3754-A- The A.P. Housing Board has constructed 961 HIG, 7027 MIG, 17711 LIG and 2916 LIG.II houses from the year 1984-85 to 1989-90. The APHB has sanctioned 2861 houses during 1989-90 under various categories and the APUD &HC has sanctioned 11552 Urban Houses during 1989-90 from its inception.

**WEAKER SECTION HOUSING COMPLEXES IN EAST GODAVARI DISTRICT**

87-

4307-Q- Sri CH. RAMACHANDRA RAO:- Will the Minister for Labour, Emloyment and Housing be pleased to state:

(a) the number of weaker section housing complexes in East Godavari District for which electricity has to be provided; and

(b) the time by which electricity will be supplied to all colonies?

87-

4307-A- (a) 783 colonies and 19,583 houses have to be provided with Electricity.

(b) Since the Quota of Electrifying the colonies and Harijanawadas is allotted to M.L.As, steps are being taken by

A.P. State Housing Corporation Ltd., to monitor the electrification work

## PUCCA HOUSES FOR WEAVERS IN NELLORE DISTRICT

88-

4834-Q- Sri NALLAPAREDDI SREENIVASUL REDDI:- Will the Minister for Labour, Employment and Housing be pleased to state:

(a) what is the estimated cost of construction of pucca houses to the weavers in each one of the following places in Nellore District:

(1) Kota (2) Inamadugu
(3) Kovur (4) Sangam
(5) Woodhousepet; and

(b) when will construction of pucca houses be completed for the weavers in the above places of Nellore District?

4834-A- (a) The unit cost per house is Rs. 8,000/- besides the work-shed of Rs. 3,000/- if specially sanctioned by the Director of Handlooms & Textiles for Weavers. If sanctioned under normal scheme of Rural Permanent housing the unit cost will be Rs. 8,000/- only, and there is no provision for work-shed if sanctioned under Rural Permanent Housing.

(b) There is no special sanction being received for weavers community under Rural Permanent Housing and they will be covered under normal Housing Programme in a phased manner on the basis of the allottment of houses made by the Government year after year to Nellore District.

## PUCCA HOUSES FOR GIRIJANS OF NELLORE DISTRICT

89-

4838-Q- Sri NALLAPAREDDI SREENIVASUL REDDI:- Will the Minister for Labour, Employment and Housing be pleased to state:

(a) whether the District Collector, Nellore has received representations from the MLA., Kovur, Nellore District in 1991 for construction of pucca houses to the Girijans in the following cyclone - Prone villages of Nellore district:-

(1) Chandramoulinagar-Girijan colony of Padugupadu
(2) Pellakurnagar Colony of Kovur.
(3) Kesavanagar Girijan Colony in Kovur Panchayat.
(4) Maneguntapadu
(5) South Girijan Colony of Kodavalur.
(6) Ramachandrapuram Girijan Colony of Dampur
(7) Dinne.
(8) Vuchaguntapalem
(9) Peyyelapalem
(10) NSR Girijan Colony of Regadichelika.
(11) Panchedu
(12) Kalayakalgollu; and

(b) when will pucca houses be constructed to the Girijans in the above places of Nellore District?

89-

4838-A- (a) Yes, Sir.

(b) The construction of the above non-sanctioned colonies would be considered if they are proposed by the M.L.A. concerned from out of his allocated quota being given to him every year in Nellore District.

**CHILDREN's HOME AT KOTA**

90-

3897-Q- Sri NALLAPAREDDI SREENIVASUL REDDI:- Will the Minister for Women's Development and Child Welfare be pleased to state:

(a) the estimated cost of construction of buildings for the Government Children's Home at Kota (Headquarters of Model Mandal) in Nellore District; and

(b) when the said work will be started and completed?

90-

3897-A-(a) The estimated cost of construction of Children's Home at Kota (Headquarters of Model Mandal) in Nellore District is Rs. 6.00 lakhs.

(b) The District Collector, Nellore handedover the said work to the Executive Engineer, District Scheduled Caste Services Cooperative Society, Nellore on 8.2.1991 and the construction of Children's Home building at Kota is in progress and completed upto roof level.

**SELECTION OF TEACHERS BY TIRUPATHI MUNICIPALITY COMMITTEE**

91-

1771-Q- Sri M. RAMI REDDY:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that the Tirupati Municipality Panel Committee has appointed 18 teachers on 12th December, 1988;

(b) if so, the criteria adopted in selecting the teachers;

(c) whether it is also a fact that persons who scored low marks have been appointed; and

(d) if so, the reasons therefor?

91-

1771-A-(a) The following four candidates were appointed during December 1988 from the panel prepared on 30.12.87.

1. Smt. K. Balamma.
2. Smt. K. Sreedevi.
3. Smt. P. Santhamma.
4. Smt. A. Jayalakshmi.

(b) written and Oral examinations were conducted. The candidates who scored highest marks in written and oral exams were selected.

(c) Does not arise.

(d) Does not arise.

**FILLING UP OF VACANT POSTS OF TEACHERS**

92-

4194-Q- Sri D. SIVARAMA RAJU:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether any action taken by the Government to fill up the

vacant posts of teacher in the Municipalities and Municipal Corporations in the State; and

(b) if not, the reasons therefor?

92-

4194-A-(a) Yes, Sir. Instructions have been issued to all Municipalities to fill up the vacant post of teachers.

Detailed instructions have been issued to Municipalities indicating the procedure to be followed in filling up of teachers posts. Similar instructions are being issued to the Municipal Corporations also.

(b) Does not arise.

**CONSTRUCTION OF BRIDGE IN BADDAM YELLAREDDY NAGAR**

93-

4655-Q- Sarvasri N. RAGHAVA REDDY, B. VENKATESWARA RAO, D. RAJAGOPAL and P. RAMAIAH:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that the Government have sanctioned a bridge under Environmental Improvement Scheme to the low lying colony areas of Baddam Yellareddy Nagar (Rayanicheruvu) in Siricilla Municipality of Karimnagar District;

(b) whether it is also a fact that two more Colonies have come adjacent to the above Colony;

(c) the progress of the above scheme and when the scheme will be completed; and

(d) whether the above scheme will be extended to the adjacent colonies also?

93-

4655-A-(a) No, Sir.

(b) Yes, Sir.

(c) Does not arise.

(d) Does not arise.

**ALLEGATIONS AGAINST MUNICIPAL CHAIRMAN, GUDIVADA**

94-

4799-Q- Sarvasri P. VENKATESWARA RAO, M. RATNA BOSE and K. BHASKARA RAO:- Will the Minister for Municipal Administration be pleased to state:

(a) whether it is a fact that a number of allegations of corruption against the Gudivada Municipality and the Municipal Chairman have been received since 1987;

(b) if so, whether any enquiry has been conducted into these allegations; and

(c) if so, the action taken against the Municipality and the Municipal Chairman after the enquiry?

94-

4799-A-(a) Certain allegations have been made against the Municipal Chairman, Gudivada during 1989 and 1990 by certain Municipal Councillors.

(b) Yes, Sir.

(c) The matter is under consideration of Government.

## INCLUSION OF CONTIGUOUS VILLAGES IN KANDUKUR MUNICIPALITY

95-

2070-Q-Sarvasri M. MAHEEDHAR REDDY AND G. ATCHUTA KUMAR:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that some contiguous villages were added to Kandukur Municipality in Prakasam District to make it viable when it was formed in 1980;

(b) if so, the number of villages included in the said Municipality; and

(c) whether it is also a fact that the voters in the said villages have participated in the Kandukur Mandal Elections; if so, the reasons therefor and the steps proposed to rectify the same?

95-

2070-A-(a) Yes, Sir. It is a fact that some contiguous villages were included in Kandukur Municipality when it was constituted in the year 1989.

(b) 1. Kandukur Town and Rural.
2. Anandapuram.
3. Mahadevapuram.

(c) The voters of the 3 villages (viz) Anandapuram, Mahadevapuram, Kandukur (Rural Urban) have participated in Mandal Praja Parishad elections which took place on 11-3-1987. The Kandukur Municipality was notified with effect from 25-3-1987 i.e., after the conduct of Mandal Praja Parishad elections.

## VIJAYA POULTRY AT KARAPA VILLAGAE IN EAST GODAVARI DISTRICT

96-

4313-Q-Sri CH. RAMACHANDRA RAO:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that the Government have accorded permission to set up Vijaya Poultry at Karapa Village in East Godavari District which was refused by the Village Panchayat by a resolution in 1988; and

(b) if so, the grounds on which the said permission was granted?

96-

4313-A-(a) Yes, Sir.

(b) Aggrieved by the refusal of the Karapa Gram Panchayat the Manager, M/s. Vijaya Poultry Farm, Cuddapah has submitted revision petition to the Government under section 232 of the A.P. Gram Panchayats Act, 1964. After obtaining the remarks from the District Collector, Kakinada, the Government have given opportunity to the parties concerned and heard the case on 19-11-90. After

perusing the written arguments and examining the revision petition filed by revision petitioner and also the counter filed by the Sarpanch, Karapa Gram Panchayat, Government considered that when the Collector has permitted for establishment of feed mixing plant with 15 H.P. motor by the revision petitioner, it is not appropriate to deny the establishment of poultry farms which was given clearance by all the concerned Departments prescribed under section 125 of the Act. Therefore the Government found no merits in the contentions put-forth by the Gram Panchayat, Karapa and have permitted the Revision petitioner to set up and construct the poultry complex and feed mixing plant and also directed the revision petitioner to pay the prescribed fees to the Gram Panchayat and issued orders in G.O.Rt.No.1833 PR&RD (Pts.III) Department, dt.30-11-90. Against these orders Sri K. Chandra Rao and 11 others Residents of Karapa village have filed W.P.No.17244/90 in the A.P. High Court. As such this issue is pending in the Court.

STAY ON ACQUISITION OF PRIVATE LAND FOR MARKET AT KOTA IN NELLORE DISTRICT

97-

4379-Q-Sri NALLAPAREDDI SREENIVASUL REDDI:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether stay has been granted by the Panchayat Raj Department of the State Government, for acquiring Private land at Kota (Head Quarter's of Model Mandal) in Nellore District for construction of Market by the Kota Gram Panchayat in Nellore District; and

(b) when will the stay orders be vacated and Gram Panchayat Market constructed at Kota, Nellore District?

97-

4379-A-(a) No, Sir.

(b) Does not arise. The proposal of the District Collector, Nellore was negatived as the land to be acquired belongs to a poor ryot.

ENHANCEMENT OF PENSION

98-

4807-Q- Sri CH. RAMACHANDRA RAO:- Will the Minister for Panchayat Raj be pleased to state:

(a) whether it is a fact that Sri K. Satchidanandam, Retired Medical Officer and 4 others who were originally sanctioned pension in Zilla Praja Parishad, Nellore are drawing their pensions at Zilla Praja Parishad, Ranga Reddy District;

(b) whether it is also a that the Government have recently enhanced the minimum pension Rs. 370/- vide G.O. Ms.No. 75, Fin. & Plg., dt. 7-3-1990;

(c) whether it is also a fact that the District Development

Officer, Zilla Praja Parishad, Nellore refused to issue revised Pension Payment Orders to the Pensioners drawing pension in Ranga Reddy District, if so, the remarks therefor; and

(d) whether the Government will issue instructions to the District Development Officers, Zilla Praja Parishad, Nellore to sanction revised pension and intimate the same to District Development Officer, Zilla Praja Parishad, Ranga Reddy District, Hyderabad?

98-

4807-A-(a) Yes, Sir.

(b) Yes, Sir.

(c) No, Sir. Orders were issued in G.O.Ms.No. 75, Fin. & Plg. (Fin.Wing.Pen.I) Department, dt. 7-3-90 sanctioning the enchancement of consolidated pension by merging relief as on 1-1-1986 with basic pension and to sanction of dearness relief in the statements from 1-7-1986 and raise the minimum pension to Rs. 370/- per month. It was also ordered for payment of dearness relief from 1-12-89.

In pursuance of the above orders, sanction was accorded for the payment of consolidated pension of Rs. 370/- and dearness relief at 34% with effect from 1-12-89 to Sri K. Satchidanandam, P.P.O. 82, Retired Medical Officer, L.F. Dispensary, Golladona, Nellore District along with 5 others in District Development Officer, Zilla Praja Parishad, Nellore Proc.No.Rc.No. C2/2501/90, dt. 17-5-91. The District Development Officer, Zilla Praja Parishad Nellore has requested the District Development Officer, Zilla Praja Parishad, Ranga Reddy District to pay pension to Sri K. Satchidanandam, at the revised rates as ordered in the said proceedings. he has further stated that payment could not be made by the District Development Officer, Zilla Praja Parishad, Ranga Reddy District as the Pension Payment Orders of the above individual were lost in transit by postal authorities and the matter is under correspondence with the postal authorities. Meanwhile the District Development Officer, Zilla Praja Parishad, Ranga Reddy District was requested to effect payment based on the orders issued by the District Development Officer, Nellore in his proceedings dt. 17-5-1991 and to intimate the persons to attend the Zilla Praja Parishad Office, Nellore with relevant particulars for the preparation of duplicate Pension Payment Orders. The duplicate Pension Payment Orders will be sent to the District Development Officer, Zilla Praja Parishad, Ranga Reddy District when he attends the Zilla Praja Parishad Office, Nellore.

(d) Does not arise, since orders have been issued by the District Development Officer, Zilla Praja Parishad, Nellore revising the pension.

ADVISORY COMMITTEE FOR BIO-TECHNOLOGICAL INDUSTRIES

99-

3707-Q-Sarvasri C. NARSI REDDY AND D. SIVARAMA RAJU:- Will

the Minister for Major Industries be pleased to state:

(a) whether the Government have set-up an Advisory Committee to explore new areas to set-up bio-technological industries in the State;

(b) the names of members of the Committee and the subjects that they are referred to them; and

(c) the time by which they are expected to present their report?

99-

3707-A-(a) No, Sir.

(b) & (c) Does not arise.

NON-SUPPLY OF DIESEL BY CIVIL SUPPLIES DEPARTMENT

100-

4261-Q-Sarvasri P.V. KRISHNA RAO AND P. ASHOK GAJAPATHI RAJU:- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether it is a fact that the State Civil Supplies Department has informed the Industries Department that they will not get diesel for their captive generation; and

(b) if so, the steps taken by the Government in this regard?

100-

4261-A-(a) No, Sir.

(b) Does not arise.

FACTORY FOR MANUFACTURE OF OIL FROM BRAN

101-

4628-Q-Sri CH. RAMACHANDRA RAO:- Will the Minister for Major Industries be pleased to state:

(a) whether there is any proposal to start a Factory to manufacture oil from bran on the surrounding areas of Kakinada; and

(b) if so, the particulars thereof?

101-

4628-A-(a) No, Sir.

(b) Does not arise.

RECONSTITUTION OF REVENUE VILLAGES IN METPALLI CONSTITUENCY

102-

2891-Q-Sri CH. VIDYASAGAR RAO:- Will the Minister for Revenue be pleased to state:

(a) whether it is a fact that the revenue authorities have failed to reconstitute the revenue village to the rehabilitated villages in Metpalli Constituency of Karimnagar District; and

(b) if so, the details of the villages which are rehabilitated in Metpalli constituency from Nizamabad District and the renamed village lists and details of the funds pertaining to the erstwhile corresponding Gram Panchayats and temples?

102-

2891-A-(a) and (b) The Commissioner of Land Revenue has issued a preliminary notification on 18.9.89 for constituting seven revenue villages, namely (1) Magdi (2) Gadlapalli (3) Komanpalli (4) Motinagar (5) Narkuda (6) Sangam-Srirampur and (7) Bordipur. After issue of final notification, the villages will be constituted as Gram Panchayats for the purpose of providing funds by Panchayat Raj and Rural Development Department. The Commissioner of Land Revenue is being instructed to expedite action for issue of final notification.

## NAMING OF KURNOOL DISTRICT AS SANJEEVAIAH DISTRICT

103-

4685-Q- Sri B. VEDAVYAS:- Will the Minister for Revenue be pleased to state:

whether there is any proposal to name the Kurnool District as Sanjeevaiah District?

103-

4685-A- No, Sir.

## FORMATION OF CHERLOPALEM REVENUE VILLAGE

104-

4851-Q- Sri NALLAPAREDDI SREENIVASUL REDDI:- Will the Minister for Revenue be pleased to state:

(a) whether the Principal Secretary to Government of Andhra Pradesh, Revenue Department has received a representation from the M.L.A., Kovur, [illegible] District in 1991 for bifurcating Vegur revenue village in Kovur Mandal of Nellore District and formation of Cherlopalem revenue village for public convenience. and

(b) if so, the action taken thereon?

104-

4851-A-(a) Yes, Sir

(b) A copy of the representation dated 11.4.1991 was sent to the Commissioner of Land Revenue for taking necessary action under the A.P. Districts (Formation) Act, 1974 and the rules framed thereunder as he is the Competent Authority under the statute so far as formation or amalgamation of Revenue villages is concerned. The Government in their letter No.34915/Mandals.I/91-2, dated 26.4.91 also informed the M.L.A. of the above position. The Commissioner of Land Revenue is taking further action in consultation with the Collector, Nellore.

## PASSENGER SHELTERS IN CERTAIN PLACES OF NELLORE

105-

3891-Q- Sri NALLAPAREDDI SREENIVASUL REDDI:- Will the Minister for Transport be pleased to state:

(a) the estimated cost of construction of passengers' shelters by the Andhra Pradesh State Road Transport Corporation in each one of the following places in Nellore District.

(1) Inamadugu (2) Leguntapadu (3)Modagunna (4) Vegur (5) Mudivarthi (6) Parlapalli (7) Dampurvavilla Junction (8) Vutukur (9) Ramatheertham (10) Lakshmipuram (11) Ponnapudi Peddapattapupalam (12) Bhadrachalam (13) Chowkacherla (14) Talamanchi-Dameguntta Junction (15) Basavayapalem (16) Gundalammapalem (17) Kammapalem (18) Kalayakagollu (19) Jonnawada (20) Duvvuru (21) Siddipuram (22) Gandhijanasangham (23) Vangallu (24) Marripadu (25) Padmanabhasatram; and

(b) the time by which they will be completed?

105-

3891-A-(a) and (b) As a policy matter, the Andhra Pradesh State Road Transport Corporation considers the construction of bus passenger shelters only at the villages whose Panchayats are prepared to participate both organisationally and financially in construction. The Corporation makes outright grant of Rs. 30,000/-, Rs. 20,000/- and Rs. 10,000/- depending upon the population of the village and grade of panchayat of the village seeking a passenger shelter at any place in their jurisdiction under the following conditions, namely:

(1) The village panchayats will have to provide the land which will become the property of the Corporation.

(2) The Panchayat will have to take responsibility of construction of Bus Shelters according to design provided by the Corporation.

(3) Up keep of the shelter will be the responsibility of the Panchayat.

(4) Any amount of money required for construction over and above the grant of the Corporation will have to be borne by the Panchayats.

For the present the Corporation has not received any proposals from Panchayats for construction of Bus Passenger Shelters at the places shown in the L.A.Q. Corporation will consider the construction of Bus Passenger Shelter at these places, only on receipt of request from Panchayats subject to the financial position of the Corporation.

## IRREGULARITIES BY THE FORMER DIRECTOR, LOCAL FUND AUDIT

106-

2951-Q- Sarvasri N. CHANDRABABU NAIDU and L.B. DUKKU:- Will the Minister for Finance be placed to state:

(a) whether it is a fact that the A.C.B. in its report dated 24.6.1989 have pointed out several irregularities and corrupt practices indulged in by the former Director, Local Fund Audit;

(b) whether it is also a fact that the said officer has retired from service on 31.3.1990; and

(c) whether any action taken against the said officer while he was in service; if not, the reasons therefor?

106-
2951-A-(a) No report is received from Anti-corruption Bureau.

(b) Yes, Sir.

(c) The question of taking action does not arise in the absence of any report from Anti-corruption Bureau.

**NEW BRANCHES OF PAY AND ACCOUNTS OFFICE**

107-
4707-Q-Sarvasri S. VENKATESWARA RAO, G. RAMA RAO, V. SIVARAMAKRISHNA RAO, P. SUDHEER KUMAR, S. PITCHI REDDY, K.E. KRISHNA MURTHY and CH. GOVARDHANA REDDY:- Will the Minister for Finance be pleased to state:

(a) whether there is any proposal to set-up new branches of the Pay and Accounts Office in twin cities; and

(b) if so, the time by which they are likely to be set-up?

107-
4707-A-(a) Yes, Sir.

(b) This may take time as it will depend on the location of buildings and working out staff requirement.

**IRRIGATION WELLS UNDER CRUCIAL BALANCING INVESTMENT**

108-
3027-Q- Sri D. CHINAMALLAIAH:- Will the Minister for Rural Development and Rural Water Supply be pleased to state:

(a) the number of irrigation wells taken up under crucial Balancing Investment. 50% programme during 1989-90 by the Chief Planning Officer of District Rural Development Agency in Karimnagar District;

(b) whether it is a fact that on account of the failure to pay the money after the work order, several poor Harijans, backward class could not pay wages and fix the rings to the wells;

(c) whether it is also a fact several wells have collapsed due to this; and

(d) if so, the action taken by the Government in this regard?

108-
3027-A-(a) Sir, 864 upto 15.4.1990.

(b) 353 C.I. wells have been cleared for payment out of 864 C.I. wells grounded by cut-off date i.e., 15.4.1990.

(c) No, Sir.

(d) Does not arise.

**DEPUTATION OF PROJECT DIRECTORS TO FOREIGN COUNTRIES**

109-
3760-Q- Sarvasri G.S.S.SIVAJI and K. YERRANNAIDU:- Will the Minister for Rural Development and Rural Water Supply be pleased to state:

(a) whether Government is deputing the Project Directors working in the District Rural Development Authority (District Rural Development Agency) to foreign countries to make a study on the Urban Development, if so, the basis on which they are being sent;

(b) whether it is fact that the Executive Director of S.C. Corporation in Srikakulam District was deputed abroad during 1987-88 because he is a relative of a higher official in Panchayat Raj Department though he has not worked in Urban Development Authority; and

(c) if so, the expenditure incurred for his foreign tour and the action taken against the persons for sponsoring an ineligible persons?

109-

3760-A-(a) No, Sir. Officers who are working as Project Directors, District Rural Development Agencies, are being sent abroad for training/study in rural development and allied subjects. They are not being sent for study on urban development.

(b) Sri D.S.K. Kanakasundara Rao was recommended for training abroad to Burmingham, U.K., under Planning and Management of Rural Development Programme when he was working as Project Director, District Rural Development Agency, East Godavari District. By the time he left for abroad he was transferred as Executive Director, S.C. Corporation, Srikakulam. Presently, he is working as Project Director, District Rural Development Agency, Vizianagaram District.

(c) The expenditure incurred for foreign tour was borne by the sponsoring Country i.e., Government of U.K.

**MILK BOOTH IN M.L.A.'s COLONY BANJARA HILLS**

110-

4927-Q- Sri NALLAPAREDDI SREENIVASUL REDDI:- Will the Minister for Animal Husbandry and Dairy Development be pleased to state:

(a) whether there is any proposal to start a Milk Booth in MLA's Colony, Road No. 12, Banjara Hills, Hyderabad by the A.P. State Dairy Cooperative Federation for the benefit of the families of the MLA's and other People's representatives; and

(b) if so, when will the proposal materialise?

110-

4927-A-(a) There is a milk booth already at a distance of about 500 yards from the MLA's Colony in Banjara Hills. It is not feasible to open another booth in the Colony.

(b) Does not arise.

A.V.G. KRISHNAMURTHY,
Secretary to Legislature.

సభా కార్యక్రమము

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:– అధ్యక్షా, అనంతపురం జిల్లా రైతు సోదర పోరాట కమిటీ ఆధ్వర్యాన – అనంతపురంలో తీవ్రమయిన కరువు వచ్చింది, విత్తనాలు వేస్తే మొలకలు వచ్చి ఎండిపోతున్నాయనీ దాని వల్ల విపరీతమయిన కరువు పరిస్థితులు వచ్చినా ప్రభుత్వం స్పందించడం లేదని కాబట్టి అనంతపురం జిల్లా నుంచి రైతు ప్రతినిధులు వచ్చి శాంతి యుతంగా సెక్రటేరియట్ వద్ద నిరాహార దీక్ష ప్రారంభిస్తుంటే నిన్నటి రోజున పోలీసులు వెళ్ళి విపరీతమయిన లాఠీ ఛార్జీ చేసారు. సుమారు 69 మందిని అరెస్టు చేసారు. 10 మందికి గాయాలు తగిలాయి. ఇతర ప్రాంతాలలో పోలీసులు వీరిని నిర్బంధించడం జరిగింది. వారిని సాయంత్రం విడుదలచేయడం జరిగింది. ఆ జిల్లాకు తుంగభద్ర నుంచి 10 టి.ఎం.సిల నీళ్ళు ఇవ్వవలసి ఉంది. ఇంతవరకూ 10 టి.ఎం.సి.ల నీరు ఇవ్వడం లేదు. వెంటనే వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వ దృష్టికి తీసుకురావాలని నిరాహార దీక్షకు పూను కున్నారు. కరువు పరిస్థితులు ఏర్పడినప్పుడు అక్కడున్న కోఆపరేటివ్ సొసైటీ లోన్సు అన్నీ కూడా మాఫీ చేయాలని రైతులు కోరారు. మంచినీటి సమస్య, ఇతర సమస్యలుకూడా తీర్చాలని న్యాయమైన కోర్కెలు కోరడానికి రైతులు వచ్చి నిరాహార దీక్ష చేస్తుంటే దారుణంగా వారిపై లాఠీ ఛార్జీ చేయడం జరిగింది. ఏ ఒక్క మంత్రి కూడా వెళ్ళి వారిని పరామర్శించిన పాపాన పోలేదు. స్థానిక మంత్రిగారు తెలుగుదేశం ప్రభుత్వం పరిపాలించిన కాలంలో రైతులను తీసుకుని వెళ్ళి రు. 10 వేలు మాఫీ చేయాలని, రుణాలను ఎత్తి వేయాలని పెద్దఎత్తున నిరాహార దీక్షలు చేసారు. ఇప్పుడు వారు మంత్రిగారు అయి ఉండీ కనీసం వారిని పరామర్శించడానికి వెళ్ళలేదు. వారిపైన లాఠీ ఛార్జీ చేసారు. ఈ హోం మంత్రిగారు వాళ్ళ గురించి ఏమి ప్రకటన చేస్తారు? వారిని ఈ కరువు పరిస్థితులలో రైతులను ఆదుకోవడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? వారు స్పష్టంగా చెప్పాలని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నోట్ చేసుకొని తరువాత చెబుతారా? లేక ఇప్పుడే ఏమయినా సమాచారం ఉందా? మైసూరారెడ్డిగారూ చెపుతారా?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– రైతుల పట్ల మాకు కూడా సదభిప్రాయం ఉంది. నేను కూడా రైతు కుటుంబం నుంచి వచ్చిన వాడినే. వారి సమస్యలు పరిష్కరించాలి అన్నది కూడా ఈ ప్రభుత్వం యొక్క ధ్యేయం. గుంతకల్ నుంచి 29.8.91న కొందరు రైతులు వచ్చారు. అలాగే అనంతపురం నుంచి కూడా వచ్చారు. వీరు తెలుగుతల్లి విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేస్తూ రోడ్డు మీద కూర్చుని ఉన్నందున ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడంతో వారిని ప్రివెంటివ్ యాక్ట్ సెక్షన్ 150 క్రింద అరెస్టు చేసారు మరలా బెయిల్ మీద రిలీజ్ చేసారు. విఠల్‌రెడ్డిగారు మాట్లాడుతూ వారిని ఎన్నెన్నో చిత్రహింసలూ, బాధలూ పెట్టారని అన్నారు – 69 మందిని అరెస్టు చేసారన్నారు. నేను మీకు ఫోటోను కూడా సబ్మిట్ చేస్తున్నాను. వాటిని చూసి మీరే పరిశీలించండి. వారిపైన లాఠీ ఛార్జీ చేయలేదు. వారిని 150 సెక్షన్ క్రింద మళ్ళీ రిలీజ్ చేయడం జరిగింది. వారిని వాహనాలలో కూడా ఎక్కించడం జరిగింది. ఫోటోలను చూడండి

(ఫోటోలను ఉపసభాపతికి అందజేశారు)

శ్రీ కె. విద్యాధరరావు:- ఆ జిల్లాకు సంబంధించి ఇద్దరు మంత్రులున్నారు. ఏ ఒక్కరయినా వెళ్ళి చూసిన పాపాన పోలేదు.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- అధ్యక్షా, మీరేదయినాఒక సమస్యను చెప్పి దానికి జవాబు ఇప్పించమంటున్నారు. మాకు జవాబు చెప్పవలసిన అవసరం లేదు. జీరో అవర్‌లో మీ దృష్టికి ఏదయినా ఒక సమస్యను తెచ్చినప్పుడు దానిని మేము నోట్ చేసుకుని తరువాత సమాధానం చెప్పవచ్చు. రైతులు ఆందోళన చేస్తున్నది కాక వారి సమస్యలన్నీ పరిష్కరించాలి అంటే కాదు. ఒక సమస్యను లేవదీసి మీ దృష్టికి తెచ్చిన తరువాత మేము కూడా దానికి సమాధానం చెబుతాము. కానీ 2, 3 సమస్యలను మిళితం చేసి ఇక్కడే సమాధానం చెప్పమంటే అది సాధ్యమా?..మీరే ఆలోచన చేయండి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- నారాయణరెడ్డి గారికి దెబ్బలు తగిలాయి.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- డిస్కషన్‌కు ఎలౌ చేయడం భావ్యం కాదు.

శ్రీ కె. విద్యాధరరావు:- కనీసం వారు వెళ్ళి చూచారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304 నిబంధన క్రింద నోటీసు ఇచ్చారు. అది ఉంది. దానిలో డిస్కస్ చేయవచ్చు. వదలేయండి.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- మూడు రోజుల నుంచీ రైతులు ధర్నా చేస్తున్నారు.

Mr Deputy Speaker:- Discussion is not possible on that now. There is a 304 under that subject. You can have discussion on that and not now.

11.00 ఉ. శ్రీ జి. నాగిరెడ్డి:- అనంతపురం జిల్లా ఈ సంవత్సరం కూడా తీవ్ర దుర్భిక్షానికి గురిఅయిన సందర్భంలో రైతులు అక్కడి నుండి ఇక్కడకు వచ్చి వారి న్యాయమైన కోర్కెల సాధన కోసం నిరాహార దీక్ష చేస్తూవుంటే వాళ్ళను అరెస్టు చేయడం జరిగింది.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- విఠల్‌రెడ్డిగారు సభ దృష్టికి తెచ్చారు. నేను చెప్పాను. నేను చెప్పవలసిన అవసరం కూడా లేదు. మళ్ళీ రెయిజ్ చేయిస్తున్నారు. ఆ ఫోటోలు కూడా పంపించాను. లాఠీ ఛార్జి జరగలేదు.

శ్రీ జి. నాగిరెడ్డి:- లాఠీ ఛార్జి జరిగింది.

(అంతరాయం)

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- నేను ఫోటోలు పంపిస్తాను. చూడండి. మరల వాని మీద డిస్కషన్‌కు అలౌ చేస్తున్నారు.

శ్రీ జి· నాగిరెడ్డి:- డిస్కషన్ కాదండి· మేము కూడా ఫోటోలు పంపిస్తున్నాము చూడండి·

(ఫోటోలు పంపించారు)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారి పార్టీ తరపున జీరో అవర్‌లో మెన్షన్ చేసే అధికారం వారికి వున్నది· సేమ్ సబ్జెక్ట్ ఆయనే మెన్షన్ చేస్తే నేను ముందే జవాబు ఇవ్వాలని చెప్పండి మీరు ఆబ్జెక్ట్ చేయనవసరం లేదు·

శ్రీ జి· నాగిరెడ్డి:- హోమ్ మంత్రిగారు లాఠీఛార్జి జరగలేదన్నారు· ఇంతక ముందు కూడా రెండు, మూడు సందర్భాలలో లాఠీఛార్జి జరగలేదని హోమ్ మినిస్టర్‌గారు అబద్ధం చెబుతున్నారు· ఈ ప్రభుత్వం రైతుల విషయాలను ఏ మాత్రం పట్టించుకోవడం లేదు· దాదాపు ఈ సభలో వున్న సభ్యులందరు కూడా రైతు కుటుంబాల నుంచి వచ్చిన వారే· కానీ రైతుకు మాత్రం ఈ ప్రభుత్వం ఏమీ చేయకపోగా రైతును నిర్వీర్యుడిని, నిరా మయుడిని చేస్తోంది· నిర్వేదనకు గురి చేస్తోంది· రైతు మీద లాఠీ ఝుళిపిస్తోంది· అరెస్ట్ చేస్తోంది· రైతును కాల్చి పారేస్తున్నారు· ఈ పరిస్థితులలో రైతుల న్యాయమైన కోర్కెలు ఏ మాత్రం పట్టించుకోకపోగా రిట్రాస్పెక్టివ్ ఎఫెక్ట్ జి·ఓ·లను సృష్టించి కోటీశ్వరులకు, గుత్త పెట్టుబడిదారులకు మేలు చేస్తున్నది· అనంతపురం జిల్లా రైతులు అడుగుతున్న రు· 10 వేల రుణాలను పూర్తిగా రద్దు చేయాలి· క్రొత్తగా రుణాలను రు· 10 వేల వరకు వడ్డీ లేకుండా యివ్వాలి· విద్యుత్ సక్రమంగా సరఫరా చేయాలి· అదనంగా 10 టి·ఎం·సి·ల నీరును అనంతపురం జిల్లాకు యివ్వాలి·· గిట్టుబాటు ధరలు ఇవ్వాలి· అంతేగాకుండా వెంటనే అనంతపురం జిల్లాను కరువు జిల్లాగా ప్రకటించి, చిన్నకారు, పెద్దకారు రైతులనే వివక్షతను పూర్తిగా తీసివేయాలని ఈ డిమాండ్‌లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాను· దీనికి వ్యవసాయ మంత్రిగారు సమాధానం ఇస్తే చాలా బాగుంటుంది·

Mr. Deputy Speaker:- The Revenue Minister and the Agriclture Minister may note the points. If they want to give reply, I have no objection.

శ్రీ బి· వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, హోమ్ మంత్రిగారు చెప్పినట్లు రాష్ట్రంలో ఏ ప్రభుత్వం అధికారంలో వున్నా జరిగిన ఘటనలన్నీ మంత్రిగారు స్వయంగా పరిశీలించి జీరో అవర్‌లో కూడా తమ నోటీసుకు వచ్చినప్పుడు వారు చదవడమే గాకుండా మేము చెప్పినది కూడా కొంచెము శ్రద్ధగా విని కనీసం పరిశీలిస్తామని అయినా అనాలి· మేము అవాస్తవాలు చెప్పడం లేదు· ఇప్పుడు నేను కూడా అలాంటి ఘటనే ఒకటి చెబుతాను· మేము సభ ద్వారా గత రెండురోజుల నుంచీ విద్యాశాఖ మంత్రిగారికి చెబుతున్నాము· సభకూడా ఒక డైరెక్షన్ యిచ్చింది· విద్యాశాఖ మంత్రిగారి కుటుంబం అంతా విద్యావంతులే కాబట్టి వారు ఆలోచించాలి· దాదాపు ఆరు వేల మంది క్వాలిఫైడ్ టీచర్స్ 5 నెలల నుంచీ ఆందోళన చేస్తున్నారు· నిన్న వీళ్ళు విద్యా శాఖమంత్రి ఇంటికి, స్పీకర్ ఇంటికి వెళ్ళి తిరిగి వచ్చి నగ్న ప్రదర్శన - చొక్కాలు విడిచి బుద్ధ విగ్రహం దగ్గర ఫుట్‌పాత్ మీద కూర్చున్నారు

రాస్తారోకో చేయలేము. ఇదే సందర్భంలో దళితులు కూడా అక్కడ సత్యాగ్రహం చేయడానికి వస్తున్నారనే పేరుతో అక్కడ కూర్చున్న వాళ్ళను దారుణంగా కొట్టి స్వరూపరాణి అనే దళిత అమ్మాయిని దారుణంగా ఈడిస్తే చీర వూడిపోయింది. కేవలం లంగా మాత్రం మిగిల్చిరి. అలా వివస్త్రను చేసే పద్ధతులలో దారుణంగా ఈడ్చారు. కొట్టారు. సిహెచ్. వెంకటేశ్వరరావు ఖమ్మం జిల్లాకి మర్మావయాల మీద దెబ్బ తగిలింది. మిగిలిన ముగ్గురు సోమశేఖర్, చంద్రశేఖర్, జగ్గయ్య వీరిని దారుణంగా కొట్టారు. మేము వెళ్ళి చూసి వచ్చాము. పోలీసులు ఇచ్చిన రిపోర్ట్ మీద ఇది కూడా కాదని మంత్రిగారు చెప్పవచ్చు. దెబ్బలు తగిలి స్పృహలేని స్థితిలో వున్న వాళ్ళను వ్యాన్‌లో ఎక్కించడానికిపోతే విద్యార్థులంతా కదలనీయమని చెప్పిన తరువాత మానవత్వం వున్న ఒక డ్రైవర్, ఒక కానిస్టేబుల్ వాళ్ళను హాస్పటల్‌కు తీసుకువెళ్ళారు. ఇది యథార్థమైన విషయం. ఈ రకంగా వ్యతిరేకించడం న్యాయం కాదు. ఇలాంటి ఘటనలు జరగకుండా జాగ్రత్తగా వుండమని కనీసం హోమ్ శాఖ మంత్రిగారు పోలీసులను మందలించాలని కోరుతున్నాను. విద్యాశాఖ మంత్రిగారు ఇక్కడే వున్నారు. మూడు రోజుల క్రితం తమరు ఒక డైరక్షన్ ఇచ్చారు. ఫ్లోర్ లీడర్స్‌ను, వాళ్ళ ప్రతినిధులను కూర్చోబెట్టి మాట్లాడాలని ఇచ్చిన సొల్యూషన్ సరైనది. వాళ్ళు కోర్టుకు వెళ్ళారన్నారు. అన్ని కాటగరీస్ కోర్టుకు వెళ్ళలేదు. కొంతమంది మాత్రమే వెళ్ళారు విద్యాశాఖ మంత్రిగారు స్పందించి వాళ్ళ లీడర్స్‌ను, ఫ్లోర్ లీడర్స్‌ను కూర్చోబెట్టి ఏదో ఒక దారి కనుగొని ఈ సమస్యను పరిష్కరించాలి. దాదాపు 6, 7 నెలల నుంచీ అక్కడ సత్యాగ్రహం చేస్తున్నారు. ఇంటికి వెళ్ళి ఏమి చేస్తాము. చావో, బ్రతుకో తేల్చుకుందామనే పరిస్థితిలో వున్నారు. వాళ్ళ పరిస్థితి దయనీయంగా వున్నది. ముఖ్యంగా ఆ స్వరూపరాణిని పరిశీలించాలి. దీనిమీద మంత్రిగారు సమాధానం చెప్పాలి. విద్యాశాఖ మంత్రిగారు కూడా తమరు ఇచ్చిన డైరెక్షన్‌ను పాటిస్తారా?

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:- ఇంతకు ముందు చెప్పినట్లు 29.8.91న గం. 1-00 ప్రాంతంలో క్వాలిఫైడ్ టీచర్స్ చొక్కాలు వూడదీసుకొని రోడ్డు మీద కూర్చొని అటు వెళ్ళే ఆర్.టి.సి. బస్సుల మీద రాళ్ళు విసరడం చేస్తూ వుంటే కాగ్నిజబుల్ అఫెన్స్ చేశారని 151వ సెక్షన్ క్రింద అరెస్ట్‌చేసి బేల్ మీద రిలీజ్ చేయడం జరిగింది. వాళ్ళు రోడ్డు మీద కూర్చోలేదు. కాగ్నిజబుల్ అఫెన్స్ చేయలేదన్నారు. వారు కూర్చున్న ఫోటోలు కూడా పంపిస్తున్నాను. వారు చొక్కాలు వూడదీసి రోడ్డు మీద కూర్చున్నారు. మిగతా సమస్యల గురించి విద్యాశాఖ మంత్రిగారిని అడగాలి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మంత్రిగారు సమాధానం చాలా బాధ్యతారహితంగా వున్నది వాళ్ళు చొక్కాలు వూడ తీసుకున్నారు. మరి వారు చీరలు వూడదీస్తారా సార్. ఇది ఏమి పద్ధతి?

(అంతరాయం)

డాక్టర్ ఎం. వి. మైసూరారెడ్డి:- మేము చీరలు వూడదీయలేదు. చొక్కాలు వూడ దీయలేదు. వాళ్ళు చొక్కాలు వూడదీసుకుని కూర్చున్న ఫోటోలను తమరికి పంపిస్తున్నాను

(అంతరాయం)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఇది చాలా దారుణమైన విషయం. హోమ్ మంత్రిగారు అంత నగ్నంగా పోలీసు రిపోర్ట్ చదువుతూ వుంటే.....

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- నేను రిపోర్ట్ చదువలేదు. ఫోటోలు తమరికి పంపిస్తున్నాను. ఆ ఫోటోలు కావలిస్తే ప్రతిపక్షాలకు చూపించండి. నేను బాధ్యతారహితంగా సత్యదూరమయిన మాటలు చెప్పడం లేదు.

(ఫోటోలు పంపడం జరిగింది)

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- పేర్లు చదివి చెప్పాను. దెబ్బలు తగిలిన తరువాత వాళ్లను ఎక్కడికి తీసుకువెళ్లకపోతే ఆ సందర్భంలో కూర్చున్న ఫోటోలు పంపించవచ్చు. హాస్పిటల్‌లో వాళ్ల పేర్లు నమోదుఅయి వున్నాయి. వాళ్ళు హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ పొందు తున్నారు. పత్రికా విలేఖరులు స్పందించి వాళ్ళు కొంచెము గందరగోళం చేస్తారని సూపరింటెండెంట్‌గారు హాస్పిటల్‌లో చేర్చారు. నేను గం. 4-00లకు స్వయంగా వెళ్లి చూసి వచ్చాను. వాళ్లకు దెబ్బలు తగిలాయి. అందుకని మంత్రిగారి నిర్ణయానికే వదిలి వేస్తున్నాను.

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- ఫోటోలు పంపించిన తరువాత కూడా పెద్దవారు ఇలా మాట్లాడితే ఎలా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- విద్యాశాఖ మంత్రిగారు ఏమి చెబుతారు 10 రోజుల నాడు డైరెక్షన్ ఇస్తే మీటింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. హోమ్ మంత్రిగారు సమాధానం చెబితే దానితో తమరు సంతృప్తిపడితే బాగుండదు. దెబ్బలు తిన్నవారు హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. తమరు వెళ్లి వాళ్లను చూడండి. సివియర్‌గా గాయాలు అయ్యాయి. ఫ్రాక్చర్స్ అయ్యాయి. నగ్న ప్రదర్శన చేసినారంటే వాస్తవం ఒప్పుకుంటాము వాళ్లకు 11-10 వాళ్లే కొట్టుకున్నారా, ఏమిటి ఇది. నగ్న ప్రదర్శన చేశారంటే వాస్తవం అని ఒప్పు కున్నాము. వాళ్లకు వాళ్లే కొట్టుకున్నారా? పోలీసుమీద అభాండం వేస్తున్నారా? లాఠీఛార్జి చేశారా? మీకు తెలుసు. బట్టలు ఊడదీసుకుంటే కాగ్నిజబుల్ అఫెన్స్ ఎలా అవుతుంది?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- బోడేపూడివారు పేవ్‌మెంట్ మీద కూర్చున్నా రన్నారు. నేను వారికి రోడ్డుమీదనే కూర్చున్నారు. ప్రక్కన కూర్చోలేదు. బట్టల్లోనే వున్నారు. అర్ధనగ్న ప్రదర్శన చేశారన్నాను. దానికి వున్నవి లేనివి కల్పించి చెప్పవద్దు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మరి వారిని ఎవరు కొట్టారు? తగిలిన దెబ్బలకు కారణం ఏమిటి?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి - మా ప్రక్కనుండి సాక్ష్యాధారాలు పంపించాను. ఫోటోలు పంపాను. నమ్మకం లేదంటే ఏమి చెప్పాలి?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- మంత్రిగారు దాచే చెబుతున్నారు. నేను ముందే చెప్పాను. చొక్కాలు విప్పుకొని ఊరేగింపుగా వచ్చినమాట వాస్తవం. వాళ్లమీద లాఠీఛార్జి

జరిగిందని చెప్పాను. ఇదంతా నేనే చెప్పాను. మా మాట మీద నమ్మకం లేకపోతే ఎట్లా అని మీరు అంటున్నారు. మా మాట మీద నమ్మకం లేకపోతే విచారించండి. దీనితోపాటు అన్నీ మంత్రిగారు దగ్గరవుండి చేయించారు అని ఆరోపణ చేయడం లేదు. జరిగినదానికి కనీసం పరిశీలించుతామని కూడా అనకుండా చిలకపలుకులు పలికితే లాభంలేదు. దయచేసి....

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:- పెద్దలు అడుగుతున్నారు కాబట్టి పరిశీలించుతాను.

శ్రీ పి.వి. రంగారావు:- అధ్యక్షా, ఈ క్వాలిఫైడ్ టీచర్స్ సమస్య చాలా సున్నిత మైనది. 1985-86, 1986-87, 1987-88, 1988-89 నుండి సుమారు 4, 5 సంవత్సరాలకు అది సంవత్సరం తరువాత సంవత్సరంగా బాధ్యత మోపబడుతున్నది. మేము పేటిషనీని పరిశీలించి తప్పకుండా వారికి ఉద్యోగాలు యిచ్చే అవకాశాన్ని చూడడానికి ప్రయత్నం చేశాము. కానీ, ఈ డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీకి వ్యతిరేకంగా హైకోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు జడ్.పి.పి. అధ్యక్షులు.

శ్రీ ఎ. మాధవరెడ్డి (భోనగిర్):- మంత్రిగారి సమాధానానికి, మేము అడిగిన దానికి సంబంధం లేదు.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నా ప్రశ్న దయతో మంత్రిగారు అర్థం చేసుకోండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- వారిని చెప్పనివ్వండి. తరువాత మాట్లాడండి.

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ఫ్లోర్ లీడర్సును పిలిచి మాట్లాడండి.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వారం రోజులలో పిలుస్తామని చెప్పి యిన్ని రోజులు జాప్యం చేస్తారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- వారిని కంప్లీట్ చేయనివ్వండి. వారిని చెప్పనివ్వకపోతే ఎలా?

శ్రీ పి.వి. రంగారావు:- అధ్యక్షా, చాలా స్పష్టంగా గ్రూప్ లీడర్స్‌తో మాటాడిన తరువాత, ముఖ్యమంత్రి గారితో చర్చించిన తరువాత, అవసరం అయితే క్యాబినెట్‌కు తీసుకు వెళ్ళి ఈ సమస్య పరిష్కారం చేస్తానని, క్వాలిఫైడ్ టీచర్స్ మేము నాలుగున్నర గంటలపాటు చర్చలు జరిపిన తరువాత నిర్ణయం చేశాము. మొదటి విడత చర్చలు విద్యాసాగర్ కార్యదర్శి పాఠశాలల డైరెక్టర్, నేను క్వాలిఫైడ్ టీచర్స్ ప్రతినిధులతో నాలుగున్నర గంటలు చర్చించడం జరిగింది. కొన్ని రోజులు టైమ్ యిచ్చారు. ఆరు సంవత్సరాల నుండి పెండింగ్‌లో వున్న కేసు యిది. కొంత సమయం కావాలని చెప్పారు. చట్టపరమయిన యిబ్బందులు వస్తాయి అని చెప్పడం జరిగింది. వారు అంగీకరించారు. తరువాత ప్రేరేపణ ఎక్కడి నుండి జరిగిందో తెలియదు కానీ, స్పీకర్‌గారు ఆదేశాలు యిచ్చారు. ముందుగా ప్రతిపక్ష నాయకులను పిలిచి సమావేశం ఏర్పాటుచేసి, వారితో చర్చలు జరిపిన తరువాత, నిర్ణయం తీసుకొని తప్పకుండా ఈ సమస్య పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తానని హామీ యిస్తున్నాను.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- నా ముందు ఎగ్రీ అయ్యారు· శాటిస్ఫై అయ్యారు· తరువాత ప్రేరేపించారు అని మాట్లాడారు· మేము ప్రేరేపించలేదు· మంత్రిగారు ప్రేరే పించారేమో నాకు తెలియదు· లీగాలిటీ గురించి, హైకోర్టు గురించి, సుప్రీంకోర్టు గురించి చెప్పి దాటవేయడం పరిపాటి అయింది· స్పీకర్‌గారి ఛాంబర్‌లో ఈరోజు సాయంత్రమే మీటింగ్ పెట్టమనండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నా ఛాంబర్ కాకపోతే, ఫ్లోర్ లీడర్స్‌తో కూర్చోండి·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మీరు డైరెక్షన్ యిచ్చిన తరువాత, మీతో మాట్లాడ కుండా, ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడకుండా, మంత్రిగారు ఏదేదో చేస్తున్నారు· మీరు మంత్రిగారికి డైరెక్షన్ యివ్వండి· ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు పిలిపిస్తే అయిపోతుంది·

శ్రీ ఎన్· చంద్రబాబునాయుడు:- మీ ఛాంబర్‌కు పిలిపించి సమస్య పరిష్కారం చేయించండి·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- ఒక సమస్య మీద ఇద్దరు మంత్రులతో సమాధానం చెప్పించారు· జీరో అవర్ డిస్కషన్‌లో ఎక్కడన్నా యిది వుందా? మీ నోటీసుకు తీసుకువస్తారే కానీ, ఇదెక్కడి సంప్రదాయం? ఎక్కడా లేని సంప్రదాయం యిక్కడ మీరు సృష్టిస్తుంటే ఎట్లా?

శ్రీ కె· విద్యాధరరావు:- స్పీకర్‌గారి ఆదేశాలు పాటించని కారణంగా చర్చకు వచ్చింది· లేకపోతే ఎందుకు వస్తుంది·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- మీరు నోటీస్ యివ్వండి· చర్చించడానికి అభ్యంతరం లేదు· జీరో అవర్ సమస్య లేవనెత్తి మాకు సమాధానం కావాలంటే, మీరూ అదే విధంగా నడిపారా? మీరు కూడా ప్రభుత్వం నడిపారు?

శ్రీ కె· విద్యాధరరావు:- మీరు డైరెక్షన్ యిచ్చారు· ఆ డైరెక్షన్ పాటిస్తే, ఏ గొడవ రాదు కదా? 8 రోజుల నుండి పట్టించుకోకుండా ప్రతిపక్షాల వారితో చర్చించకుండా ఎందుకు అలక్ష్యం చేశారు· ఇప్పుడు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- ఆరోపణ చేయడం లేదు· పాయింట్ అవుట్ చేస్తున్నాను·

శ్రీ డి·కె· సమరసింహా రెడ్డి:- అధ్యక్షా, ఒక్క విషయం మనవి చేస్తాను· It depends on the direction. The direction was given to the Minister to convene a meeting. The direction is there and he will take it up. No time has been stipulated. He will convene the meeting. He says that he will convene the meeting. There ends the matter. They have raised the matter in the Zero Hour. Let another Member raise another issue.

Sri A. Madhava Reddy:- Sir, there should be....a date....

(ఇంటరప్షన్స్)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఎప్పుడు పిలవాలనేది మంత్రిగారి మీద ఆధారపడి ఉంటుంది. It must be left to the Hon. Minister. He cannot dictate the terms to the Hon. Minister.

(Interruption)

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- సమరసింహారెడ్డిగారు చెప్పిన మాటతో నేను ఏకీభవిస్తున్నాను. కానీ ఇటువంటి సందర్భంలో మీటింగులో వచ్చినప్పుడు బాధ్యత కలిగిన మంత్రులు ఉంటే ఇదివరకే నలిగిన విషయం కాబట్టి ఆన్సర్ చేయవలసిన అవసరం వుంది. చేయవచ్చు అన్నారు. ప్రతిదానికి పట్టుపట్టడం నా అభిమతం కాదు. అభిప్రాయం కూడా కాదు. తమద్వారా నా విజ్ఞప్తి ఏమిటంటే, గతంలో చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రామచంద్రారెడ్డిగారు స్పీకర్‌గా ఉండి డైరెక్షన్ యిచ్చి విద్యామంత్రిగారిని పిలిచి చర్చలు జరిపించారు. ఒక సమస్య పరిష్కారం అయింది. అధికార పార్టీలోవున్న మసాల ఈరన్న ఛైర్మన్‌గారు చొరవ తీసుకొని మీటింగ్ ఏర్పాటు చేశారు. కోర్టు లిటిగేషన్
20కాదు ఒక సొల్యూషన్ చేయాలని కోరుతున్నాను. ఆ వే-అవుట్ వెదకాలి అంటే మీ ఒక్కరికే సాధ్యం కాదు, మేము కూడా బాధ్యత తీసుకుంటాము, మాట్లాడుదాము, ప్రతిపక్ష నాయకులతో, వారి ప్రతినిధులతో సమావేశము ఏర్పాటు చేయమని చెప్పాము. ఆనాడు 50 వేల మంది చేశారు. ఆనాడు అందరము బాధ్యత తీసుకుంటే వారు వెనక్కు పోయినారు. అందువల్ల ఏది న్యాయమో, ఏది అన్యాయమో పీస్‌ఫుల్‌గా పరిశీలించాలి. టెక్నికాలిటీస్‌లోకి పోవద్దు. మంత్రిగారు ఏ సందర్భములో ఆ మీటింగును ఏర్పాటు చేస్తారో, ఎప్పుడు ఏర్పాటు చేస్తారో తమరు డైరక్షను యివ్వాలి. తమ ఛాంబరులో ఏర్పాటుచేసినా మాకు అభ్యంతరం లేదు.

శ్రీ పి.వి. రంగారావు:- వీలైనంత త్వరలో ఏర్పాటు చేస్తాను.

శ్రీ ఎ. మాధవరెడ్డి:- వీలైనంత త్వరలో అంటే ఏమన్నట్లు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాధవరెడ్డిగారు, ఏమిటీ దబాయిస్తున్నారు? Please maintain decency.

(Interruptions)

Dr. V. Sivaramakrishna Rao (Badvel):- They cannot dictate terms to the Government.

Mr. Deputy Speaker:- Yes.

Dr. V. Sivaramakrishna Rao:- Let the meeting be convened as per the direction of the Speaker.

(Interruption)

శ్రీ ఎ· మాధవరెడ్డి:– మంత్రిగారి జాగీరు కాదు····

(Interruption)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– రంగారావుగారు, ఫ్లోర్ లీడర్స్‌తో మీటింగు కొంత ఎర్లీగా కన్వీన్ చేయండి· That is all.

శ్రీ వి· జయపాల్:– అధ్యక్షా, రాష్ట్రములో దళితుల పైన దాడులు ముఖ్యంగా చుండూరు యిన్సిడెంట్ తరువాత ఎక్కువ అయినవి· అందుకని ప్రభుత్వం దళితుల రక్షణకు రావలసి వుంది· రంగారెడ్డి జిల్లా, సుంటూరుపల్లిలో, ఆ గ్రామ దళితులు ఎంతో అభిమానముతో పెట్టుకున్న డాక్టరు అంబేద్కర్ విగ్రహాన్ని డామేజ్ చేశారు – కొంత మంది సంఘవిద్రోహ శక్తులు – ఆ విగ్రహం యొక్క చేతులు, కాళ్ళు నరికివేశారు· దానిమీద ఆ ప్రాంతములో ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది· అట్లాగే మహబూబ్‌నగర్ జిల్లాలోని వడ్డేపల్లి మండలములో రాస్తారోకో కార్యక్రమము నిర్వహించిన తరువాత యం·ఆర్·ఓ కు మెమొరాండం సమర్పించిన సందర్భములో కొంతమంది వారిమీద దాడిచేశారు· దీనిని బట్టి చూస్తే దళితుల మీద అక్కసును యీ రకంగా చూపిస్తున్నారు· దోషులను చట్ట ప్రకారము శిక్షించవలసిన బాధ్యత హోం మినిస్టరుగారి మీద వుంది· హరిజనులను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– హోం మినిస్టర్ గారు, అంబేద్కర్ విగ్రహాన్ని డామేజ్ చేశారట··· He is the architect of our Constitution. It is an insult to the Nation itself. View it seriously and take suitable action.

Dr. M.V. Mysoora Reddy:- I have noted it, Sir.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– అధ్యక్షా, చండూరు యిన్సిడెంటు తరువాత రాష్ట్ర వ్యాప్తంగా ఎవర్నైతే దళితులు ఎజిటేట్ చేస్తున్నారో, రాస్తారోకో కార్యక్రమాలు చేస్తున్నారో, వారిమీద దాడులు జరుగుతున్నాయి· That is one incident. Wherever the Dalits are going, they are being assaulted and being attacked. అలాంటివి పునరావృతం గాకుండా చూడమని మంత్రిగారిని కోరు తున్నాము·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– ప్రత్యేకమైనటువంటి నోటీసు ఇవ్వమన్నారి నాకేమి అభ్యంతరం లేదు సమాధానం చెప్పడానికి···

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– వారు ప్రొసెషను తేసుకోడానికి మంత్రిగారికి నోటీసు యివ్వాలా?

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:– వారు ప్రొసెషను తీయడానికి కాదు ···

Mohd. Virasat Rasool Khan:- Sir, the police zulum in Twin Cities is increasing. Unnecessarily, the people are being taken into custody. Did you ever heard that a person

committed a single crimeis booked in several cases? There are hundreds of cases where a person has committed a single crime is booked in new cases. In another case where a person was killed in communal disturbances, when his son went to the Police Station to collect the FIR so that the FIR could be submitted for payment of ex-gratia, the concerned C.I. did not give the FIR. When the son of the deceased had a heated discussion with the Inspector of the Kamatipura, the A.C.P., Charminar wrote a false complaint against him to the Commissioner and the Commissioner without verifying the facts, exterminated him for 6 months. The Commissioner without verifying, exterminated 4 persons. Another point.....

Mr. Deputy Speaker:- Only one issue has to be mentioned in the Zero Hour.

Mohd. Virasat Rasool Khan:- Sir, Blue Film Cassets are available in Twin Cities for screening among the College and School students. Some persons are taking rooms on rent adjacent schools and colleges and are screening the blue films. The students are not going to schools and visiting these blue films. Let the Government take suitable action.

Dr. M.V. Mysoora Reddy:- I have noted the points and we will take necessary action.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ (డోర్నకల్):- అధ్యక్షా, ఇది గిరిజన శాఖకు సంబంధించిన విషయం. గత సంవత్సరము - 1990-91 మే, నెలలో డైరక్టరు, ట్రైబల్ వెల్ఫేర్ వారు 500 మంది గిరిజన పిల్లలను బెస్ట్ ఎవేలబుల్ స్కూల్ పథకము క్రింద వివిధ జిల్లాలలో సెలక్ట్ చేయుమని ట్రయిబల్ వెల్ఫేర్ ఆఫీసర్సుకు ఆదేశించడం జరిగింది. దాని ప్రకారము జిల్లా అధికారులు 500 మందిని సెలక్ట్ చేశారు. కాని ఒక సంవత్సరం గడిచినా యీ రోజు వరకు కూడ స్కూల్ మేనేజ్‌మెంటు వారికి ఒక్క రూపాయ కూడ చెల్లించక పోవడం వల్ల, వారందరిని బయటకు పంపించే పరిస్థితి ఏర్పడింది. మొన్ననే వారి క్లాసెస్ స్టారు అయినప్పటికి కూడ డబ్బులు కడితేనే మేము మీ పిల్లలను తీసుకుంటామని చెప్పి లేకపోతే వారిని పంపేస్తామని అన్నారు. కొంతమందిని పంపించడం జరిగింది. 1989-90లో యీ బెస్ట్ ఎవేలబుల్ స్కూల్ పథకము క్రింద 1000 మందికి ప్రభుత్వం డబ్బు యిచ్చింది. ఒక్కొక్క విద్యార్థికి 2,500 రూపాయల చొప్పున వేయి మందికి, గిరిజనుల జనాభా ప్రాతిపదికను బట్టి ప్రతి జిల్లాకు కేటాయించడం జరిగింది. కాని యీ రేటు ప్రకారము, మేనేజ్‌మెంటు వారు ఎక్కువ చార్జ్ చేస్తున్నందువల్ల, పిల్లలు కట్టుకోలేకపోయారు. అందువల్ల 1000 మంది సంఖ్యను 500కు తగ్గించి - స్కూల్ మేనేజ్‌మెంటు వారు ఎంత

అయితే మిగతా వేరే కమ్యూనిటి పిల్లలకు చార్జ్ చేస్తారో అంతే యిస్తామనే వుద్దేశముతో సీట్ల సంఖ్యను 500కు తగ్గిస్తూ జి.ఓ.ఎంఎస్.నెం. 179 సోషల్ వెల్ఫేర్ డేటెడ్ 7.12.90 నాడు ఆర్డర్సు కూడ యిస్తూ చేశారు. ఆ జి.ఓ. ఇస్యూ చేసిన తరువాత తిరిగి ఈ మధ్య 11.30 జూన్ 26వ తేదీన ఆ సంవత్సరానికి ఆ లెక్క ప్రకారం ఇవ్వము, 2500 రు.లు మాత్రమే ఇస్తామని ఆర్డరు ఇచ్చారు. కాని డబ్బు పే చేయలేదు. సెప్టెంబరు నెలాఖరుకు డిటెయిల్సు పంపించండి, ఆ తరువాత మేము రిలీజు చేస్తామని డైరక్టర్ ఆఫ్ ట్రయిబల్ వెల్ఫేర్ వారు ఆ ఆర్డరుద్వారా తెలియజేయడం జరిగింది 1989-90లో వెయ్యి మంది గిరిజన పిల్లలను తీసుకునేటటువంటి పరిస్థితులు ఉండగా దానిని 500కు తగ్గించివేశారు. ఇదివరకు మేనేజ్ మెంట్‌వారు ఎంత వసూలు చేస్తే అంత ఇస్తామని చెప్పి అది కూడా ఇవ్వడం లేదు. గత సంవత్సరం వారికి ఒక్క రూపాయి కూడా చెల్లించలేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు బడ్జెటు సందర్భంలో ఈ విషయాలు మాట్లాడాలి. ఇప్పుడు మీరు జి.ఓ.లు మెన్షను చేస్తున్నారు.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్.- గత సంవత్సరం వారికి డబ్బులు ఇవ్వకపోవడం వల్ల ఆ పిల్లలను బైటకు పంపించి వేస్తున్నారు. అందువల్ల ఆ మేనేజ్‌మెంట్ వారికి వెంటనే డబ్బులు చెల్లిస్తే ఆ పిల్లలను అక్కడ ఉంచుతారు ప్రభుత్వం ఇచ్చిన ఆ జి.ఓ. ప్రకారం వెంటనే వారికి డబ్బు ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, ....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శ్రీ రెడ్యానాయక్‌గారూ - జీరో అవర్‌లో మెన్షన్‌చేసిన దానికి రిప్లయి రావలసిన అవసరం లేదు. మంత్రిగారు రిప్లయి యివ్వాలని నేను కంపెల్ చేయలేను. మీరు చాలా జి.ఓ.లు మెన్షన్ చేసారు. ఎట్రప్టుగా వాటికి రిప్లయి చెప్పాలంటె సాధ్యం కూడా కాదు. మీకు కాంప్రహెన్సివ్‌గా రిప్లయి రాదు. దానిని వారు కన్సిడర్ చేసి దానిమీద యాక్షను తీసుకుంటారు కదా.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్:- అధ్యక్షా, అది ఎంత సేపు?

Mr Deputy Speaker:- Government may take note of it and consider. వారు రెయిజ్ చేసిన పాయింట్సు అన్నీ నోట్‌చేసకొని యాక్షను తీసుకోండి మంత్రిగారూ.

శ్రీ కె. సాయిరెడ్డి (హుజూరాబాద్):- అధ్యక్షా, ఇది మేజరు ఇరిగేషన్ మంత్రిగారికి సంబంధించిన ఇస్యూ. శ్రీరామసాగర్ ప్రాజక్టు నుంచి కాకతీయ కెనాల్‌ద్వారా నీరు ఇస్తున్నారు. ఇరిగేటెడ్ డ్రయి క్రింద వారం విడిచి వారం నీరు వదలుతున్నారు. ఆ విధంగా ఇవ్వడం వల్ల ఇప్పుడున్న వర్షాభావ పరిస్థితులలో పొలాలు ఎండిపోయే పరిస్థితి వచ్చింది. కాకతీయ కెనాల్ త్రవ్వేప్పుడు కొన్ని గ్రామాలలోని చెరువులు బ్రీచ్ కావడం జరిగింది. ఆ చెరువుల క్రింద వున్న ఆయకట్టును ప్రొటెక్టు చేయవలసిన బాధ్యత మనమీద ఉంది. ఆ చెరువుల క్రింద ఉన్న పొలాలకు వారం వారం నీళ్లు ఇస్తే వరి పంటలు ఎట్లాగ పండుతాయి? అందువల్ల వారికి రెగ్యులర్‌గా ప్రతిరోజు నీరు ఇచ్చే ఏర్పాటు చేయాలని తమద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకొని వస్తున్నాను.

శ్రీ ఎన్.వి. కృష్ణయ్య – అధ్యక్షా, ఇది హోం డిపార్టుమెంటుకు సంబంధించినటువంటి విషయం. ఈ నెల 6వ తేదీన చూండూరు గ్రామంలో దళితులమీద జరిగినటువంటి దుర్మార్గమైనటువంటి హత్యాకాండకు నిరసన తెలియజేసేటటువంటి మీటింగు ఒకటి 28వ తేదీన గుంటూరు టౌనులో పెట్టుకుంటే ప్రభుత్వం దానిని అనుమతించలేదు సరికదా, ఇంకొక వైపున దానికి పోటీగా ఉన్నటువంటి సర్వజన అభ్యుదయ పోరాట సమితి పేరున వెలసిన అగ్రకుల దురహంకార సంస్థకు గుంటూరు జిల్లాలోనే కాదు, అనేక ప్రాంతాలలో మండలాలలో మీటింగులు జరుపుకొనడానికి, బందులు చేయడానికి ఎన్నో అవకాశాలు ఇస్తూ కేవలం దళితులు తమ నిరసన తెలియజేయడానికి పెట్టుకున్నటువంటి మీటింగుకు అనుమతిని ఇవ్వలేదు. అందులోను ఈ శాసనసభలోని ఇద్దరు సభ్యులు అక్కడికి హాజరు కావడానికి వెళితే అరెస్టు చేసారు, అనేక వేలమందిని అరెస్టు చేసారు ఒక యుద్ధ వాతావరణాన్ని గుంటూరులో సృష్టించారు నేను ప్రభుత్వాన్ని ఒక విషయం అడుగుతున్నాను. దళితులకు సంబంధించినంతవరకు మీరు డెమోక్రటిక్ రైట్సును, ఫండమెంటల్ రైట్సును రద్దుచేసారా? అవి ఇట్లాగ అమలు జరుపుతారా? అగ్రకుల దురహంకారులకు సంబంధించినంతవరకు వారు సర్వజన అభ్యుదయ పోరాట సమితి అని పేరు పెట్టుకొని హాస్టల్సును తగులబెడుతూ, గ్రామాలు తగులబెడుతూ, పట్టణాలలో బందులు చేస్తూ ఉంటే వారికి మాత్రమే అవకాశం ఇచ్చి దళితుల పేరుతో జరుగుతున్నటువంటి ఈ నిరసన ప్రదర్శనలకు, పబ్లిక్ మీటింగులకు పర్మిషనులు ఇవ్వకుండా వారి డెమోక్రటిక్ రైట్సును, ఫండమెంటల్ రైట్సును మీరు రద్దు చేయదలచుకున్నారా? ఇక్కడినుంచి గుంటూరు మీటింగుకు వెళ్ళిన మమ్ములను ఇద్దరినీ అరెస్టు చేసారు. అక్కడ మేము కనీసం 144 సెక్షను కూడా డిఫై చేయలేదు. మేము ఒక గెస్టు హౌసు రూమ్‌లో కూర్చుని ఉన్నాము. మమ్ములను నిర్దాక్షిణ్యంగా సెక్షను 151 క్రింద వీదులలోకి కూడా రానీయకుండా అరెస్టు చేసి రాత్రి 12 గంటలకు వదలిపెట్టారు. ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో దళితులకు సంబంధించినంతవరకు ఫండమెంటల్ రైట్సు, డెమోక్రటిక్ రైట్సును రద్దుచేసి అగ్రకుల దురహంకారులకు స్వేచ్ఛనివ్వ దలచుకున్నారా? దీనికి హోం మంత్రిగారు సమాధానం చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– హోం మినిస్టరుగారూ – వారు చెప్పిన ఇస్యూ నోట్ చేసుకున్నారా?

డాక్టర్ ఎం.వి. మైసూరారెడ్డి:– చేసుకున్నాను అధ్యక్షా.

Mr. Deputy Speaker:- Please take necessary action.

శ్రీ ఎమ్ ఓంకార్.– అధ్యక్షా, ఇది గౌరవనీయులైన రెవిన్యూ మంత్రిగారికి సంబంధించిన ప్రశ్న. ఇది గ్రామాధికారులకు సంబంధించిన సమస్య. గ్రామాధికారుల వ్యవస్థ రద్దు అయిన తరువాత వారి స్థానంలో విలేజి అసిస్టెంట్సును – ఇటువంటి వారిని పెట్టేటప్పుడు పాత గ్రామాధికారులలో అర్హులైనటువంటి వారిని ఆ పదవులలో నియమించాలనేది ప్రభుత్వ విధానం. తరువాత గ్రామాధికారులు సుప్రీం కోర్టుకు వెళ్ళారు సుప్రీం కోర్టు కూడా అర్హత కలిగినవారందరినీ ఆ పదవులలో ఉంచాలని తీర్పు ఇచ్చింది విలేజి అసిస్టెంట్సును పెడుతున్నారు కనుక వీరికే ప్రాధాన్యత ఇచ్చి అర్హత ఉన్నవారిని తీసుకోమని

అన్నారు· తీర్పు అయి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇంతవరకు ఏమీ చేయలేదు· వారు చాలా ఆందోళన చేందుతున్నారు· దీనిమీద రెవిన్యూ మినిస్టరుగారు చెప్పాలని కోరుతున్నాను

డాక్టర్ డి·ఎల్· రవీంద్రారెడ్డి.- అతిత్వరలో దానిమీద నిర్ణయం తీసుకుంటాము·

శ్రీ డి చినమల్లయ్య:- అధ్యక్షా, తమకు ఒక పిటిషను అందజేస్తున్నాను· అధ్యక్షా, తమరు హోం మినిస్టరుగారికి ఆదేశాలు ఇవ్వవలసిన అవసరం ఉంది· కరీంనగర్ జిల్లాలో రాయకల్ మండలం ఉక్కుమడిగ గ్రామంలోని శ్రీ కల్లెడ గంగరాజు అనే అతనిని 9·8·1991 అర్థరాత్రి ఆ మండల పోలీసువారు సివిల్ డ్రెస్‌లో - నలుగురు వెళ్ళి అతనిని మాజీ నక్సలైట్ అనే ఉద్దేశంతో కిడ్నాప్ చేసి తీసుకొనిపోయి దాదాపు వారం రోజులు అయింది అతనిని బాగా దెబ్బలు కొట్టారు· అతను చనిపోతే ఎక్కడో పడవేసారని అతని భార్య, మండల ప్రెసిడెంటు, ఆ గ్రామ సర్పంచ్ నాకు చెప్పి ఈ విషయాన్ని పిటిషనుగా హౌసుకు సమర్పించాలని చెప్పారు· కనుక నేనుఒక పిటిషను తమకు అందజేస్తున్నాను· 11·40 - దీనిపై చర్యలు తీసుకుని - గంగరాజును ఆయన భార్యకు అప్పగించవలసిందిగా హోంశ మినిస్టరుగారిని కోరుతున్నాను·

డాక్టర్ ఎం·వి· మైసూరారెడ్డి:- నోట్ చేసుకున్నాను·

شری سید سجاد:- ضلع نظام آباد کے ایک موضع موسرا میں مسلمانوں کے خلاف تقریباً ۲ دن سے سماجی بائیکاٹ کیا جا رہا ہے۔ مسلمانوں کو کھیتوں میں کام کرنے کا موقع نہیں دیا جا رہا ہے۔ کارخانوں میں کام کرنے کیلئے نہیں بلوایا جا رہا ہے۔ اس تعلق سے گورنمنٹ اور پولیس خاموش بیٹھی ہوئی ہے۔ میں ہوم منسٹر صاحب سے گذارش کرتا ہوں کہ جو ایسی حرکتیں کر رہے ہیں انکے خلاف کارروائی کریں۔

## రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయము: సింగరేణి బొగ్గుగనుల కంపెనీలో నిధుల అపహరణ గూర్చి

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- ముందు నేను చదివిన తరువాత·

Mr. Deputy Speaker:- This is notice under Rule 304. Members who have given notice have to speak and then the Minister will reply.

శ్రీ డి కె· సమరసింహారెడ్డి:- రూలు 304 నోటీసు యొక్క····

డాక్టర్ ఎన్· వేణుగోపాలాచారి (నిర్మల్):- ముందు మెంబర్స్‌ను మాట్లాడనివ్వండి·

శ్రీ డి కె· సమరసింహారెడ్డి:- ముందు నన్ను చెప్పనివ్వండి· I am not going to the merits or facts about it. I am reading out for the kind consideration of the Hon'ble Deputy Speaker. It is to

raise the matter regarding embezzlement of funds in Singareni Collieries Company. When, where and how and on what matter am I to answer? It is very difficult to answer for anybody. I would invite your kind attention to rule 53(1):

> "Save in so far as is otherwise provided by the Constution or by these rules, no discussion on a matter of general public interest shall take place on a motion made with the consent of the Speaker. (2) Notice of such a motion shall be given in writing addressed to the Secretary.
>
> 54. In order that a motion may be admissible, it shall satisfy the following conditions namely that: (i) shall raise substantially one definite issue; (ii) it shall not contain arguments, inferences, ironical expressions, imputations or defamatory statements;"

We don't know what it is about. How am I to answer it? It is as vague as the notice and the answer will be the same way.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- యిందులో కుంభకోణం ఖచ్చితంగా ఉంది. యిందుకు వారు చెప్పేవి బలపడుతున్నాయి.

Sri D.K. Samarasimha Reddy:- Let him come forward with a secific issue, I am prepared to answer. Sir, I am sure Mr. Vidyasagara Rao will not be satisfied with the answer. I know his heart.

Sri Ch. Vidyasagar Rao:- I know. The answer is only five lines.

Mr. Deputy Speaker:- I am coming to your rescue.

(Interruptions)

స్పెసిఫిక్‌గా లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- స్పెసిఫిక్‌గా ఉంది. 60 కోట్ల రూపాయల కిక్ బేక్స్ ఉన్నాయి. స్పష్టముగా చూపిన ఆధారాలున్నాయి. Planning Commission also approved the contention of all opposition leaders.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీరు చెప్పినది కాదనడం లేదు. Please see the notice, as to when the embezzlement has taken place and by which officer?

(Interruptions)

శ్రీ; -కున్. చంద్రబాబునాయుడు:- సింగరేణి అవినీతి గనుల - ఆర్టికల్స్ వచ్చాయి చూడండి (పేపరు చూపించారు) ప్రభుత్వానికి కళ్ళు లేవా?

Sri D.K. Samarasimha Reddy:- They don't know how a notice has to be couched. We can't base our conclusions on surmises and conjectures. We must have specific evidence about it. If they really come forward, it is good. They don't come out.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- నోటీసులు యిచ్చారు. వివిధ పార్టీలు వారు యిచ్చారు. జర్మనీ కంపెనీతో జరిగిన విషయంలో - ప్లానింగ్ కమీషను కొన్ని కోట్ల రూపాయలు దుర్వినియోగం చేసినట్లుగా స్పష్టముగా చెప్పారు.

Sri D.K. Samarasimha Reddy:- Is there any whisper about it? I leave it to your ruling, Sir.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీ దగ్గరే ఫైల్ ఉంది. అందులో అన్ని పార్టీలవారు యిచ్చినటువంటి నోటీసులు ఉన్నాయి. చూడండి.

Mr. Deputy Speaker:- I will peruse the notices. There is no hurry now.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- 304 రూలు క్రింద నోటీసులు యివ్వడం జరిగింది. అందులో డిటెయిల్స్ యిచ్చినాము. సింగరేణి కాలరీస్‌లో నిధుల దుర్వినియోగం, ధన అపహరణ జరిగినట్లుగా వివరంగా పొందుపరిచాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మాధవరెడ్డిగారు యిచ్చినారు. స్పీకరుగారు ఎడ్మిట్ అని వ్రాసినారు. అదే విచ్చినది. ఇన్సిడెంట్స్ చెప్పకపోతే కష్టము అవుతుంది. ఇన్సిడెంట్స్ గురించి చెప్పండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మా నోటీసు చదవండి. అర్థము అవుతుంది.

Mr. Deputy Speaker:- This is the notice admitted. నేను ఎవాయిడ్ చేయడం అని కాదు. ఏజ్ ఇట్ ఈజ్ నోటీసు చూస్తూ వేగ్‌గా ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అన్ని నోటీసులు చూస్తే తెలుస్తుంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- అన్ని నోటీసులు దాదాపుగా అట్లాగే ఉన్నాయి. ఈ ఇష్యూ మీద చర్చ చేసి క్లియర్ చేస్తే బాగుంటుంది.

.50 శ్రీ ఎం. ఓంకార్:- నా సబ్‌మిషన్ ఏమంటే వివిధ పాయింట్స్ గురించి పేర్కొంటూ, అనేకమంది గౌరవసభ్యులు నోటీసు ఇచ్చారు. అంతేకాకుండా, పత్రికలలో కూడా గత కొన్ని నెలలుగా వస్తున్నది. జిల్లా స్థాయిలో ఒక విద్యాశాఖ గురించో, లేక పంచాయితే రాజ్ శాఖ గురించో పత్రికలలో వస్తే దాని కటింగ్ తీసుకొని, ఆయా శాఖాధిపతులకు పంపి, జాగ్రత్తలు తీసుకొంటున్నారు. ఈ సమస్య ఇంత తీవ్రంగా వచ్చినప్పుడు, ప్రభుత్వానికి వాటికి సంబంధించిన ఆరోపణలు తెలియకుండా ఏమీ లేదు. తెలిసే వుంది. మేము క్లియర్‌గా అడగలేదని ఒక టెక్నికల్ కారణాలు చూపి – "To raise the matter of misappropriation and embezzlement of funds." అంత వేగ్‌గా వుందని టెక్నికల్ సాకు చెప్పడం బాగా లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- తప్పుకోవడం ఏ మాత్రం లేదు.

శ్రీ ఎం. ఓంకార్:- నా సబ్‌మిషన్ ఏమంటే, మామూలు సాంప్రదాయం ప్రకారం 304 క్రింద నోటీసు ఇచ్చినప్పుడు, ముందు సభ్యులకు మాట్లాడటానికి అవకాశమివ్వండి. తరువాత మంత్రిగారు ఏ నిర్ణయం తీసుకుంటారో వారికా హక్కుంది. తరువాత మీరు రూలింగ్ ఇచ్చేదానికి మీకు అధికారాలున్నాయి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సఫిసియెంట్‌గా రిప్లయి ఇవ్వడానికి సరిపోయే ఇన్‌ఫర్మేషన్ వారి దగ్గర లేదు.

శ్రీ ఎం. ఓంకార్:- లేదు. మంత్రిగారు తప్పుకోడానికి అవకాశమున్న మాట వాస్తవం. అనేక మంది గౌరవసభ్యులు ఈ పక్షము నుండి చెబుతూ వున్నారు. అయ్యా స్పెసిఫిక్‌గా మేము ఇచ్చామని అంటున్నారు. అవి వేరే కాగితాలలో పడి వుండవచ్చు. డెలిబరేట్‌గా అది ఎవరో తీసివేశారని అనడానికి వేలులేదు. ఏదో మొత్తం మీద జరిగింది. గత కొద్ది నెలలుగా వరుసగా పత్రికలలో అనేక ఆరోపణలు బహిరంగంగా వచ్చాయి. వారి దృష్టిలో లేదని కాదు. అటువంటప్పుడు, మొత్తం విషయాలను సభ్యులు చెప్పేదానికి అవకాశమివ్వండి. తరువాత మంత్రిగారు ఏవిధంగా స్పందిస్తారో అది వారికి సంబంధించిన విషయం. ఇవన్నీ అయిన తరువాత, పరిస్థితిని బట్టి మీర ఏమి నిర్ణయిస్తారో దానికి మేము బద్ధులమవుతాము. ముందు చర్చ సాగడం మంచిది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఈవాళ కొంత చర్చ అయి, కొంత సమయం అయిన తరువాత, ఫుల్ ఇన్‌ఫర్మేషన్ రాకపోతే మరల రేపటికని అంటే, కొంత వ్యవధా....

Sri D.K. Samarasimha Reddy:- There is no question of hiding here. I am not shirking my responsibility. Let them come forward with a clear notice about the specific issue. Then I am prepared to answer. You cannot expect me to answer to an ambogious one and the answer also will be equally ambiguous.

శ్రీ ఎం. ఓంకార్:- ఇదివరకున్న సాంప్రదాయం ఏమిటంటే, ఎప్పుడయినా ఇలాంటి క్వశ్చన్ వచ్చినప్పుడు, చర్చ జరిగిన తరువాత, సమగ్రమైన సమాచారము రాకపోతే తెల్లారో, ఆ మరునాడో రిప్లయి ఇచ్చేవారు. కనుక ఇపుడు మంత్రిగారి దగ్గర ఇన్ఫర్మేషన్ లేకపోతే రేపో, ఎల్లుండో రిప్లయి ఇవ్వమనండి. ఆ విధంగా కూడా మంత్రిగారికి అవకాశ ముంది. ముందు మేము చెప్పినవి వినమనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మంత్రిగారూ మీ దగ్గర సమాచారము లేకపోతే నెక్స్టు డే తెప్పించుకొని రిప్లయి ఇవ్వండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి.- 304 క్రింద నోటీసు ఈ రోజే ఇచ్చి, రేపు చెప్పడం సమస్య కాదండి...

(ఇంటరప్షన్స్)

నేను చెప్పనని అనడం లేదు. నాకు కంప్లీట్ ఇన్ఫర్మేషన్ వారు ఏమి అడుగుతారోనని వాళ్ల గురించి కొంతయినా ఇండికేటివ్ ఫ్యాక్టర్ వుంటే చెప్పగలను. ఏమీ లేనప్పుడు, సముద్రం లోతు ఎంత అంటే ఏమి చెప్పేది? ఎట్లా చెప్పేది? సింగరేణి కాలరీస్ అక్కడ ఏ స్థలంలో ఎప్పుడు అనేది వివరాలుండాలి కదా? సింగరేణి కాలరీస్ అంటే అనంతం.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వారు మంత్రిగారనేది మరచిపోతున్నారు. వారు ఈవైపు నుండి ఆర్గ్యూ చేస్తున్నట్లుగా చేస్తున్నారు. త్వరలో మీరు ఈవైపు త్వరలో రావడానికి ప్రయత్నిస్తున్నారు. తృప్తికరంగా సమాధానమిస్తే బాగుంటుంది.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఏ వైపున్నా అడిగేదాన్ని బట్టి జవాబు వుంటుంది. నేను అటువైపు వున్నా, ఈనాడు ఈవిధంగా యాంబిగ్యువస్‌గా అడగలేదు. చెప్పేది వుంటే ఖచ్చితంగా, ఇచ్చే నోటీసు క్లియర్‌గా వుండేది. ఇది ఎక్కడి నోటీసండి. నాకు అర్థం కావడం లేదు. It does not specify the rules at all.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మేమిచ్చిన నోటీసులన్నీ చూడండి. నేను క్వశ్చన్ కూడా ఇచ్చాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- 304 నోటీసు, మిగలా స్టార్డ్ క్వశ్చన్స్ వేగ్‌గా వున్నాయి. ఆన్సర్ ఎలా వస్తుంది? విద్యాసాగరరావుగారు క్వశ్చన్ ఇచ్చామని అన్నారు త్వరలో క్వశ్చన్ పెట్టండి. నేను జవాబు ఇస్తాను.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- 304 క్రింద ఏముంది? అంటే సింగరేణి కంపెనీ లిమిటెడ్‌లో నిధుల అపహరణ జరిగాయని మేము నోటీసు ఇచ్చాము.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎపుడు? ఎంత? ఎవరివల్ల జరిగాయనేది క్లియర్‌గా వుండాలి. 1970లోనా, 1980లోనా, 1991లోనా ఎప్పుడనేది క్లియర్‌గా వుండాలి.

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- ఆ వివరాలన్నీ శాసనసభ్యులు చెప్పిన తరువాత మరల, సంతృప్తికరంగా లేకపోతే మంత్రిగారు మరల ఒకసారి వాయిదావేసి, మొత్తం వివరాలు సేకరించిన తరువాత, వారితో జవాబు ఇప్పించండి. ఇక్కడ సాంప్రదాయమేమంటే, 304లో మొత్తం వివరాలు వ్రాయరు. నిధుల అపహరణ జరిగింది దానిని గురించి చర్చ కావాలని అన్నప్పుడు గౌరవసభ్యుల అభిప్రాయాలను సేకరించండి. ఒకవేళ మంత్రిగారి దగ్గర లేకపోతే తిరిగి తెప్పించుకొని అప్పుడు తిరిగి చర్చించండి. ఇది పద్ధతి.

Mr. Deputy Speaker:- The details are given. They contain details of particulars and embezzlement. I am postponing to the next working day. We will hear. The Government will have sufficient information. అభిప్రాయం చెప్పడం, రిప్లయి ఇవ్వడం ఒకేరోజు జరుగుతుంది. Then the Government will have sufficient notice of the facts. Then they will collect information and come to the House ready with the answer. We will take up on the next working day. I am adopting this method to save time so that you will have it on the next working day. I am clubbing all the notices. I am clubbing the question also along with 304 notice.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- మేము వేరే క్వశ్చన్ కూడా ఇచ్చాము. అన్ని నోటీసులను తెప్పించండి. మేమిచ్చిన వాటిల్లో చాలా వివరాలున్నాయి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్వశ్చన్‌లో వివరాలున్నాయి అన్నారు. క్వశ్చన్ని 304తో క్లబ్ చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- అన్ని కలిపి ముద్దచేసి ఒకటిగా చేస్తే లాభమేమి? మంత్రిగారు చాకచక్యముతో తప్పుకోవడానికి ప్రయత్నిస్తున్నారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వారికి సబ్జెక్టు తెలియక కాదు. వారి దగ్గర సమాచారము లేదని కాదు. వారికి అన్ని బాగా తెలుసు. సమరసింహారెడ్డిగారు చాలా సమర్థులుగా చెబుతున్నారు; తప్పించుకోడానికి. జర్మన్ టెక్నాలజీ అన్న విషయంలో చెబుతాము. మేము చెప్పిన తరువాత రిప్లయి ఇమ్మనండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఈ రోజు నాన్ అఫిషియల్ డే. ఎందుకు టైం స్పాయిల్ చేసుకొంటారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి - నెక్స్టు వర్కింగ్ డేలో పెట్టండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అలాగే. నెక్స్టు వర్కింగ్ డేలో ఇది ఫస్టు ఐటంగా వుంటుంది. I am lubbing them. Therefore the Government should get it. In the meanwhile no heavens will fall. It is posted for the next working day. It is being posted along with the question. All of them will be treated as 304 as one matter. Now there is tea break for ten minutes.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు:- ఇస్యూస్ చాలా ఉన్నాయి. తమద్వారా మనవిచేసేది 12 00 ఏమిటంటే ఆయన కావాలని తప్పించుకుంటున్నాడు. మా అభిప్రాయాలు చెప్పనివ్వండి ఉ.

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్. విఠల్‌రెడ్డి:- మీరు రేపు టైముఇచ్చారు కదా. అప్పుడు తప్పించుకోడానికి ప్రయత్నం చేయకూడదు.

Mr. Deputy Speaker:- It will be posted to the next working day as a first item. It is being posted along with the other questions. All of them will be treated as 304 as one matter.

The House is adjourned now for tea break.

(The House then adjourned at 12-02 P.M.)

సభ తిరిగి మధ్యాహ్నం 12-18 గంటలకు సమావేశమైనది.

(శ్రీ కె. ప్రభాకరరావు అధ్యక్ష స్థానములో వున్నారు.)

## ప్రకటన

Chairman:- The paper, which is intended to be laid on the Table of the House, is deemed to have been laid.

## సభా సమక్షములో వుంచిన పత్రములు

Amendments issued in G.O.Ms.No. 220, Law Dept., dt. 22.7.91:

"A copy of the amendments issued in G.O.Ms.No. 220, Law Dept., dt. 22.7.1991 to the Andhra Pradesh Advocates' Welfare Fund Rules, 1989, as required under Section 26 of the Andhra Pradesh Advocates' Welfare Fund Act, 1987."

## ప్రకటన

ఛైర్మన్:- నంద్యాల షుగర్ ఫ్యాక్టరీకి సంబంధించి 304వ నిబంధన క్రింద నోటీసు ఇచ్చిన అంశం వాయిదావేయడం జరిగింది.

## సభా కార్యక్రమము

శ్రీ ఎన్ రాఘవరెడ్డి - అధ్యక్షా, ఈరోజు నాన్-అఫిషియల్ డే, నాన్-అఫిషియల్ బిజినెస్ ఉంది.

ఛైర్మన్.- దానికి ముందు కొంత అఫిషియల్ బిజినెస్ ఉంది.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి.- సాంప్రదాయం ప్రకారం నాన్-అఫిషియల్ బిజినెస్ 11 00 గం.లకు ప్రారంభం కావాలి. ఇప్పుడు 12.30 గం లు అవుతున్నది. నాన్-అఫిషియల్ బిజినెస్‌కు వుండేది ఒక్కటే రోజు, దానిని నాన్-అఫిషియల్ బిజినెస్‌కే ఉపయోగించాలి.

ఛైర్మన్:- కాలింగ్ ఎటెన్షన్ అయిన తరువాత నాన్-అఫిషియల్ బిజినెస్ తీసుకుందాము.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి.- ఇది అయిన తరువాత ఆఖరిలో కాలింగ్ ఎటెన్షన్ పెట్టండి ..

ఛైర్మన్:- అవసరమైతే 10 నిముషాలు కాంపెన్సేట్ చేస్తాము.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:- తీర్మానం మూవ్‌చేసిన తరువాత, మాట్లాడినంక కాలింగ్ ఎటెన్షన్ పెట్టండి? ఆ టైమ్ కాస్త పోతుంది.....

ఛైర్మన్:- ఒక పావుగంట ఎక్కువ కూర్చుందాము - ఫర్వాలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి.-ఇది కానియ్యండి.....

శ్రీ పి. రామచంద్రారెడ్డి.- రాఘవరెడ్డి అన్నట్లు బిల్స్ ఏమి ఉన్నాయో వాటిని ఇంట్రడ్యూస్ చేయమనండి? డిస్కషన్ ప్రాపర్ టైమ్‌లో తీసుకోమనండి. మూవ్ వన్ ఆఫ్టర్ ది అదర్.... ఎట్లా ఎట్లా డేట్స్ వస్తే అట్లా తీసుకోవచ్చు.

1991-92 సంవత్సరమునకు వార్షిక ఆదాయ వ్యయపట్టిక బడ్జెట్లు

1991-92 సంవత్సరమునకు గ్రాంట్లకొరకు అభ్యర్థన

Sri M. Narasimha Reddy:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 139,15,71,000/- under Demand No. XXI - Urban Development."

"That the Government be granted a sum not exceeding Rs. 16,30,51,000/- under Demand No.XLIX - Compensations and Assignments to Local Bodies and Panchayathi Raj Institutions."

Chairman:- Demands moved.

Sri Jalagam Prasada Rao:- Sir, I beg to move:

"That the Government be granted a sum not exceeding Rs. 701,85,88,000/- under Demand No. XXXVI - Rural Development."

Chairman:- Demand moved.

DEMAND NO. XXI - URBAN DEVELOPMENT Rs. 139,15,17,000

Sri P. Ashok Gajapathi Raju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For not taking any action against illegal constructions in the twin cities of Hyderabad and Secunderabad.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For not providing the city of Hyderabad with a permanent source of drinking water resulting in a lasting solution.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For not being able to develop satellite towns arround the twin cities of Hyderabad.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For not implementing low cost sanitation schemes in the small and medium towns with the ultimate goal of eliminating scavengeing in the State.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For not attempting to restore the democratic character of he Hyderabad Municipal Corporation.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For shaddy work resulting in the Singur mishap which put the drinking water of Hyderabad in Jepordy.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For not being able to pay the pensioners who worked in Urban Bodies their pension regularily and on time.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For not making the local urban bodies economically viable to discharge their duties.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For releasing water without warnings into the River Musi ... claiming the lives of poor innocent people in the city of Hyderabad.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For not developing the Chiran Palace area in Hyderabad on the lines of Lal Bagh, Banglore.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For not being able to keep up to date accounts in the Urban bodies in our State.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For not reaching the facility of protected water supply to all the Municipalities in the state of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For not implementing the low cost sanitation scheme in all the Municipalities in the State.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For not being able to keep up with the commitment of providing each employees family with a house to livein.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

For neglect shown by the A.P. Housing Board towards the allotees of Houses in the State.

Sri M. Raghuma Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

We protest against the Govt's Act, which shops of Mahboob Mansion allotted to unbusiness people.

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

We express our regrets for poor drainage conditions in Hyderabad city and in different Municipalities in state.

Sri D. Raja Gopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Rs. 100/-

పశ్చిమ గోదావరిజిల్లా, పాలకొల్లు మునిసిపాలిటి పరిధిలో అంబేద్కర్ శతజయంతి సందర్భంగా అంబేద్కర్ పేరుమీద కమ్యూనిటీ హాల్ నిర్మించుకొనుటకు స్థలం కేటాయించినను యిప్పటి వరకూ ఎటువంటి ఆర్డర్ యివ్వనందుకు నిరసనగా·

Sri P. Venkatakrishna Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Re. 1/-

విశాఖపట్నం జిల్లాలో మునిసిపల్ పరిధిలోని తోటాడ నుండి అనకాపల్లి రోడ్డును ఆర్ అండ్ బి· పరిధిలో చేర్చుటలో విఫలమైనందుకు నిరసనగా·

Sri A. Madhava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Re. 1/-

వర్షాకాలం ప్రారంభమైన నాటి నుంచి నగరంలో మంచి నీటి ఎద్దడిని అరికట్టలేనందుకు నిరసనగా, మరియు బిందె ఒకంటికి రూపాయి చెప్పిన అమ్మకనను తగు చర్యలు తీసికోనందులకు నిరసనగా

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Re. 1/-

రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్‌నగరంలో ఆస్థిపన్ను పెంచినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 139,15,71,000/- for Urban Development by Re. 1/-

We express regrets for Governments failure to detect the unauthorised water connections in twin cities.

Demand No. XXXVI - Rural Development Rs. 701,85,88,000/-.

Sri B. Venkateswara Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

ఖమ్మంజిల్లా భద్రాచలంలో రక్షిత మంచి నీటి పధకం క్రింద రెండవ ట్యాంకు నిర్మించుటకు నిరసనగా

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

కృష్ణాజిల్లా మొవ్వమండలంలోని యద్దనపూడి హరిజనవాడకు ఐ యస్ కె రోడ్డు నుండి గల మట్టిరోడ్డును మెటల్ రోడ్డుగా అభివృద్ధిపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 701,85,88.000/- for Rural Development by Rs. 100/-

కృష్ణాజిల్లా బందరు డివిజన్‌లో 9 చినయాదవ రక్షిత మంచినీటి పధకానికి యాదవ వాస్తవ్యులు చిన్నాపురంలో కొనుగోలుచేసి నిర్మించిన పంపుహౌసు నుండి కనెక్షన్ యివ్వనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

కృష్ణాజిల్లా బందరు డివిజన్ సత్యానారాయణపురంకు మంజూరు అయివున్న రక్షిత [illegible]నీటి పధక నిర్మాణాన్ని చేపట్టనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Re. 1/-

గుంటూరుజిల్లా కొల్లూరు మండల పరిధిలోని కొల్లూరు నుండి పెసర్లంక, గాజుల్లంక, ఆవులవారిపాలెం గ్రామాలకు సరియయిన రోడ్డు లేక బస్సులు సరిగా నడప నందున ఆ గ్రామాల నుండి కొల్లూరులో ఉన్న జడ్.పి. హైస్కూల్‌కు పోవడానికి వందలాది విద్యార్థులు యిక్కట్లుపడుతున్న విషయాన్ని అనేకసార్లు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి ప్రభుత్వం రోడ్డు వేయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Re. 1/-

ఖమ్మంజిల్లా వైరా పంచాయతీకి చెందిన గండుగలపాడు గ్రామంలో నీటిలో క్లోరైడ్ 4 పి.పి.యమ్. శాతం ఉన్నదని నిర్ధారించి, ఈ నీరు తాగుతే ఎముకల వ్యాధివస్తుందని తేల్చినందున మరోచోట నుండి ఆ గ్రామానికి రక్షిత మంచినీటి పథకం మంజూరు కాబడి ఓవర్ హెడ్ ట్యాంకు పూర్తిచేయనందుకు ప్రజలను అనారోగ్యానికి గురిచేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Re. 1/-

ఖమ్మంజిల్లా మధిర నియోజకవర్గంలోని మడుపల్లి, దెందుకూరు, ఎర్రుపాలెం, రేమిడిచెర్ల, గండగలపాడు, బోనకల్లు, బ్రాహ్మనపల్లి మొదలగు రక్షిత మంచినీటి సరపరా పథకాల క్రింద కొన్ని ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మాణంలో ఉండి 3,4 సంవత్సరాలు కావస్తున్న వాటి నిర్మాణం పూర్తిచేయనందుకు, మిని పబ్లిక్ వాటర్ సప్లై స్కీములు సంవత్సరాలైన పూర్తిచేయనందుకు నిరసనగా.

Sri P. Ashok Gajapathiraju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

For issuing instructions that Zilla Praja Parishad and Mandal Praja Parishad should not meet on Holidays and also when Parliament and State Legislature is in Session thus affectively deniying them the right to meet for nine months in a year.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

For not channeling 35% of Governmental Expenditure through the Zilla Parja Parishads announced.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

For weekening the Mandal system of Rural Administration in the State.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

For not inviting public involvement and not creating any durable assets through the Telugu Grameena Kranti Padakam.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

For non implementation of the announced Model Village's in the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

For not eliminating the high Floride Content in the drinking water of 17 districts out of the 23 districts of the State of Andhra Pradesh.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

For violating the law of the land by not ensuring that the Zilla Abhirudhi Sameeksha Mandalis meet atleast one in three months.

Sri D. Rajagopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలం పశ్చిమ గోదావరిజిల్లా తూర్పుపాలెం పంచాయితీ ఆనంద్‌పేటలో మంచినీటి కొరకు బోరువేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

పోడూరు మండలం తూర్పుపాలెం గ్రామంలో మంచినీటి సరఫరా పథకం మంజూరు కాబడినను పనులు ప్రారంభించనందుకు నిరసనగా.

Sri D. China Mallaian:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

దేవుకపల్లి వాగుపై వరుకోటు దేవకపల్లి మధ్య కాజువే నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

గ్రామాలలో బీడివృత్తి చేసుకుంటూ బ్రతికేవారికి గుర్తింపు కలిగిన కార్డ్సానాలో వేయుటలేదనే నెపంతో ఇండ్లు మంజూరుచేయకుండా వారినందరిని ఆ గ్రామ సర్పంచుల, మండల ప్రెసిడెంట్లు, యమ్·ఎల్·ఏ·తో పాటు సంబంధిత లేబర్ ఇన్స్‌పెక్టర్ల గుర్తింపుపై బీడికార్మికులకు యిండ్లు యివ్వలేనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

గ్రామాలలో చేనేత కార్మికులకు పక్కాయిండ్ల నిర్మాణంచేపట్టి వారి ఉపాధి కార్య క్రమాలు చేపట్టలేనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

శ్రీరాంసాగర్ వరద కాలువను ప్రారంభించుతామని హామీయిచ్చిన ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో దాని గురించి ఊసే ఎత్తనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

చిగురుమామిడి మండలం సంటరు·గ్రామమైన 6 సంవత్సరాల క్రితం మంజూరు వేయబడిన పి·డబ్ల్యు·యస్· స్కీమును యింతవరకూ స్పెడ్ సెలెక్షన్ చేయటంలో ట్యాంకు నిర్మాణంలో తగు చర్యతీసుకోకపోవడము ప్రజలకు నీరు అందించలేనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

యస్·ఏ·పి·లో రికమెండ్‌చేసిన లైట్లగురించి బి·సి· మరియు యస్·సి· వాడలకు కరెంటు పోల్ మెటీరియల్ ఇందుర్తి నియోజకవర్గంకు 5 లక్షల పనినే, జిల్లా సి పి·ఓ ఆమోదం సంవత్సరం గడిచిన యివ్వనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

గత సంవత్సరం నుండి నేటివరకు పక్కాయిండ్ల ప్రోగ్రాంలో ఇందుర్తి నియోజక వర్గంకు యమ్·ఏల్·ఏ· కోటా మాత్రమే యిచ్చి మిగతా నియోజకవర్గాలకు మంత్రుల కోటాలు ముఖ్యమంత్రి కోటాల పేర్లతో అదనంగా వందలాది యిండ్లు యిచ్చిన పక్షపాత వైఖరికి నిరసనగా·

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Re. 1/-

గ్రామీణ రోడ్లు ఆర్·టి·సి· బస్సులునడిచే వాటి అభివృద్ధికిగానూ కరీంనగర్ జిల్లాలో ప్రతి యమ్·ఎల్·ఏకు ముప్పై లక్షలు యివ్వమని ప్రతిపాదనలు పంపిన తర్వాత తిరిగి

తగ్గించుకోవాలని తగ్గించిన తర్వాత కూడా ఈనాటికి అట్టి ఫండ్సు రిలీజు చేయకుండా ఆ పదముచలన ప్రజలలో యమ్.ఎల్.ఏ.లకు అవమానం జరుగుతున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Rs. 100/-

కొహెడ, తగ్గంల్లపల్లి మధ్యగల వాగుపై వంతెన నిర్మాణం గురించి డిపార్టుమెంటల్‌గా దాదాపు 6 లక్షల రూపాయలు వెచ్చించి పనిచేసే పనివాల్ప్ ప్లాన్ తప్పుచేసిన అధికారిపై ఎలాంటి చర్యతీసుకోనందుకు తిరిగి ప్లాన్ ఎస్టిమేట్ తయారుచేసి ఆమోదించబడనందుకు పని ప్రారంభించక ఆలస్యం చేస్తున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Re. 1/-

యస్.ఎ.పి. వర్కుచాలా మందకొండిగా సాగుతున్నది, సిబ్బంది లోపమున్నదని తెలిపినారు.

సూపర్‌వైజర్లను వెంటనే పోస్టుచేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Re. 1/-

రక్షిత మంచినీటి పథకం శేలాపురం అనేక గ్రామాలను ఎస్.ఎ.పి. పరిధిలేవని యస్.ఎ.పి.లో యిచ్చిన స్కీములను నిలుపుదల చేయుటకు ఆదేశాలు యిచ్చిన ప్రభుత్వ చర్యలకు నిరసనగా

To reduce the allotment of Rs. 701,85,88,0C /- for Rural Development by Rs. 100/.

ఇందుర్తి నియోజకవర్గంలో డిమాండునుబట్టి రెండు వేల ఒక పంచె పక్కా యిండ్లు ఈ సంవత్సరం కనీసం 600 పక్కా యిండ్లన్నైనా కోరిన నా కోరికను గృహనిర్మాణ శాఖామాత్యులు, గౌరవ ముఖ్యమంత్రిగారు యింతవరకు మంజూరు యివ్వనందుకు నిరసనగా.

Sri T. Seetharam:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by -- Re. 1/.

నిధుల దుర్వినియోగం అనే నెపంతో ప్రతిపక్షాలకు చెందిన అనేక సర్పంచులను సస్పెండు గావించినందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Re. 1/.

రాష్ట్రంలో వర్షాలు సంతృప్తికరంగా పడినను మంచినీటి సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా

Sri M.V. Krishna Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 701,85,88,000/- for Rural Development by Re. 1/.

నిధులకొరతను అధిగమించి రాష్ట్రంలో నిర్మాణంలోనున్న రక్షిత నీటిసరఫరా పథకాలను పూర్తిచేయడంలో ప్రభుత్వం విఫలమైనందుకు నిరసనగా

DEMAND NO.XLIX - COMPENSATIONS AND ASSIGNMENTS TO LOCAL BODIES&PANCHAYATRAJ INSTITUTIONS Rs.16,30,51,000/-

Sri P. Ashok Gajapathiraju:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 16,30,51,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

For failing to Compensate the Local Bodies for the loss of Revenue due to the concessions extended by the State Government to the film Industry.

Sri N. Chandrababu Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 16,30,51,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

మల్కాజ్‌గిరి మునిసిపాలిటీలో పది లక్షల రూపాయల తారు కుంభకోణం జరిగినను నిందితులపై ప్రభుత్వం చర్యలుగైకొననందుకు నిరసనగా

Sri T. Seetharam:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 16,30,51,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Re. 1/-

Sri G. Muddukrishnama Naidu:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 16,30,51,000/- for Compensations and Assignments to Local Bodies ~~and~~ Panchayati Raj Institutions by Rs. 100/-

We express our regrets for Govt's inability in taking measures to improve the financial position of the Municipalities in state.

To reduce the allotment of Rs. 16,30,51,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Re. 1/-

We protest against the Govt's inability to hold 'District development review board' meetings at least once on three months at the district level.

To reduce the allotment of Rs. 16,30,51,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Re. 1/-

We protest against the Govt's attitude towards municipalities by not paying huge amounts of arrears.

Sri A. Madhava Reddy:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 16,30,51,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

రాష్ట్ర ప్రభుత్వం వివిధ జిల్లాలకు విడుదల చేయాల్సిన ఫైనాన్సియల్ బ్యాలెన్సింగ్ నిధులను సక్రమముగా పంపిణి చేయడంలో విఫలమైనందుకు నిరసనగా

Sri D. Rajagopal:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 16,30,51,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

జిన్నూరు సర్పంచ్‌పై పశ్చిమ గోదావరి జిల్లా పోడూరు మండలం) వచ్చిన పెద్ద అవినీతి ఆరోపణగురించి ఎన్నిసార్లు అధికారులకు విన్నవించినను చర్య తీసుకొనందుకు నిరసనగా

To reduce the allotment of Rs. 16,30,51,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

ఆచంట మండలం వల్లూరు పంచాయతీ పరిధిలో వున్న ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ చుట్టూ ఫెన్సింగ్ వేయనందుకు నిరసనగా.

Sri D. Veerabhadra Rao:- Sir, I beg to move:

To reduce the allotment of Rs. 16,30,51,000/- for Compensations and Assignments to Local Bodies and Panchayati Raj Institutions by Rs. 100/-

Improper utility and allocation.

Chairman:- Cut motions moved.

సభా కార్యక్రమము

Sri P. Ashok Gajapathiraju (Vijayanagaram):- You are depriving the Members of their right.

Chairman:- No question of depriving. Definitely I would compensate the time we consume for call attention.

శ్రీ పి. నర్సింహారెడ్డి:– దయచేసి కాలింగ్ ఎటెన్షన్ తీసుకోవాలి అధ్యక్షా, ...

ఛైర్మన్:– రాఘవరెడ్డిగారు, నాన్ అఫిషియల్ బిల్స్ టేకప్‌చేసే ముందు కాలింగ్ ఎటెన్షన్ ఒకటి తీసుకుంటాము. అవసరమైతే ఒక పావుగంట ఎక్స్‌ట్రా కూర్చుందాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:– దీని సమయం దీనికే యివ్వాలి. దయచేసి అలా చెప్పకండి?

ఛైర్మన్.– ఎక్స్‌ట్రా కూర్చుందాము ... ఫర్వాలేదు....

(ఇంటరప్షన్)

శ్రీ పి. రామయ్య:– బిల్స్‌ను మూవ్ చేయనీయండి? ...

శ్రీ పి. నర్సింహారెడ్డి:– ఇది చాలా ఇంపార్టెంటు పబ్లిక్ ఇష్యూ ... మిత్రులు విద్యానాగరరావుగారి ఏరియాలో కూడా ఫ్యాక్టరీలు ఉన్నాయి ... తప్పకుండా యీ ఇష్యూను తీసుకోవాలని మనవి చేస్తున్నాను... లేనిచో... పోడియం దగ్గర వచ్చి చేస్తాము అధ్యక్షా ...

(ఇంటరప్షన్స్)

అనధికార కార్యక్రమము
అనధికార బిల్లులు
(1) 1991, ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం మరియు జంతు పరిరక్షణ (సవరణ బిల్లు)

Sir Ch. Vidyasagar Rao:- Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition of Cow-Slaughter and Animal Preservation (Amendment) Bill, 1991"

Chairman:- Motion moved.

Now the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Prohibition of Cow-Slaughter and Animal Preservation (Amendment) Bill, 1991".

(Pause)

The motion was adopted and the Bill was introduced.

`(2) 1991, ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన హామీ బిల్లు:

Sri Ch. Vidyasagar Rao:- Sir, I beg to move:

"That leave be granted for the continuance of the A.P. Employment Guarantee Bill, 1990".

Chairman:- Motion moved.

Now the question is:

"That leave be granted for the continuance of the A.P. Employment Guarantee Bill, 1990".

(Pause)

The motion was adopted and the Bill was continued.

(3) 1990, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికుల సంక్షేమ బిల్లు

Sri P. Ramaiah:- Sir, I beg to move:

"That leave be granted for the continuance of the A.P. Agricultural Workers Welfare Bill, 1990".

Chairman:- Motion moved.

Now the question is:

"That leave be granted for the continuance of the A.P. Agricultural Workers Welfare Bill, 1990".

(Pause)

The motion was adopted and the Bill was continued.

శ్రీ డి. రాజగోపాల్:- భూసంస్కరణల చట్టంలో లొసుగులను తొలగించి, మిగులు భూములను పంచడానికి, పేద ప్రజల యొక్క 'దున్నేవాడిదే భూమి' అనేదానికి, ఆ పేదలకు మ. ఈ చట్టం అమలు చేసి, లొసుగులు తొలగించడానికి కొన్ని సవరణలు చేయడానికి ఈ తీర్మానం ప్రవేశపెడుతున్నాను. 12.30

ఛైర్మన్:- రిజల్యూషన్ మూవ్డ్. కాల్ అటెన్షన్ నోటీస్‌ను తీసుకుందాము.

## ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యముగల విషయము - బాగారెడ్డి కమిటీ యొక్క సిఫారసులను అమలుపరచుటను గూర్చి.

శ్రీ మహమ్మద్ జానీ:- ఫ్యాక్టరీలు తమంతతాముగా చెరకును నరికి, రవాణా వేసుకోవచ్చునని కూడా ఇతర సిఫారసులతోపాటు, బాగారెడ్డి కమిటీ సిఫారసు చేసింది. ఈ సిఫారసును పరిశీలించడమయింది. ఈ కమిటి సిఫారసుకు పూర్వం, కొవ్వూరు, నాగార్జున సహకార చక్కెర ఫ్యాక్టరీలు తమ జోనులలోని రైతుల నుంచి చెరకును నరకి, చెరకు రవాణాను చేపట్టాలని ప్రయత్నించాయి. కాని, ఈ ప్రయోగాత్మక కార్యం విజయవంతం కాలేదు. కూలీలు కాంట్రాక్టు ప్రాతిపదికప్పై భారీ ఎత్తున పనిని ప్రారంభించినట్లయితే, వారు చెరకు నరకటానికి, రవాణాచేసేందుకు ఛార్జీలను అధిక మొత్తంలో క్లెయిము చేయడం ఒక కారణమవుతున్నది. అధిక సంఖ్యలో కూలీలను, రవాణా వ్యవస్థను నిర్వహించడానికి సాధ్యపడడం లేదని కూడా భావించడమయింది.

ఈ విషయంలో గత అనుభవాన్ని, తామే స్వంతంగా పనిచేస్తున్నందున, తద్వారా తమకు అధిక లాభదాయకమవుతున్నందున, చెరకును నరకటాన్ని, రవాణాను వ్యక్తిగత ప్రాతిపదికప్పై చేపట్టినట్లయితే రైతులకు ప్రయోజనకరంగా ఉండవచ్చుననే వాస్తవాన్ని దృష్టిలో ఉంచుకొని, ఈ పథకాన్ని ప్రారంభంలో ప్రయోగాత్మక ప్రాతిపదికప్పై చేపట్టవచ్చునని భావించడమయింది.

గత వైఫల్యాలు ఎలా ఉన్నప్పటికి 1990-91 సీజనులో ప్రయోగాత్మక ప్రాతిపదికప్పై రాష్ట్రంలో ఈ పథకాలను మరోమారు చిత్తశుద్ధితో ప్రయత్నించవలసిందిగా ఫ్యాక్టరీ యాజమాన్యాలకు సలహాలను ఇవ్వడం జరిగింది. మెస్సర్సు నిజాంషుగర్ ఫ్యాక్టరీ ఈ పథకాన్ని తమ జహీరాబాద్ యూనిట్లో అమలు జరపగా అది అంతగా విజయ[illegible]

నిజాంషుగర్ ఫ్యాక్టరీ జోన్‌లోని మధురానగర్ యూనిట్ నెం III లో గల సుమారు 19 గ్రామాలలో పండించిన చెరకు పరిమాణం సుమారు 1.20 లక్ష మెట్రిక్ టన్నులను వర్తించే విధంగా ప్రయోగాత్మక ప్రాతిపదికగా ఈ పథకాన్ని అమలుచేయడం జరిగింది.

చెరకునరికే కూలీలకు, రవాణాకు, అవసరమయ్యే లారీలకు, రెండెడ్ల బండ్లకు రూ 14 లక్షల మొత్తాన్ని అడ్వాన్సుగా చెల్లించడం జరిగింది. చెరకునరికే కూలీలు, బండ్లవాళ్లు ఏదో ఒక నెపంతో రోజువారి ప్రాతిపదికపై నిర్దేశించిన రీతిలో పనులను నిర్వర్తించలేకపోయారు. వాస్తవంగా, అంగీకరించిన రేట్ల కంటే అధికంగా రేట్లు పొందాలనుకోవడం దీనికి అతి ముఖ్యకారణం. అందుచేత ముందుగా అనుకొన్న విధంగా ఈ కార్యక్రమాన్ని అమలు జరపలేకపోవడం జరిగింది

శ్రీ పి. నరసింహారెడ్డి:- అధ్యక్షా, చెక్కర పరిశ్రమపై బాగారెడ్డిగారి కమిటీ సిఫార్సులను ప్రభుత్వం అంగీకరించినట్లు మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం అమలు చేసే ప్రయత్నం చేసామన్నారు. జహీరాబాదు యూనిట్లో ఎన్.ఎస్.ఎఫ్. మదురానగర్ యూనిట్ నెం. 3 లో ప్రయోగాత్మకంగా అమలు జరిపితే అంతగా విజయవంతం కాలేదన్నారు అమలు జరగకపోవడానికి వేరే కారణాలున్నాయి. అక్కడుండే లేబర్‌తో కాకుండా ట్రాన్స్‌పోర్ట్, లేబర్‌కి టెండర్స్ పిలిస్తే, బయట నుంచి లేబర్‌ని తెప్పించుకుంటారు తప్పకుండా సక్సెస్ అవుతుంది. మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలలో బాగా నడుస్తున్నది. రైతుల లాభమేకాక మేనేజిమెంటుకు కూడా లాభం వుంటుంది. షుగర్‌కేన్‌ను 24 గంటలలోపల క్రష్ చేస్తే ఎక్కువ రికవరీ వస్తుంది. ఈ మేనేజిమెంటులో మహారాష్ట్రలో 12 శాతం నుంచి 13 శాతం వరకూ రికవరీ చేస్తున్నారు. చాలా లాభాలు వస్తున్నాయి. రైతులకు సదాపాయాలు చేస్తున్నారు. కర్నాటక, మహారాష్ట్రలకు వెళ్లి మంత్రిగారు స్వయంగా ఈ కార్యక్రమాన్ని చూడాలని కోరుతున్నాను. వీలయితే మమ్మలిని కూడా తీసుకు కాడు? చిత్తశుద్ధితో తప్పకుండా చేస్తారనే విశ్వాసం ఉంది మేనేజిమెంటు మీదా, అధికారుల మీదా నమ్మకం ఉంది. ఈసారి తిరిగి ప్రయత్నం చేసి కటింగ్, ట్రాన్స్‌పోర్ట్ తప్పకుండా చేయించాలి. అపోజిషన్‌లో ఉన్నప్పుడు 1987లో పెద్ద ఉద్యమం రైతులు చేపట్టారు. రోడ్ల మీద ధర్నాలు చేశారు. స్ట్రయికులు చేశారు. వేలాది మంది రైతులు హైదరాబాదుకు వచ్చారు. అప్పటి ముఖ్యమంత్రిగారు రెండు నిమిషాలు కూడా చెప్పడానికి సమయం ఇవ్వలేదు. ఇప్పుడు మన ప్రభుత్వం ఉంది. చిత్తశుద్ధితో అమలుచేయాలి అని మనవిచేస్తున్నాను ఈ సంవత్సరం ఈ హార్వెస్ట్, ట్రాన్స్‌పోర్ట్ స్కీమును ప్రవేశ పెట్టేందుకు ఇప్పటి నుంచే కార్యక్రమాలు చేపట్టాలి. పేజ్డ్ ప్రోగ్రాం తీసుకోవాలి. చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉండగా ఒక ప్రకటన చేశారు. ప్రయోగాత్మకంగా చేస్తామన్నారు. తప్పకుండా సక్సెస్ అవుతుంది. కొన్ని యూనిట్స్‌లో కాకుండా, ఎక్కడెక్కడ సక్సెస్ ... మొత్తం ఎస్ ఎస్.ఎఫ్ షుగర్ ఫ్యాక్టరీలలో చేపట్టాలి. మహారాష్ట్రలో రైతుల ... ముఖ్యంగా వారి పిల్లలకు ఎడ్యుకేషన్, హాస్పటల్ ఫెసిలిటీస్, మొదలైనవి ... సెస్ నుంచి రొట్టు వేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలు చెయ్యాలి. ... చేసి. ... విధానం ఇక్కడ అమలు చేసి, రైతులకు సౌకర్యాలివ్వాలి. ... రకమెండేషన్స్ ... ఇమ్మలు చేశారు కనుక, ఏమయినా సాధక బాధకాలుంటే, వాటిని తొలగించి. ఈ సంవత్సరం చెకప్ చేయాలి. తప్పకుండా షుగర్ ఇండస్ట్రీలో లాభం ఉంది. షుగర్‌కేన్ బాగా పండుతుంది మంచి ధరలు ఇచ్చి, స్కీమును టేకప్ చేయాలి.

నిన్ననే సెంట్రల్ గవర్నమెంట్ చెప్పింది, ఎక్స్‌పోర్ట్ చేయాలని. కనుక ఈ స్కీముని ఈ సంవత్సరం తప్పకుండా టేకప్ చేయాలి.

శ్రీ మహ్మద్‌జానీ:- అధ్యక్షా, నా స్టేట్‌మెంట్‌లోనే చెప్పాను. 12-0 మ.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- ఇంప్లిమెంటేషన్ చేయలేము అంటున్నారు కాబట్టి క్లారిఫికేషన్ అడుగుతాము.

శ్రీ మహ్మద్‌జానీ:- జహీరాబాద్‌కు సంబంధించి వాళ్ళు అడిగారు. యూనిట్‌లో ట్రాన్స్‌పోర్ట్, హార్వెస్ట్ రెండూ కూడా ఫ్యాక్టరీలనే చేయమని అన్నారు. బాగారెడ్డిగారు ఇచ్చిన కమిటీ సిఫారుసును అనుసరించి ఈ ప్రయత్నం అన్నది మేము చేసాము పోయిన సీజన్‌లో. దానిలో ఫెయిల్ అయ్యాము. జహీరాబాద్‌లో దాదాపు 14 లక్షల నష్టం వచ్చింది. మహారాష్ట్రలో బాగుంది వాళ్ళేమి చేస్తున్నారో చూడమన్నారు. అది కూడా సూచన ప్రాయంగా అంగీకరిస్తున్నాం. పోయి చూస్తాము బాగుంటుందీ, బెటర్‌గా ఉందీ, లాభం ఉంటే దానిని ఇంప్లిమెంట్ చేస్తాము. నాకు తెలిసినంతవరకూ ....

Chairman:- The Members are interested in it. They are believing in it.

శ్రీ మహ్మద్‌జానీ:- మహారాష్ట్ర, కర్నాటకలలో లేబర్ సొసైటీలున్నాయి. మన దగ్గర లేవు. లేబర్ సొసైటీలున్నప్పుడు ఈ స్కీము ఇంప్లిమెంటు చేయడానికి అవకాశం ఉంటుంది. ఫలవంతంగా అమలు చేయడానికి అవకాశం ఉంటుంది. దురదృష్టకరాత్తు మనకు అలాంటిది లేదు. అయినా కూడా మనం ప్రయత్నం చేశాము. కోఆపరేటివ్ సెక్టార్‌లో కూడా కొవ్వూరు నంద్యాలలో ప్రయత్నం చేసి ఫెయిల్ అయ్యాము. ఆ స్కీమ్ చేయడం లేదని ఏమీ చెప్పడంలేదు మరలా ప్రయత్నం చేస్తాము. మళ్ళీ సక్సెస్‌ఫుల్‌గా చేయడానికి ప్రయత్నం చేస్తాం. అవసరం వస్తే మహారాష్ట్ర, కర్నాటక పోయి చూసి ఫలితం వస్తుందే అంటే అది కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నాం.

శ్రీ ఎ. విఠల్‌రెడ్డి (రామాయంపేట):- అధ్యక్షా, రెండు, మూడు సూచనలున్నాయి అవి త్వరగా ఇంప్లిమెంటు చేయాలని మీ ద్వారా కోరుతున్నాను కేన్ డెవలప్‌మెంట్ కౌన్సిల్స్‌కు నిధులు ఎక్కువ ఇవ్వాలి. బాగారెడ్డి కమిటీలో రికమండు చేసిన దానిని మీరు సత్వరమే ఇంప్లిమెంటు చేస్తే రైతు సంక్షేమ కార్యక్రమాలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. చిన్న చిన్న లింక్ రోడ్స్ తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. అదే విధంగా షుగర్ కేన్ సెస్ తీసుకుని రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు తీసుకోవాలి. కలక్టరుగారిని ఛైర్మన్‌గా వేసారు. దానిలో శాసనసభ్యులను మెంబర్లుగా వేసారు. సి.డి.సి. మీటింగులకు ఇంతవరకూ పిలవడం జరగలేదు. బాగారెడ్డి కమిటీ కమీషన్ రిపోర్టు త్వరగా అమలు

చేయవలసి ఉంది. అప్పుడు అందర్నీ కమిటీలో పిలిచే అవకాశం ఉంటుంది. నంబోజుపల్లి షుగర్ ఫ్యాక్టరీ నా కాన్స్టిట్యుయన్సీలో ఉంది. దానికి అప్పులు కో ఆపరేటివ్ బ్యాంకు ద్వారా ఇచ్చే అవకాశం పెట్టారు. అప్పుల మాఫీలు వడ్డీ మాఫీలు ఇవ్వలేదు. కోఆపరేటివ్ బ్యాంక్ కుంటుపడిపోయింది. దాని వల్ల కోఆపరేటివ్ బ్యాంకులు సరయిన సమయంలో క్రాప్ లోన్స్ ఇవ్వనందున పంటలు పండే అవకాశం లేదు. అక్టోబరు నుంచి హార్వెస్ట్ చేయవలసిన చెరుకును ఇప్పటికి కూడా అప్పులు మంజూరు చేయలేదు. అగ్రిమెంటు చేసుకున్న చెరుకుకు అప్పు రైతులకు ఇవ్వాలంటే కనీసం ఒక కోటి రూపాయలు కావాలి. ఇప్పటికే లోన్సు ఇవ్వలేదు. కనుక ఆల్టర్నేటివ్ అరేంజ్‌మెంట్ చేయాలని మంత్రిగారిని కోరుతూ ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మహ్మద్‌జానీ:– ఈ కాల్ అటెన్షన్‌కు సంబంధించి హార్వెస్టుకు తరువాత ట్రాన్స్‌పోర్టు గురించి అడిగారు. విఠల్‌రెడ్డిగారు చాలా విషయాలు అడిగారు. అవి పరిశీలన చేస్తాము. ముఖ్యంగా ఫ్యాక్టరీలలో అడ్వయిజరీ కమిటీలు వేద్దామనుకున్నాము. దీనిలో ఎం ఎల్.ఏ లకు కూడా ఇన్వాల్వ్ చేయాలని కూడా ప్రభుత్వపరిశీలనలో ఉంది. అతి త్వరలో చేస్తాము.

ఛైర్మన్ – ఇనఫర్మేషన్ తెలిస్తే చెప్పవచ్చు. దానిలో అభ్యంతరం లేదు. కో ఆపరేటివ్ లోన్సు లేవు. అక్టోబర్లులో హార్వెస్టు ఉందీ అంటున్నారు.

శ్రీ మహ్మద్‌జానీ:– ఇన్‌ఫర్మేషన్ సబ్జెక్టు అది.

ఛైర్మన్:– ఇన్ఫర్మేషన్ తెలిస్తే చెప్పండి. అదర్‌వైజ్ ఐ కెనాట్ కంపెల్ యు.

శ్రీ పి కిస్టారెడ్డి (నారాయనఖేడ్):– స్పీకర్ సర్. ఈ పబ్లిక్ ఇంపార్టెన్సు విషయాన్ని టేకప్ చేసినందుకు అభినందిస్తూ, కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. చాలా అదృష్టం ఏమంటే బాగారెడ్డి కమిటీలో ఎవరయితే మెంబర్సుగాఉన్నారో ఈరోజు అదృష్ట వశాత్తు మిశ్రాగారు అప్పుడు షుగర్‌కేన్ కమీషనర్‌గా ఉండి మేనేజ్‌మెంట్‌లో ఎం.డి.గా ఉన్నారు అదే విధంగా నాయుడుగారు అప్పుడు మెంబర్‌గా ఉండి ఇప్పుడు షుగర్ కేన్ కమీషనర్‌గా ఉన్నారు. రైతుల సాధకబాధకాలు వారికి తెలుసు. బాగారెడ్డిగారి కమిటీని ప్రభుత్వం యాక్సెప్ట్ చేసిందని నిన్న మంత్రిగారు చెప్పారు. చాలా సంతోషం. కనుక దానిని ఇంప్లిమెంట్ చేసే బాధ్యత ఇప్పుడు మేనేజ్‌మెంట్ మీద ఉంది. ఇప్పుడు ఎం.డిగా ఉండినవారు అప్పుడు సభ్యులుగా ఉండి రికమెండ్ చేసారు. ట్రాన్స్‌పోర్ట్, కటింగ్ విషయంలో మా ప్రక్కనే కర్నాటక స్టేట్ ఉంది. మహారాష్ట్రలో వున్న ఫ్యాక్టరీస్ తిరిగి చూసిన తరువాత ప్రాక్టికల్‌గా పాజిబిలిటీ ఉందని తెలిసిన తరువాత దీనిని రికమెండ్ చేయడం జరిగింది ఏ అధికారులు అప్పుడు కమిటీలో సభ్యులుగా ఉండి రికమెండు చేసారో ఇప్పుడు వారే ఇంప్లిమెంటు చేయవలసి ఉంది. తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరేది నిజాం షుగర్ ఫ్యాక్టరీ

మధునగర్, జహీరాబాద్ మా కాన్స్టిట్యుయన్సీకి సంబంధించి ఉంది. నందోజుపల్లి మెట్‌పల్లి కరీంనగర్, బోధన్ షుగర్ ఫ్యాక్టరీలు కరీంనగర్ షుగర్ ఫ్యాక్టరీస్ లాభాలతో నడిచేవని మంత్రిగారు చెప్పారు. 14 లక్షలు ఖర్చు పెట్టాము లాసయిందని అన్నారు. ఒక కోటి రూపాయలు సంపాదించే ఫ్యాక్టరీలు ఎక్కడయితే నష్టాలతో కుప్పకూలిపోయినవి ఉంటాయో ఆ ఫ్యాక్టరీలకు డ్రైవర్ట్ చేస్తున్నారా? కటింగ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ మహారాష్ట్ర వారు రాత్రిపూట జనరేటర్స్ పెట్టి కటింగ్ చేసిన తరువాత 6 గంటల లోపు ఫ్యాక్టరీకి డెలివరీ తీసుకుపోతున్నారు. దాన్ని వల్ల రికవరీ 13 శాతం వరకూ పోయింది. పి.యు.సి కమిటీతో మిర్యాలగూడా వెళ్ళినప్పుడు అక్కడి రైతుల బాధలు విన్నాము. 8 శాతం రికవరీస్ ఉన్నాయని చెప్పినప్పుడు దాని మీద ఎట్లా ఏమీ చేయాలన్న విషయం గురించి చెప్పినప్పుడు సభ్యులు కూడా సజెషన్ ఇచ్చారు. నాకున్న అనుభవంతో రైతుగా చెబుతున్నాను. రికవరీ పెరగాలీ అన్ని ఫ్యాక్టరీలు పక్రమంగా లాభాలతో నడవాలీ అంటే కటింగ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ మేనేజిమెంట్ తీసుకుని అతి త్వరగా ఫ్యాక్టరీకి చెరకును ఫీల్డ్ నుంచి డెలివరీ చేస్తే అప్పుడు ఫ్యాక్టరీలు లాభదాయకంగా నడుస్తాయి. ప్రభుత్వాన్ని, మేనేజ్‌మెంటును కోరేది సభ్యులుగా అప్పుడు ఉండి ఎవరయితే రికమెండ్లు చేసారో వారే ఇప్పుడు అదృష్టవశాత్తు మేనేజ్‌మెంటులో ఉన్నారు కాబట్టి దానిని ఇప్పుడు తప్పకుండా ఈ సంవత్సరమే ఇంప్లిమెంటు చేయాలని కోరుతున్నాను.

శ్రీ మహ్మద్‌జానీ:- నేను ముందే చెప్పాను. రిపీటెడ్ క్వశ్చన్ వేస్తున్నారు ప్రయోగాత్మకంగా ప్రయత్నం చేసాము. నష్టం వచ్చింది. మళ్ళీ ఇంకోసారి ట్రియల్ వేయడానికి నాకు అభ్యంతరం లేదు. నేను మొదటే చెప్పాను అవసరం అయితే కర్నాటక, మహారాష్ట్ర కూడా వెళ్ళి చూసి వచ్చి ఫిజిబిలిటీ ఉంటే చేయడానికి అభ్యంతరం లేదు.

ఛైర్మన్:- కటింగ్ అండ్ ట్రాన్స్‌పోర్టు స్మిమల్టేనియస్‌గా ఫ్యాక్టరీ చేస్తే బాగుంటుందని సభ్యులు చెప్పారు. దాని మీద చర్య తీసుకోవడానికి...

శ్రీ మహ్మద్‌జానీ:- ఫ్యాక్టరీయే గత సీజన్‌లో ట్రాన్స్‌పోర్ట్ అండ్ కటింగ్ ప్రయత్నం చేసింది. చేసిన తరువాత అది ఫలవంతంగా రిజల్టు ఇవ్వలేదు దాని వల్ల నష్టం వస్తున్నది తప్ప లాభం రాదని నిర్ణయానికి రావడం జరిగింది ఈ సీజన్‌లో కావాలంటే మరలా మహారాష్ట్రలో బాగుంది, కర్నాటకలో బాగా చేస్తున్నారని చెబుతున్నారు కనుక దానిని పరిశీలించి ఇంప్లిమెంటు చేయడానికి ప్రయోగాత్మకంగా ఇంకోసారి ప్రయోగం చేయడానికి అభ్యంతరం లేదు.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు (నందిగామ):- అధ్యక్షా .....

ఛైర్మన్:- యాజ్ ఏ స్పెషల్‌రిక్వెస్ట్ - సాధారణంగా ఇందులో సిగ్నటరీస్‌ను పిలవాలి. మీ పేరు లేదు. అయినా మీకు అవకాశం ఇస్తాను మీరు ఒక్కరే మాట్లాడండి ఎక్కువ మంది వద్దు. ఇప్పటికే టైం ఎక్కువ అవుతోంది.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- సర్, అనుభవంతో కూడిన బాగారెడ్డిగారు ఇచ్చిన కమిటీ రిపోర్టు. దానిలో ట్రయల్స్ వేయడంలో పొరపాటు జరిగింది తప్ప ఇంప్లిమెంటు చేయడంలో శ్రద్ధ లేకపోవడం వల్ల ఫెయిల్యూర్ కావడం జరిగింది. ఇప్పుడు కూడా మంత్రి గారు చెప్పారు. కోస్తా ఏరియాలో ఉన్నటువంటి ఫ్యాక్టరీస్‌లో ఇంప్లిమెంటు చేసి ఫెయిల్యూర్ అయ్యారు. మహారాష్ట్ర, కర్నాటక బోర్డర్‌లో ఉన్న ఫ్యాక్టరీలలో ఇంప్లిమెంటు చేయండి. తప్పకుండా సక్సెసవుతారు. ఎట్లాగూ ఒప్పుకున్నారు కాబట్టి అది ఇంప్లిమెంటు చేసేంతవరకయినా హార్వెస్టు అండ్ ట్రాన్స్‌పోర్టు ఎమౌంటు రైతులకు పే చేస్తారా? ఇప్పటి వరకూ కొన్ని ఫ్యాక్టరీలలో పే చేశారు. ఇప్పుడు ఇది వచ్చింది కదా అని అది కట్ చేశారు. ఇప్పుడు కనీసం అదయినా రైతులకు పే చేస్తారా?

చైర్మన్:- ఇప్పుడు మినిస్టరుగారు చెప్పిన సమాధానంలో లేబర్ ప్రాబ్లెమ్‌లు ఉన్నాయి కనుక మహారాష్ట్రలో సక్సెస్‌ఫుల్ అయింది అన్నారు. ఇక్కడ అలా లేదు కాబట్టి ఫెయిల్ అయింది అన్నారు

శ్రీ మహమ్మద్ జానీ.- మేము ఫెయిల్ అయ్యామని ముందే ఒప్పుకున్నాను. యాకు డయరెక్ట్‌గా ప్రాక్టికల్‌గా వచ్చేసరికి ఎక్కువ రేటు వారు అడగడం చేయవలసిన విధంగా చేయడం జరుగుతున్నది. అది విజయవంతం కాలేకపోయాము మొదటి దశలో జహీరా బాదులో కూడా ప్రయత్నం చేశాము. కోస్టల్ కాదు మెదక్ జిల్లాలో ఉన్న ఫ్యాక్టరీలలో కూడా వారు స్వయంగా హార్వెస్టు అండ్ ట్రాన్స్‌పోర్టు చేపట్టింది ఈ సీజన్‌లో ఆ ఎక్స్‌పీరియన్స్ కూడ సభ ముందు ఉంచాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు.- జహీరాబాద్‌లో ఎక్కడ చేశారు. ఐ డూమ్ యాస్ ఐ విట్‌నెస్.

శ్రీ మహమ్మద్ జానీ:- సభ్యులు విన్నారో లేదో, స్టేట్‌మెంట్ చూశారో లేదో, నిజాం షుగర్ మదునగర్ యూనిట్ నెంబర్ 3లో గల సుమారు 18 గ్రామాలోల పండించిన చెరుకు పైన ఈ ప్రయోగం చేసాము. చేసిన తరువాత ఆ ఎక్స్‌పీరియన్సును సభముందు ఉంచాను.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- ఏమి ఫెయిల్యూర్ అయింది మీరు చెప్పండి. చెప్పండి సర్ ఏమి ఫెయిల్యూరయింది? బోర్డులో కూడా మేము విన్నాము. మీరు అలా చెప్పకండి. మీరు ఏమి అడ్మిట్ చేసారు. ఏమి ఫెయిల్యూరయింది? ఐ విల్ అడ్మిట్. సభ్యులు కూడా ఫ్యాక్టరీ జోన్‌లో ఉన్నవారు వాళ్ళు ఉన్నారు. వారిని అడగండి. ఏ విధంగా అడ్మిట్ చేసారు? మీరు ఇస్తున్న రాయితీ ఏమిటి? చేసిన అటెంప్ట్ ఏమిటి?

50 శ్రీ మహమ్మద్ జానీ:- ఇక్కడ అవగాహనకు సంబంధించిన పాయింట్ హార్వెస్ట్ కార్యక్రమం 19 గ్రామాలలో ఒక లక్ష మెట్రిక్ టన్నుల చెరకు ట్రాన్స్‌పోర్టేషన్ డైరెక్ట్‌గా ఫ్యాక్టరీ చేపట్టింది.

శ్రీ పి. నరసింహారెడ్డి:- మంత్రిగారికి పంపిన సమాచారం నిజం కాదు ఫ్యాక్టరీ ట్రాన్స్‌పోర్టు, హార్వెస్టు టేకప్ చేయలేదు. వాళ్ళు ఏమి చేశారంటే ఒక గ్రామానికి వెళ్ళి ఇద్దరు రైతులను పిలిచి ఇదిగో మీ గ్రామంలో కట్టింగ్ చేసి, లోడ్‌చేసి తీసుకురమ్మని కొంత డబ్బు ఇచ్చినారు. ఆ డబ్బును వాళ్ళు తీసుకుపోయి వేరే లేబరర్స్‌కు ఇస్తే ఆ లేబరర్స్ వాళ్ళు దబాయించినారు. ఫేల్ అయింది కానీ ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ తరపున డైరెక్టుగా చేయలేదని నేను మంత్రిగారికి సభాముఖంగా చెబుతున్నాను. కనుక మళ్ళీ మంత్రిగారు హామీ ఇచ్చినారు. ఈ సంవత్సరం టేకప్ చేస్తారా?

శ్రీ మహమ్మద్ జానీ:- అధ్యక్షా, నేను స్వయంగా గౌరవ సభ్యులను మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు తీసుకువెళ్ళి ఆ ప్రాంతాలను చూపిస్తాను ఈ సంవత్సరం కావాలంటే ఇదే యూనిట్‌లో ప్రయత్నం చేయడానికి అభ్యంతరం లేదు.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- దానికి సరిపోయిన అమౌంట్ ఇవ్వమంటే గవర్నమెంట్, కమిటీ ఒప్పుకుంది. ఆ అమౌంట్ రైతులకు ఇవ్వమనండి.

చైర్మన్:- గౌరవ సభ్యులను తీసుకువెళ్ళి ఆ ప్రాంతాలు చూపిస్తాను అంటున్నారు. చూసిన తరువాత ఏవయినా సలహాలు ఇవ్వండి.

శ్రీ మహమ్మద్ జానీ:- ట్రాన్స్‌పోర్టేషన్ ఫ్యాక్టరీలు తీసుకున్నాయి కాబట్టి సరిపోయింది. లేనిచోట ట్రాన్స్‌పోర్టేషన్ సబ్సిడీ ఇస్తూ వున్నది

చైర్మన్:- ఇప్పుడు మీరు చెప్పినది బోత్ ది తింగ్స్ ట్రాన్స్‌పోర్టేషన్ చేయడం కాదు. కటింగ్ ఫ్యాక్టరీ టేకప్ చేసిందనీ వారు చెబుతున్నారు. లోకల్‌గా అక్కడ గ్రామంలో వుండే రైతులను పిలిచి వారికి డబ్బు ఇచ్చి వారినే ట్రాన్స్‌పోర్టేషన్ చేయమని చెప్పినారు.

శ్రీ ఎం. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, మంత్రిగారు చెప్పినట్లు ట్రాన్స్‌పోర్టేషన్ సబ్సిడీ ఇస్తున్నారా? గతంలో ట్రాన్స్‌పోర్టేషన్ సబ్సిడీ ఇచ్చారు.

ఛైర్మన్.- ఫ్యూచర్‌లో అయినా ఒకసారి ప్రాక్టికల్‌గా అబ్జర్వ్ చేయండి

శ్రీ మహమ్మద్ జానీ:- క్లియర్‌గా చెప్పాను. ఈ సంవత్సరం కూడా ప్రయత్నం చేద్దాము. నేను స్వయంగా సభ్యులను కర్నాటక, మహారాష్ట్ర ఫ్యాక్టరీలకు తీసుకువెళ్ళి చూపిస్తాను వారు ఇంప్లిమెంట్ చేయమంటే మాకు అభ్యంతరం లేదు ట్రాన్స్‌పోర్టు సబ్సిడీ టన్నుకు ఇంత అని రైతుకు ఇస్తున్నాము అన్ని ఫ్యాక్టరీలలో ప్రతి మెట్రిక్ టన్నుకు రు 20/-ల నుంచి రు. 40/-ల వరకు ట్రాన్స్‌పోర్టు సబ్సిడీ ఇస్తున్నాము ఎక్కడయినా యివ్వలేదని సభ్యులు స్పెసిఫిక్‌గా చెబితే విచారణ జరిపించి చర్య తీసుకుంటాము

## అనధికార తీర్మానము

### భూముల బినామీ లావాదేవీలు అరికట్టుటకు గరిష్ట పరిమితి చట్టానికి అవసరమైన సవరణలను ప్రవేశపెట్టుటకై సభా ప్రభుత్వానికి సిఫారసు చేయుటకుద్దేశించిన తీర్మానము

ఛైర్మన్:- నాన్ అఫీషియల్ రిజల్యూషన్ మీద డిస్కషన్ ప్రారంభిద్దాము. రాజగోపాల్ గారు మాట్లాడండి

శ్రీ డి రాజగోపాల్:- అధ్యక్షా, "భూముల బినామీ లావాదేవీలన్నింటిని అరికట్టుటకు జిల్లా కలెక్టర్లు తమంతతాముగా కానీ, దరఖాస్తుపైగానీ పూర్వపు కేసులను పున: ప్రారంభించుటకు వీలుగా లొసుగులన్నింటినీ సరిదిద్దుటకు వ్యవసాయ కమతాలపై గరిష్ట పరిమితి చట్టానికి అవసరమైన సవరణలను ప్రవేశపెట్టుటకై తక్షణ చర్యలను గైకొన వలసినదిగా ఈ సభ ప్రభుత్వానికి సిఫారసు చేస్తున్నది" ఈ తీర్మానమును ప్రతిపాదిస్తున్నాను.

Chairman:- Resolution moved.

శ్రీ డి. రాజగోపాల్.- అధ్యక్షా, ఈ భూసంస్కరణల చట్టం అమలు మీద పాలక పక్షంలో వున్న సభ్యులు ఎంత శ్రద్ధతో వున్నారనేది దీని వాదన బట్టి మనకు తెలుస్తున్నది. దారిద్ర్యరేఖకు దిగువన 100కి 50 మంది తిండి, బట్ట వసతిలేక ఈనాడు అనేక మంది ఆకలి చావులకు గురి అవుతున్నారు నేను చెప్పడం కాదు. భారత దేశంలో పార్లమెంట్‌లోకానీ, అన్ని రాష్ట్రాలలో కానీ ఈ ప్రకటనలు వింటూ వున్నాము. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భూ సంస్కరణల గురించి పెద్ద, పెద్ద నాయకులు చాలా పెద్ద, పెద్ద మాటలు చెప్పడం జరిగింది కానీ వాస్తవంగా భూ సంస్కరణలు ఎంతవరకు అమలు జరిగినాయి? ఈ చట్టాన్ని అమలు జరపడానికి కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ ఎలాంటి చర్యలు తీసుకున్నది? మనం పరిశీలించినప్పుడు ఒక మాటలో చెప్పాలంటే ఈ భూ సంస్కరణల చట్టం బూటకం క్రింద పెట్టారు తప్ప వాస్తవంగా ఆచరణలో ఎక్కడా కూడా ఈ పేద, బలహీన వర్గాల వాళ్లకు మిగులు భూమి పంచడానికి కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ ప్రయత్నం చేయలేదు. ఇందిరా గాంధీ దగ్గర నుండి రాజీవ్ గాంధీ, రెడ్డిగారి వరకు కూడా భూ సంస్కరణలు అమలు జరగలేదు. రంగారెడ్డి జిల్లాకు పోయి ముఖ్యమంత్రి, మేము భూములు పంచుతున్నామని బ్రహ్మాండంగా కబుర్లు చెప్పడం జరిగింది. కానీ వాస్తవంగా ఈ భూ సంస్కరణలను చిత్తశుద్ధితోటి ఈ ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయనేది పరిశీలించినప్పుడు అనేక మంది ఈనాడు కోర్టులకు వెళ్లడం జరిగింది. కోర్టులో వున్న చట్టంలోని లొసుగుల ఆధారంగా పంచిన భూములు కూడా తిరిగి భూస్వాములకు రావడం జరిగింది అన్ని రాజకీయ పార్టీలు కూడా మన రాష్ట్రంలో కొన్ని లక్షల ఎకరాల మిగులు భూమి వున్నదని చెబుతున్నారు ఆ లెక్కలు ప్రక్కకు పెట్టండి. 1971వ సంవత్సరం ల్యాండ్ రిఫార్మ్ చట్టం ప్రకారంగా 12 లక్షల 84 వేల ఎకరాల మిగులు భూమి వున్నదని మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది ఇంకా కొన్ని లక్షల ఎకరాలు దాచిపెట్టి తప్పుడు లెక్కలు ప్రకటించారు. ఈ ప్రభుత్వ లెక్కల ప్రకారంగా 12 లక్షల 84 వేల ఎకరాల మిగులు భూమిలో ఎక్కడయినా ఒక్క సెంటు భూమి పంచారా? 40 యేళ్ల నుంచి వున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో కానీ, కేంద్రంలో కానీ ఈ యాక్టును సవరించారా? సవరించడానికి ఏమయినా చర్యలు తీసుకున్నదా? ఎక్కడా

కనిపించడం లేదు? ఈ భూ సంస్కరణలు అమలుజరగాలంటే దీనిలో వున్న లొసుగులను ఖచ్చితంగా తొలగించి, సవరించాలి సవరించే సందర్భంగా ప్రభుత్వం అవసరం అయితే చాలా కఠిన చర్య తీసుకున్నట్లయితే కొద్ది మేరకు అయినా అమలుజరిగే అవకాశాలు వున్నాయి. ఈ భూసంస్కరణలు అమలుజరగకుండా 17·9 76న హైకోర్టు తీర్పు ఇచ్చింది. పేద ప్రజలు రెండుపూటలా తిండిలేక కూరుకుపోయిన హరిజనులకు ఇతర బలహీనవర్గాలకు వ్యతిరేకంగా భూస్వాములకు అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఈ చట్టంలో వున్న లొసుగుల ఆధారంగా భూస్వాములు ఆ పంచిన భూములను వెనుకకు తీసుకున్నారు. పంచని భూములు వాళ్ళ బంధువుల పేర్ల మీద, సతీ సమేతంగా బినామీ పత్రాలమీద వ్రాయడం జరిగింది. హైకోర్టు తీర్పు చాలా తప్పు. ఇది పేద ప్రజలకు, బలహీన వర్గాలకు వ్యతిరేకంగా, భూస్వాములకు అనుకూలంగా వున్నదని 1982వ సంవత్సరంలో సుప్రీంకోర్టు చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. 40, 50 సంవత్సరముల నుండి కేంద్ర ప్రభుత్వంలో కాంగ్రెస్‌వారు ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పుగానీ, హైకోర్టు తీర్పుగానీ, రాజకీయ నాయకుల ఉద్దేశ్యం కానీ పట్టించుకోవడం లేదు అసలు భూమి మేమే పంచుతాము. మేమే పోరాటం చేస్తామన్నారు ముఖ్యమంత్రిగారు మొన్న జరిగిన బహిరంగ సభలో రంగారెడ్డి జిల్లా, నల్గొండ, ఖమ్మం జిల్లా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి ఇంకా అనేక జిల్లాల్లో మిగులు భూములు ఉంటే భూస్వాముల కొమ్ముకాస్తూ, ఈ ప్రభుత్వం పనిచేస్తున్నదని మీకు తెలియజేస్తున్నాను. భూమి మీరు పంచడం ఏమిటి? మేము పంచుతామన్నారు ఎక్కడ పంచారు? 12 లక్షల 84 వేల ఎకరాలు పంచామన్నారు ఈ భూమి మన స్టేట్‌లో ఎక్కడ పంచారు. ధైర్యంగా చెప్పండి. కేవలం కాకమ్మ కబుర్లు చెప్పి ప్రజలను మోసగించడమే తప్ప భూ సంస్కరణలు అమలుజరిపే చిత్తశుద్ధి లేదు. భారతదేశంలో బలహీన వర్గాల, వ్యవసాయ కూలీల, హరిజన బడుగువర్గాల బాగు కోరితే, దేశాభ్యుదయం కావాలంటే, ఆదాయం పెరగాలంటే, భూమి పంచాలి. మనం దీని ఆచరించడం లేదు. రాజీవ్‌గాంధీ చెప్పారు. ఆయన వెళ్ళిపోయారు. ఇందిరాగాంధీ చెప్పారు ఆవిడ వెళ్ళిపోయారు. చట్టం మాత్రం అదేవిధంగా ఉంది. ఏ పదవిలో వున్నా లేకపోయినా ప్రణాళికలు చెప్పారు అమలు పరుస్తామన్నారు. దేశం మొత్తంమీద అసలు భూమి పంచడం అనే ఆశయం వున్నప్పుడు, హరిజన సంక్షేమం మా ధ్యేయం అన్నప్పుడు, బలహీన వర్గాల సంక్షేమం మా ఆశయం అన్నప్పుడు అవి అభ్యుదయం చెందాలంటే భూమి పంచాలని మేధావులు తీర్పు యిచ్చారు. దేశం మొత్తంమీద వామపక్ష ప్రభుత్వంగా వున్న పశ్చిమ బెంగాల్ కొన్ని లక్షల ఎకరాల భూమిని పంచింది. మీకు చేతకాకపోతే, ఆ ప్రభుత్వ యాక్ట్ తీసుకొని అమలుపరచండి మేము సహకరిస్తాము. కేవలం అరచేతిలో స్వర్గం చూపుతూ, మాయమాటలు చెబితే లాభం లేదు ముఖ్యమంత్రులు, ప్రధానమంత్రులు ఎందరో మారారు. ఈ భూ సంస్కరణల చట్టం వాస్తవంగా అమలు పరచడానికి కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ ముందుకు రాలేదు. ఇప్పటికైనా మనం ఒక తీర్మానం పెడదాము లొసుగులు తొలగించి హైకోర్టులో పెండింగ్‌లో వున్న కొన్ని వేల కేసులను, ఇన్‌డైరెక్టుగా మీ మంత్రులు, వారి తరపునుండి కొందరు పెద్దలు భూస్వాముల కొమ్ముకాస్తున్నారు ఆవిధంగా కాకుండా ఈ భూసంస్కరణలు అమలుజరపాలంటే, పేదలకు భూమి పంచాలంటే, ఈ చట్టంలో లొసుగులు తొలగించండి. తరువాత ఈ భూ సంస్కరణలు అమలు [illegible]

చిత్తశుద్ధి ఉంటే కనీసం కొంత సిరియస్‌గా ఫీలయ్యి, లొసుగులు తొలగించడానికి సవరణ చేయండి. మా వైపు నుండి ప్రవేశపెడతాము. లేకపోతే మీవైపు నుండి ప్రవేశపెట్టండి పేద ప్రజలకు, హరిజన బడుగువర్గాలకు, ఈ దేశం నిజంగా అభివృద్ధి చెందాలని వుంటే, ఆ వర్గాలు అభివృద్ధి చెందాలంటే, ఖచ్చితంగా భూమి పంచితీర్వాలి. ఈ హైకోర్టు అక్రమ తీర్పువల్ల భూస్వాముల చేతుల్లో భూములు మూలుగుతున్నాయి. వాటిని వెనక్కు తీసుకు రావడానికి, వాటిని అర్హత వున్న పేదవారికి, భూమి దున్నేవారికి భూమి పంచడానికి సవరణ చేయండిక. రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టును ఆదేశించండి. క్రింద కోర్టు ఆదేశించి సవరణ చేస్తే ఖచ్చితంగా భూ సంస్కరణ కొంతవరకు జరగడానికి అవకాశం ఉంది. రాజ్యాంగంలోని 226 ఆర్టికల్ క్రింద కోర్టు ముందున్న పిటీషన్‌ను ఉపసంహరించి మన ప్రభుత్వం కోరవచ్చు. క్రింద కోర్టులో, హై కోర్టులో ఎక్కడయితే పిటీషన్‌లు పెండింగ్‌లో వున్నాయో వాటిని ఉపసంహరించమని ప్రభుత్వం డైరెక్షన్ యివ్వవచ్చు. ఆ హక్కు ప్రభుత్వానికి ఉంది. భూమి లేనివారు, భూమి దున్నేవారు, వ్యవసాయ కూలీలు వీళ్లకు భూమి పంచితె మన దేశానికి వ్యవసాయ అభివృద్ధి గానే, ఆర్థిక అభివృద్ధిగానే పెరిగే అవకాశం ఉంది. దేశం మొత్తంమీద కొన్ని లక్షల హెక్టార్ల భూమి ప్రభుత్వ లెక్కల్లో లేకుండా, మన రాష్ట్రంలో మన మంత్రులకు, మన శాసనసభ్యులకు అనేక మందికి వందల ఎకరాలు, వేల ఎకరాలు బినామి పేర్లమీద ఉన్నది. రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికి కూడా పేద వ్యవసాయ కార్మికులు యీ మిగులు భూమి, బంజరు ప్రభుత్వ భూమిని ఆక్యుపై చేస్తే వారిని తొలగించి, ప్రక్కన ఉన్న బంజరు భూమి 30, 40 సంవత్సరాల క్రింద వున్నదానిని పంచడం జరిగింది. వాస్తవంగా ఉన్న మిగులు భూమి పంచలేదు. ప్రస్తుతం మనకు 12 లక్షల 84 వేల ప్రభుత్వ భూమి ఉంది. ప్రభుత్వం సీరియస్‌గా ఫీల్‌అయ్యి తమవంతు కర్తవ్యంగా ఏమి చేస్తారని అడుగుతున్నాను. అందుచేత, అమలుజరపాలంటే, ప్రభుత్వం అధికారంలో ఉండాలన్నా భూ సంస్కరణలు తప్పక అమలుజరిపి తీరాలి. 40, 50 ఏండ్లుగా ఈ పదాలు వాడుతున్నారు. హరిజన, బడుగువర్గాల, వ్యవసాయ కార్మికులను మోసం చేశారేకానీ ఇంతవరకు భూమి పంచడం జరగలేదు నాయొక్క రిక్వెస్ట్ ఏమిటంటే, అపోజిషన్ పార్టీ ప్రవేశపెట్టారు. లొసుగులు తొలగించడానికి, చిత్తశుద్ధితో ముఖ్యమంత్రిగారు, ఇతర మంత్రులు ముందుకువచ్చి భూ పరిమితి చట్టంలో లొసుగులు లొలగించి, హరిజన, బడుగువర్గాల ఎంతో కొంత మందికి భూమి యిచ్చి ఈ చట్టాన్ని అమలుచేయాలని కోరు తున్నాను. మన దేశాభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి పెరగడానికి ఈ చట్టంద్వారా అవకాశం కల్పించాలని ఈ ప్రభుత్వానికి తమద్వారా తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. ఓంకార్:– అధ్యక్షా, ఇది చాలా ప్రాముఖ్యమయిన సమస్య. ఎప్పుడూ చర్చకు వస్తూనే ఉంది. ఇప్పుడు అసలు మిగులు భూములు మా అంచనాలో 6 రకాలుగా ఉన్నాయి. మిగులు భూములు పెండింగ్‌లో ఉన్నవి బయటకు రావలసి ఉంది. 1. బినామీ ట్రాన్స్‌ఫర్స్. ఈ రోజుకు కూడాను ఎవరో ఒక వ్యక్తి పేరుమీద పట్టా వుంటుంది. సేద్యం మాత్రం భూస్వాములే చేస్తున్నారు 2. అక్రమ అమ్మకాలు ల్యాండ్ సీలింగ్ చట్టం వచ్చిన తరవాత అమ్మకాలు వాటికి డిక్లరేషన్ చూపకపోవడం [illegible] తరువాత

గవర్నమెంట్‌కు అమ్మడం, గవర్నమెంట్‌కు సరెండర్ చేసిన భూమి అమ్మకం చేయడం ఈ
రెండూ రకాలుగా జరిగింది ఆ ఖరీదుదారులలో పేదవారు వున్నారు, మధ్య తరగతి వారు 1·10
వున్నారు, ధనిక రైతులు కూడ వున్నారు. అదే సమయములో యిట్లా అమ్మినటువంటి ఆ
భూస్వామికి యింకా సరిపోయే భూమి కూడ వుంది. స్టాండర్డ్ హోల్డింగ్ భూమి అతనికి
వుంది మూడవ రకమైనటువంటిది, ఆనాడు భూముల పంపకం సందర్భంలో పిల్లలకు
పంచేటప్పుడు వారి జనన తేదీలను తారుమారు చేసి స్కూల్ రికార్డు ప్రకారముగా వారి
వయస్సును నిర్ణయించకుండా మైనర్లను మేజర్లుగా సృష్టించుకొని స్టాండర్డ్
హోల్డింగు చేసుకున్నారు. ఇప్పుడు ఆనాటి తేదీలను సరిచేస్తే అందులో వున్నటువంటి భూమి
మనకు ఎస్తుంది. నాలుగవది, అప్పుడు పంపకం చేసినప్పుడు ఖుష్కీ భూములుగా వుండెను
కాని ఆ తరువాత కాలములో నీటి వనరులు వచ్చిన తరువాత అవి అన్ని కూడ మాగాణిలుగా
మారిపోయినవి. అందుకని క్లాసిఫికేషనును యిప్పుడు మార్చవలసి వుంటుంది దాని
ప్రకారముగా భూమి చాలా ఎక్కువగా తేలుతుంది అయిదవది, ఈ చట్టం అమలు
జరిగేనాటికి ఏదైతే స్టాండర్డు హోల్డింగ్ ఆ యింటి పెద్ద – తాతగాని తండ్రిగాని –
తీసుకున్నాడో, ఆ తరువాత అతను వయస్సు నిండిగాని జబ్బు వచ్చిగాని మరణించాడు
అతను మరణించిన తరువాత ఆ భూమి ఎవరికి పోవాలి? ఆ భూమి ప్రభుత్వానికి రావాలి
మిగులు భూమిగా ఎందుకంటే ఆతని కొడుకులు అంతా కూడ ఆనాడే స్టాండర్డ్
హోల్డింగ్‌కు అర్హులైనారు, తీసుకున్నారు, వారిది అయిపోయింది ఈ చచ్చిపోయిన
యింటి పెద్ద భూమినిగాని వారికి కలిపితే వారికి సర్‌ప్లస్ అవుతుంది ఆ పిల్లలు ఏమైనా
నష్టపరిహారానికి అర్హులు అవుతారు ఆ భూమికి అర్హులు కారు ఆ భూమిని అంతా కూడ
తీసుకోవలసి వుంటుంది. ఇక పండ్ల తోటలకు యిచ్చిన మినహాయింపులు చాలా అక్రమంగా
వున్నవి. ఈనాడున్న పరిస్థితులలో వాటిని సరిచూడవలసి వుంటుంది. అంతేగాకుండా, పండ్ల
తోటల పేరుపెట్టి, తోటలు లేకుండా మినహాయింపు తీసుకొని, మళ్లీ తరువాత కొన్ని పెట్టి
పెట్టినప్పటికీ కూడ, పెట్టి తరువాత కూడ అవి పోయి, మామూలుగా నాగువేస్తున్న
సంఘటనలు కూడ వున్నవి ఇది ఆరవ రకమైనటువంటిది. ఈ ఆరు రకాలలో కూడ యీ
రోజు మిగులు భూమి అనేది మన కండ్లకు అగుపడకుండా దాగివుంది. ఈ దాగివున్న
భూమిని బయటకు తీయవలసి వుంటుంది. నేను విన్నవించిన యీ ఆరు రకాలకు సంబంధించిన
మిగులు భూమిని అంతా కూడ తీసి పేదలకు పంచడానికి చట్టాన్ని సవరించాలి. చట్టములో
తీసుకురావలసిన మార్పులు ఏమిటంటే – నేను వివరించిన యీ ఆరు రకాల భూములకు
కూడ వర్తించే విధంగా సవరణ ఒకటి కావాలి. రెండవది, సుప్రీంకోర్టు వారి తీర్పు
స్పష్టంగానే వుంది ఎవరైనా భూస్వామి తన భూమిని యీ చట్టం వచ్చిన తరువాత
అమ్ముకున్నట్లయితే ఆ అమ్మకం తన స్వంత భూమి క్రింద లెక్కకట్టి అతని స్వంత నాగులో
వున్న భూమిని మిగులు భూమిగా తీసుకోవచ్చు. ఆ రకమైనటువంటిది వుంది, దానిని
ఆధారముగా చట్టాన్ని మార్చవలసి వుంటుంది మూడవ సవరణ ఏమంటే – కలక్టరుకు
యిప్పుడు ~~వున్న~~ అధికారాలు సరిపోవు – కారణం ఏమంటే, ట్రిబ్యునల్స్‌లో జరిగిన
అవకతవకలు ఎవరికీ తెలియనిది కాదు, వారు అవకతవకల తీర్పులు చేసి నిజమైనటువంటి
భూస్వామికి భూమి లేదని చెప్పారు – వారికి మిగులు భూమి లేదని తీర్పులు యిచ్చారు –

ఎక్కడో ఒక చోట ఎన్నడూ సాగుచేయనటువంటి వారు, 300, 500 ఎకరాలు వున్నటువంటి ముస్లిం నవాబులు వారిని భూమిని అంతటిని కూడ 1952, 53 సంవత్సరాలలోనే అమ్ముకొని కొన్న వారి పేరుమీద రిజిస్టరు చేయకుండా యీ చట్టం వచ్చిన తరువాత మిగులు భూమి తమకు వుందని ఫాల్స్ డిక్లరేషన్సు దాఖలుచేస్తే వాటిని మిగులు భూములుగా వున్నట్లు యీ ట్రిబ్యునల్స్ తీర్పులు యిచ్చారు. ఆ భూస్వామి యిదివరకే అమ్ముకున్నాడు, డబ్బు తీసుకున్నాడు, రెండవ వైపు మిగులు భూమి అని తప్పుడు డిక్లరేషను యిచ్చి ప్రభుత్వం నుండి వచ్చే నష్టపరిహారం తాను తీసుకోవాలని చూస్తున్నాడు—గనుక ఆ ట్రిబ్యునల్స్‌లో జరిగినటువంటి అన్యాయాలను అక్రమాలను అన్నింటిని సవరించడానికి నిజమైనటువంటి విచారణ జరిపి చర్య తీసుకునే అధికారం కలక్టరుకు వుండాలి. అది ఒకటే కాదు ఇప్పుడు నేను వివరించిన ఆరు రకాల మిగులు భూములకు సంబంధించి ఎవరైనా దరఖాస్తు చేసినా లేకపోతే దరఖాస్తు చేయకుండానే తన దృష్టికి వస్తే తనంతట తానుగా వెళ్లి విచారించి ఆ భూమిని బయటకు తీసి పంచే అధికారం కలక్టరుకు యివ్వాలి. ఈ రెండు రకాల అధికారాలను కలక్టరుకు యిస్తూ చట్టం సవరించవలసి వుంటుంది. నాలుగవ సవరణ ఏమంటే – నేను యిప్పుడు చెప్పినటువంటి ఆరు రకాల భూమి అంతా కూడ బయటకు రావాలంటే ఒక గట్టి నిర్ణయం తీసుకోవాలి, గట్టి ప్రయత్నం, పరిశోధన జరుగాలి, ఆ పని కేవలం విలేజ్ అసిస్టెంట్సుతోనో యం ఆర్.ఓ లతోనో కాదు – మీరు మండల స్థాయిలో అఖిలపక్ష కమిటీలను పెట్టండి, జిల్లా స్థాయిలో పెట్టండి. రాష్ట్ర స్థాయిలో ఒక రెవ్యూ కమిటీని కూడ పెట్టండి మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో వున్నటువంటి అఖిలపక్ష కమిటీలకు వుండవలసిన అధికారాలు ఏమంటే, ప్రభుత్వ రికార్డులను కూడ చూసి, ప్రభుత్వ అధికారులను కూడ పిలిపించుకొని, గ్రామాలకు వెళ్లి పరిస్థితిని అంతా విచారించి ఏ రూపములో ఎక్కడ ఎంత భూమి మిగులు తేలుతుందో దానిని బయటకు తీసి ప్రభుత్వానికి అప్పజెప్పడం ఎంచే అధికారము ప్రభుత్వానికే వుంచుకోండి – మీ ల్యాండు ఎస్సైన్‌మెంట్ కమిటీస్, కలక్టరు, రెవిన్యూ అధికారులు వారికే వుండనీయండి–కాని మిగులు భూమిని వెలికి తీయడానికి, యిదిగో యిక్కడ బినామీ పేరుతో యింత భూమి వుంది లేకపోతే వయస్సులో తారుమారు చేసినందున యింత భూమి వుంది, పండ్ల తోటల పేరుతో యింత వుంది లేకపోతే నీటి వనరులు రావడం మూలంగా పునర్వర్గీకరణలో యింత మిగులు భూమి తేలింది అనే విషయము మీకు చెప్పడానికి యీ అఖిలపక్ష కమిటీలు అవసరము అవుతాయి. ఆ భూములను వెలికి తీయడానికి వీటికి అవసరమైన స్టాట్యూటరీ పవర్స్ వుండాలి – రికార్డ్స్ తీసుకోడానికి గాని లేకపోతే అధికారులను పిలవడానికి గాని, ప్రశ్నించడానికి గాని పోలీసు సహాయం పొందడానికి గాని – పోలీసు సహాయం ఎందుకు అవసరం అవుతుంది అంటే కొన్ని కొన్ని గ్రామాలకు యీ కమిటీల వారు పోయి కూర్చుంటే, వీరి వీపులు బద్దలు కొట్టేటట్టుగా భూస్వాములు వున్నారు, ఆ భూస్వాములు యివతల ఎం.ఎల్.ఎ.లుగా వుంటున్నారు, మినిస్టర్లుగా వుంటున్నారు. కాబట్టి యీ సమస్య చిన్నది కాదు. మీరు కాంగ్రెస్ (ఐ) పార్టీగా దీనికి సంబంధించి ప్రకటించిన మాటలను నిజాయితీగా అమలు జరుపాలంటే కఠినమైనటువంటి వైఖరిలో వుండవలసి వుంటుంది. కాబట్టి మిగులు భూములను వెలికి

తీయడానికి అఖిలపక్ష కమిటీలకు స్టాట్యూటరీ పవర్సు యివ్వాలి, పంచే అధికారము ప్రభుత్వానికి వుంటుంది. మరొక ముఖ్యమైన విషయం ఏమంటే, కొన్ని ప్రత్యేక సందర్భాలు వస్తాయి. భూస్వామి చట్టానికి వ్యతిరేకంగా మిగులు భూమి అమ్ముకున్నాడు. ఇప్పుడు తన వద్ద మిగులు భూమి లేదు, లేదా స్టాండర్డు హోల్డింగు లేదు, అది కూడా అమ్ముకున్నాడు. అటువంటి అసాధారణ సంఘటనలు వున్నవి. కొన్నవారిలో పేదవారు వున్నారు, మధ్యతరగతి వారు వున్నారు, ధనిక రైతులు వున్నారు. అయితే భూస్వామిదగ్గర స్టాండర్డ్ హోల్డింగ్ అంతకంటే ఎక్కువ లేకపోతే ఆ మేరకే వుంటే తీసుకోవడం తేలిక అవుతుంది గాని ఏమీ లేనప్పుడు ఏమి చేయాలి అన్నప్పుడు అక్కడ కూడ చట్టంలో కొన్ని మార్పులు చేయవలసిన అవసరం వుంటుంది. భూమిలేని పేదలు అనే నిర్వచనం ఒకటి వుంది. రెండున్నర ఎకరాల మాగాణిగాని అయిదు ఎకరాల మెట్ట గాని వున్నటువంటి వారినిగురించి ఒక వైఖరి, ఆపైన వున్నటువంటి వారి గురించి మరొక వైఖరి తీసుకోవలసి వుంటుంది. అయితే ఆ వైఖరి ఏ విధంగా వుండాలి, ఏమిటీ అన్నప్పుడు చిన్న రైతులు, వారు కొన్న భూమిని వారి వద్దనే వుంచండి. ఆ పైన వున్నటువంటి వారినుండి ఏదో నిష్పత్తిలో కొంత భూమిని తీసుకొని కొంత భూమిని వారికి వుంచాలి, మొత్తం తీసివేయడం సాధ్యం కాదు. ఈ రకంగా కొన్ని మార్పులు చేయవలసి వుంటుంది. ఇలాంటి తీవ్రమైనటువంటి సవరణలు తీసుకువచ్చి చట్టాన్ని మార్పు చేయాలి. దానికి ప్రభుత్వం పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ సందర్భములో రెండు ప్రధాన విషయాలు మీ దృష్టికి తెస్తున్నాను. మొదటిది, మేము సీలింగు పరిమితి మించాలి లేకపోతే మార్చాలి అని కోరడం లేదు. మా వుద్దేశములో యీ సీలింగు యింకా తగ్గాలి. కాని యిప్పుడు మేము అది కోరడం లేదు. ఉన్న సీలింగు చట్టాన్ని సక్రమంగా అమలు జరపండి. దానికి నేను చెప్పిన రూపములో సవరణ కావాలి, నెంబరు 1. ఇక రెండవది ఏమంటే, ప్రభుత్వమువారు సరండర్ చేసిన వాటిని పంచడం లేదు. పోతే యిటీవల సుప్రీంకోర్టు వారు మరొక ముఖ్యమైనటువంటి తీర్పు యిచ్చారు అనేక మంది పెట్టిన రిట్ పిటిషన్స్ మీద – వారు ఏమన్నారంటే – ఇదివరలో ఏదైతే మేము సుప్రీంకోర్టులో తీర్పు యిచ్చామో అంటే జరిగినటువంటి అమ్మకాలను భూస్వామి యొక్క స్వంత భూములుగా లెక్క కట్టండి, లెక్కకట్టి ఆయన స్వంత భూమిలో నుండి మిగులు భూమి తీసుకోవచ్చునని – యిక్కడ గమనించవలసింది ఏమంటే, హైకోర్టులో కొన్ని తీర్పుల ఆధారంగా యిది సీలింగు పైబడిలేదు లేకపోతే యిది భూస్వామికి చెందవలసి వుంటుంది అని తప్పుడు లెక్కలు చేశారనే ప్రాతిపదిక మీద కొన్ని పంపకాలు రద్దుచేశారు. రద్దుచేసిన సందర్భాలు అనేక చోట్ల వున్నవి. ప్రకాశం జిల్లాలోని సంతనూతలపాడు వగైరా కొన్ని చోట్ల, మా జిల్లాలో కొన్ని చోట్ల, యిట్లా చాలా చోట్ల కొన్ని వేల ఎకరాల భూములను పేదవారికి పంచిపెట్టారు. పంచిపెట్టిన తరువాత యీ 1 20
హైకోర్టు తీర్పు ప్రకారము వాటిని వాపసు తీసుకున్నారు. అందులో – పాపం వారు మ.
సాగుచేసి బావులు త్రవ్వుకొని, గట్లు పోసుకొని అభివృద్ధి చేసినవాటిని కూడా తీసుకున్నారు. వాటినన్నింటినీ మనం ఎవరికైతే పంపకం చేసామో వారికి అవి ఇవ్వవలసి ఉంటుంది. వివరాలలోకి పోతే చాలా ఉన్నాయి. మీరు గమనించవలసింది ఏమిటంటే – కాంగ్రెస్

ప్రభుత్వం చట్టం తీసుకొని వచ్చింది. ఆ ఘనత మీకు దక్కుతుంది, అందులో శ్రీ పి.వి. నరసింహారావుగారికి పూర్తిగా దక్కుతుంది. కాని ఈ చట్టం చేజేతులారా అమలు జరుగకుండా నాశనం చేసిన ఘనత కూడా కాంగ్రెస్‌పార్టీకే ఉంది. అందులో శాసనసభ్యులు, మంత్రులుగా ఉన్నవారి పాత్ర కూడా ఉంది. చివరకు ఈ రోజున ప్యూపుల్సు వార్ గ్రూప్ నక్సలైట్లు మేము పంచుతున్నామని చెబుతున్నా వారికి భూ పంపకం లేదు, వారికి భూ పంపకం యొక్క విధానం కూడా లేదు. వారి విధానం ప్రకారమైనా 5 ఎకరాలు సీలింగు పెడుతున్నారా? 10 ఎకరాలు అంటున్నారా, 2 ఎకరాలు అంటున్నారా, ఏమీ లేదే? వేల ఎకరాల భూస్వాముల జోలికి పోవడంలేదు, ఎకరం, రెండు ఎకరాలు ఉన్నవారి దగ్గరకు పోతారు. వాళ్లా డబ్బులు ఇస్తున్నటువంటి పెద్దపెద్ద రెడ్డి, పెద్దపెద్ద రావు, పెద్దపెద్ద భూస్వాముల జోలికి పోరు. కాని ఏదో శ్రీ పి.వి. నరసింహారావుగారి ఊరిలో వేలు పెట్టగానే, అమ్మో - నిజంగా భూసంస్కరణలు అమలు జరుపుతున్నారు అనే ప్రచారం కాంగ్రెస్ పార్టీవారు, కాంగ్రెస్ పెద్దలు కావాలని చేస్తున్నారు. ముఖ్యమంత్రిగారు కూడా వారికి కావాలని చేస్తున్నారు. వాస్తవానికి వారికి భూపంపకం మీద ఏమైనా పాలసీ లేదు. భూ పంపకం చేయాలనే నిజమైన ఆసక్తి ఎంతకూ లేదు. ఇది మీరు సృష్టించినటువంటి సుడిగుండం. ఇందులో నుంచి బైటపడడానికే నేను ఇప్పుడు విన్నవించుకొంటున్నటువంటి ఈ సూచనలన్నింటినీ ఇన్‌కార్పొరేట్ చేస్తూ చట్టాన్ని సవరించడానికి గట్టి హామీ ఇచ్చి ముందుకు రావాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎ. జీవన్‌రెడ్డి (జగిత్యాల్):- అధ్యక్షా, ఈ రోజున మూవ్ చేసినటువంటి ఈ నాన్-అఫీషియల్ రిజల్యూషన్ చాలా గుర్తింపు పొందినటువంటి రిజల్యూషను అని చెప్పక తప్పదు. ఈనాడు మన సమాజంలో హెచ్చు శాతం ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడి ఉన్నప్పటికీ గతంలో భూమి కొద్దిమంది చేతులలో ఉండడం మూలాన వాస్తవంగా ఎవరైతే భూమి సాగుచేయడం జరుగుతున్నదో వారు మాత్రమే ఆ ఫలితాన్ని అనుభవించాలనే ఆలోచనతో ఆనాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీగారు సూచించినటువంటి మార్గదర్శక సూత్రాలకు అనుగుణంగా ఈనాడు ప్రధానమంత్రిగా ఉన్నటువంటి శ్రీ పి.వి. నరసింహారావు గారు మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండి మన రాష్ట్రంలో ఈ భూ సంస్కరణల చట్టం అమలు చేయాలనే దీక్షతో ఈ చట్టాన్ని ప్రవేశపెట్టడం జరిగింది. కాని వారికి ఎంత దీక్ష, పట్టుదల ఉన్నప్పటికీ భూస్వాములు వారి భూమిని ఏవిధంగా కాపాడు కోవాలనే ఆలోచనతో చట్టంలో ఉన్నటువంటి లొసుగులను ఆధారంచేసుకొని కొంత కాపాడుకో గలిగారు. వాస్తవం చెప్పాలంటే ప్రభుత్వం ఊహించినదానికన్నా 50 శాతానికి మించి భూములను ఈనాటికీ వారి అధీనంలో కలిగి ఉన్నారు. లేకపోతే దానిని అమ్ముకొని దాని ఫలితాన్ని వారు అనుభవించారని చెప్పకతప్పదు. ఈ చట్టంలో ఉన్నటువంటి లొసుగులు తమకు తెలియనిది కాదు. మీరు కూడా న్యాయవాదిగా ఉన్నటువంటి వారు. ఎవరైతే అగ్రిమెంటల్ సేల్సు - ఒప్పంద పత్రాలకు - ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ప్రాపర్టీస్ యాక్టు ప్రకారం నిర్దిష్టమైన సూత్రాలు ఉన్నాయి. ఆ విధంగా కాకుండా ఆనాడు హైకోర్టు సింపుల్ అగ్రిమెంటు సేల్సు కూడా ఒప్పుకోవాలనేటటువంటి తీర్పు ఇచ్చింది. దానిని ఆధారంగా

అనధికార తీర్మానము: భూముల బినామి లావాదేవీలు అరికట్టుటకు గరిష్ఠ పరిమితి చట్టానికి అవసరమైన సవరణలను ప్రవేశపెట్టుటకై సభ ప్రభుత్వానికి సిఫారసు చేయుటకుద్దేశించిన తీర్మానము.

తీసుకొని భూ సంస్కరణల ట్రిబ్యునల్‌లో చాలా కేసులలో భూస్వాములు తమకు అనుకూ[illegible] తీర్పు పొందడం జరిగింది. అటువంటి సందర్భంలో హైకోర్టు ఇచ్చినటువంటి [illegible] వ్యతిరేకంగా ఆనాడు రాష్ట్రంలో పరిపాలనలో ఉన్నటువంటి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భూ సంస్కరణల చట్టాన్ని దీక్షతో అమలుచేయాలనే ఆలోచనతో సుప్రీంకోర్టులో [illegible] చేయడం జరిగింది. సుప్రీంకోర్టు రాష్ట్ర ప్రభుత్వము యొక్క వాదనలు ఒప్పుకొని చట్టపరంగా లేనటువంటి ఈ ఒప్పంద పత్రాలను, అగ్రిమెంటల్ సేల్సును మనం పరిగణనలోకి తీసుకోవలసిన అవసరం లేదు, ఏదైతే [illegible] అనుకూలంగా ఉన్నటువంటి అగ్రిమెంటల్ సేల్సును మాత్రమే పరిగణనలోకి [illegible] సుప్రీంకోర్టు 1982లో తీర్పు ఇవ్వడం జరిగింది. కాని సుప్రీంకోర్టు తీర్పు [illegible] దాదాపుగా మన రాష్ట్రంలో 90 శాతం భూ సంస్కరణల కేసులు ఆల్‌రెడీ డిస్పోజ్ అయిపోయాయి. అందులో హైకోర్టు ఇచ్చినటువంటి తీర్పుకు అనుకూలంగా భూస్వాములందరూ వారి యొక్క భూములను వారి మిగులు భూములుగా చూపించుకొని అవకాశం పొందడం జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి శ్రీ అంజయ్యగారు చిత్తశుద్ధితో ఈ భూమిని వెనక్కి తీయాలని ఆనాడు భూ సంస్కరణల చట్టంలో మార్పు తీసుకొని రావాలని ఆలోచన చేశారు. సుప్రీంకోర్టు తీర్పుకు అనుకూలంగా ఏ ఎగ్రిమెంటల్ సేల్సు అయితే వాలిడ్‌గా లేవో వాటిని ఒప్పుకోకుండా, ఆ భూమిని తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని పేదలకు పంచిపెట్టే విధంగా మార్పులు ప్రవేశపెట్టాలని ఆలోచన శ్రీ అంజయ్యగారికి రావడం జరిగింది. కాని తదుపరి వచ్చినటువంటి రాజకీయ మార్పులలో ప్రభుత్వాలు మారిపోవడం, వచ్చినటువంటి ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు మేము పేద ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాము, వాస్తవంగా భూ సంస్కరణల చట్టం అమలు చేయడానికి కట్టుబడి ఉన్నామని వాగ్దానాలు చేసినా ఇంతవరకు ఈ భూ సంస్కరణల చట్టానికి కావలసినటువంటి మార్పులు ప్రవేశ పెట్టకపోవడం విచారకరం. ఒక విధంగా చెప్పాలంటే ఇప్పటికి చాలా ఆలస్యం జరిగిపోయింది ఇప్పుడు మార్పులు ప్రవేశ పెట్టినప్పటికీ అందులో న్యాయపరంగా, చట్టపరంగా ఎన్నో లొసుగులు ఉండే అవకాశం ఉందని చెప్పకతప్పదు. అందుచేత నేను రెవెన్యూ మంత్రిగారికి ఒక విషయం మనవి చేస్తున్నాను. చట్టంలో మార్పులు ప్రవేశ పెట్టేటప్పుడు మీరు అత్యుత్తమమైన న్యాయవాదులతో సంప్రదించి – సభలోని అన్ని పక్షాల వారిని కాన్ఫిడెన్సు లోకి తీసుకొని – దీనిని రాజకీయపరంగా కాకుండా సామాజికంగా ఆనాడు మన నాయకురాలు శ్రీమతి ఇందిరాగాంధీగారు ఏ ఉద్దేశంతో భూ సంస్కరణల చట్టం ప్రవేశ పెట్టడం జరిగిందో దానిని తు.చ. తప్పకుండా ఈనాటికి అయినా మనం దీనిని ఏవిధంగా అమలు చేయగలుగుతామనే ఆలోచన చేసి చట్టంలో మార్పులు ప్రవేశ పెట్టాలని ప్రభుత్వానికి నేను మనవి చేసుకుంటున్నాను. ఈ మధ్య కాలంలో – అంటే ఈ 13 సంవత్సరాల కాలంలో హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటి నుంచి ఈనాటి వరకు ఏదైతే భూములలో మార్పులు రావడం జరిగిందో ఆ భూములన్నీ భూస్వామి పరిధిలో ఉన్నట్లు భావించే విధంగా చట్టంలో మార్పు తీసుకొని రావాలి. వాస్తవంగా ఆ భూమిని ఏ పేదవాడు అయినా కొనిఉంటే, అతని స్వాధీనంలో ఉంటే ప్రభుత్వం తరపున ఆ పేదవాడికి ఇచ్చేట్లు చట్టంలో మార్పు తీసుకొని వచ్చి మనం పేదవాడిని ఆదుకోవాలి. అంతేకాదు, ఎక్కడైనా బినామీ పేర్లమీద పెట్టి

భూస్వాములు అనుభవిస్తూ ఉంటే మాత్రం మనం వాటిని ఏ విధంగానూ వదలి పెట్టకూడదని మనవి చేస్తున్నాను. ఆ భూమిని మనం రికవరీ చేయలేకపోతే ఆ భూస్వామివద్ద ఈనాటి మార్కెట్ వాల్యూ రికవరీ పెట్టే విధంగా చేయాలి. ఉదాహరణకు ఒక భూస్వామి 100 ఎకరాలు అమ్ముకున్నట్లు, రుజువు అయితే, భూ మార్పిడి చేసుకున్నట్లు రుజువు అయితే వాస్తవంగా అది ప్రభుత్వానికి మిగులు భూమిగా చెందవలసిన భూమి అని రుజువు అయితే ఆయన దగ్గరనుంచి మార్కెట్ వాల్యూ రికవరీ చేయడానికి ఈ చట్టంలో ప్రతిపాదన పెట్టినట్లయితే భూస్వాములు లొంగిరావడం జరుగుతుంది. దానిని అమలు చేయడంలో ప్రభుత్వం తప్పకుండా కృతకృత్యులౌతారని మనవి చేస్తున్నాను. ట్రిబ్యునల్సులో జరిగిన విషయం మీకు తెలియనిది కాదు. ఎక్కడైతే భూస్వామి, ఖరీదుదారు – ఇద్దరిలో ఏ ఒక్కరు ఈ సీలింగు కాగితాలు దాఖలుచేసి చూపిస్తే సరిపోతుందని నిర్ణయం తీసుకోవడం జరిగింది. మీకు తెలియనిది కాదు. 100 ఎకరాల భూస్వామి అయితే తన హోల్డింగు 25 ఎకరాలు ఉంచుకొని మిగిలిన 75 ఎకరాలు ఎవరికో భూమిలేనటువంటి వారికి, తమకు అనుకూలమైనటువంటి వారికి బినామీ పేర్లమీద సీలింగు పత్రాలు దాఖలుచేసి లాండు సీలింగు నుంచి తప్పించుకొనడం జరిగింది. అందుచేత ఏ పరిస్థితులలో కూడా ఈ సీలింగు కాగితాలు ఏవైతే ఉన్నాయో అవి భూస్వాములు దాఖలు చేస్తేనే వాటిని పరిగణనలోకి తీసుకోవాలి. ఖరీదుదారు దాఖలు చేసినటువంటి ఆ కాగితాలను పరిగణనలోకి తీసుకోకుండా మనం చట్టంలో మార్పు తీసుకొని రావాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. తమరికి తెలియనిది కాదు. ఈ రోజున ప్రభుత్వము సామాజికంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పుడు మనం ఈ చట్టాన్ని డెవలప్ చేయాలనే విషయం ఒప్పుకోక తప్పదు. దీని గురించి నేను యిదివరకే మనవి చేసినట్లుగా – రాజకీయంగా కాకుండా ఈ రోజున శాసనసభలో ఉన్న అన్ని రాజకీయపక్షాలను విశ్వాసంలోనికి తీసుకుని భూ సంస్కరణల చట్టములోని లొసుగులను తొలగించి మిగులు భూమిని వెలికి తీసుకువచ్చే ప్రయత్నం చేసి భూస్వాముల దగ్గర నుంచి ఎక్సెస్‌గా ఉన్నటువంటి భూమిని ప్రభుత్వానికి చెందేటట్లుగా చేసి పేదలకు పంచాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

ఛైర్మన్:– దీనిమీద చర్చ యింతటితో ముగిసింది. ఈ నాన్–అఫీషియల్ రిజల్యూషన్ మీద చర్చ తిరిగి శుక్రవారం నాడు కంటిన్యూ అవుతుంది. యింతటితో సమావేశము ముగిసినది. తిరిగి సభ మంగళవారం ఉదయం 8–30 గంటలకు సమావేశమవుతుంది.

(తిరిగి సభ మంగళవారం 3 సెప్టెంబరు, 1991 తేదీ ఉదయం 8.30 గంటలకు సమావేశమగుటకుగాను మధ్యాహ్నం 1–32 గంటలకు వాయిదాపడినది.)

పేజీ నెం.


6. ప్రకటన. .. 393

7. సభాసమక్షములో వుంచిన పత్రము. .. 394

8. ప్రకటన. .. 394

9. సభా కార్యక్రమము. .. 394

10. 1991–92 సం.నకు గ్రాంట్ల కొరకు అభ్యర్థనలు:

(1) అభ్యర్థన నెం. XXI – పట్టణాభివృద్ధి. .. 395

(2) అభ్యర్థన నెం. XXXVI – గ్రామీణాభివృద్ధి (ప్రతిపాదింపబడినవి). ... 398

(3) అభ్యర్థన నెం. XLIX – స్థానిక సంస్థలకు, పంచాయతీరాజ్య సంస్థలకు నష్టపరిహారము, మరియు కేటాయింపులు. .. 403

11. సభా కార్యక్రమము. .. 405

12. అనధికార కార్యక్రమము: .. 405

13. అనధికార బిల్లులు:

(1) 1991, ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధం మరియు జంతు పరిరక్షణ (సవరణ) బిల్లు. (ప్రవేశపెట్టబడినది) .. 405


(తరువాయి 4వ కవరులో

పేజి నెం.

(2) 1990, ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన హామీ బిల్లు (1990 సంవత్సరపు 4 నెం. ఎల్.ఎ. బిల్లు). (ప్రవేశపెట్టబడినది) 406

(3) 1990, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికుల సంక్షేమ బిల్లు (1990 సం.పు 5 నెం. ఎల్.ఎ. బిల్లు). (ప్రవేశపెట్టబడినది) 406

14. ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన అత్యవసర ప్రజా ప్రాముఖ్యము గల విషయము:

– బాగారెడ్డి కమిటీ యొక్క సిఫారసులను అమలు పరచుటను గూర్చి. 407

15. అనధికార తీర్మానము:

భూముల బినామీ లావాదేవీలు అరికట్టుటకు గరిష్టపరిమితి చట్టానికి అవసరమైన సవరణలను ప్రవేశపెట్టుటకై సభా ప్రభుత్వానికి సిఫారసు చేయుటకు ఉద్దేశించిన తీర్మానము. (కొనసాగుతున్నది) 414